

వడ్డీలేని రుణాల పరిమితి పెంచాలి : ఎమ్మెల్యే పల్లా

# అఖండ భూమి

AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య — సంచలన దినపత్రిక


రాష్ట్రంలో 5 వేల మినీలు అంగన్వాడీలుగా మార్పు : మంత్రి సంధ్యారాణి

సంపుటి : 03 సంచిక : 284 ఎడిటర్ : ఈశ్వరయ్య పేజీలు : 08, బుధవారం 26-11-2025 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,


## ఆరోగ్యాంధ్ర కోసం.. అంతర్జాతీయ నిపుణుల కమిటీ



- ❖సీఎం నేతృత్వంలో 10 మంది సభ్యులతో ఏర్పాటు
- ❖'స్వర్ణాంధ్ర మిషన్-2047' లక్ష్యంగా సూచనలు
- ❖ఆరోగ్యాంధ్రప్రదేశ్ లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక ముందడుగు వేసింది. మిగతా 2లో

## ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి కార్యక్రమం

# ప్రజల్లోకి వెళ్లాలి

**జిల్లాల పునర్ విభజనపై సీఎం చంద్రబాబు కీలక సమీక్ష**

**జీరో స్థాయికి తగ్గించాలి**

గ్రామ, వార్డు సభల ఆమోదం లేకుండా ఏ పనులూ చేపట్టవద్దు

కేంద్ర ప్రభుత్వ పూర్వోదయ పథకంలో భాగంగా ఉద్యాన పంటల అభివృద్ధిపై అధికారులతో సీఎం చర్చించారు.

రాయలసీమలో హార్టికల్చర్ పంటల సాగుకు సబ్సిడీలు, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ తో చేయూతనిచ్చే అంశాలను పరిశీలించారు.

సాగునీరు, రవాణా, సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం, పంచాయతీ రాజ్ రోడ్లు, ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు, గోడౌన్లు, మార్కెటింగ్ సదుపాయాలు కల్పించం ద్వారా హార్టికల్చర్ రైతుల ఆదాయం పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.

ప్రజలకు మరింత మెరుగ్గా పౌరసేవలు అందించాలని అధికారులకు సీఎం ఆదేశం

వాతావరణ సమాచారం సహా 42 అంశాలతో 'అవేర్' యాప్ విడుదలకు నిర్ణయం

సుపరిపాలనపై ఎమ్మెల్యేలు, ఎంపీలకు డిసెంబరులో ప్రత్యేక వర్క్‌షాప్

ప్రభుత్వ పథకాల అమలులో జవాబుదారీతనం అత్యంత కీలకమని వెల్లడి



రాష్ట్రంలో ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత సమర్థవంతంగా, వేగంగా అందించాలని, సుపరిపాలన ద్వారా ప్రజల సంతృప్తి స్థాయిని పెంచడమే లక్ష్యంగా పనిచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు దిశానిర్దేశం చేశారు.

రాయలసీమలో వ్యవసాయ రంగ పరిస్థితిపై సీఎం చంద్రబాబు నాయుడు సమీక్షించారు. ఏపీ సెక్రటేరియట్లో ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, ఉన్నతాధికారులతో మిగతా 2లో

## పార్టీ ఉంటేనే మనకు గుర్తింపు: అనిత



- ▶▶టీడీపీ ఉంటేనే నాయకులకు గుర్తింపు ఉంటుందన్న అనిత
- ▶▶అధికారం వచ్చిందని ఎవరూ నిర్లక్ష్యంగా ఉండొద్దని సూచన
- ▶▶స్థానిక ఎన్నికల్లో కూటమి గెలుపునకు కృషి చేయాలని పిలుపు

తెలుగుదేశం పార్టీ ఉంటేనే నాయకులుగా మనలాంటి వారికి గుర్తింపు ఉంటుందని, అధికారం చేతికి వచ్చిందన్న మిగతా 2లో

## భగ్గుమన్న ఆఫ్ఘన్ - పాక్ సరిహద్దు.. డ్రోన్ దాడుల్లో 10 మంది మృతి

మళ్లీ భగ్గుమన్న ఆఫ్ఘన్-పాక్ సరిహద్దు

మృతుల్లో 9 మంది చిన్నారులు

ఇరు దేశాల మధ్య మరోసారి పెరిగిన ఉద్రిక్తతలు



ఆఫ్ఘనిస్థాన్ - పాకిస్థాన్ సరిహద్దుల్లో మళ్లీ యుద్ధ వాతావరణం నెలకొంది. ఆఫ్ఘన్ వాణిజ్యమంత్రి అల్హాజ్ నూరుద్దీన్ అజజ్ ప్రస్తుతం భారత పర్యటనలో మిగతా 2లో

## నెతన్యాహు భారత పర్యటన రద్దు

ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు భారత్ పర్యటన రద్దైంది.

ఇటీవల జరిగిన ఢిల్లీ ఎర్రకోట బాంబు పేలుళ్ల నేపథ్యంలో భద్రతా కారణాల రీత్యా నెతన్యాహు తన పర్యటన రద్దు చేసుకున్నట్లు తెలుస్తోంది.




ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు భారత్ పర్యటన రద్దైంది. ఇటీవల జరిగిన ఢిల్లీ ఎర్రకోట బాంబు పేలుళ్ల నేపథ్యంలో భద్రతా కారణాల రీత్యా నెతన్యాహు తన పర్యటన రద్దు చేసుకున్నట్లు తెలుస్తోంది. నెతన్యాహు భారత్ పర్యటన రద్దవడం ఈ ఏడాదిలో ఇది మూడోసారి. మిగతా 2లో

## మదర్సాలలో గదిని నిర్మించలేని మూర్ఖులు.. బాంబులు తయారు చేయడం నేర్పిస్తున్నారు



- ❊ఢిల్లీలో ఉగ్రవాదుల ఆత్మాహుతి దాడి నేపథ్యంలో గత కొద్ది రోజులుగా దేశంలో మదర్సాలపై తీవ్రమైన చర్చ జరుగుతోంది.
- ❊విద్యాబుద్ధులు నేర్పాల్సిన మదర్సాల్లో ముస్లింలకు దేశంపై విషం నింపుతున్నారని, ఉగ్రవాదం వైపు ప్రోత్సహిస్తున్నారని పెద్ద ఎత్తున విమర్శలు వస్తున్నాయి.
- ❊మదర్సాలపై సంచలన వ్యాఖ్యలు చేశారు.

ఢిల్లీలో ఉగ్రవాదుల ఆత్మాహుతి దాడి నేపథ్యంలో గత కొద్ది రోజులుగా దేశంలో మదర్సాలపై తీవ్రమైన చర్చ జరుగుతోంది. మిగతా 2లో

## అంతర్జాతీయ గుర్తింపు వచ్చేలా లగచర్లను

# అభివృద్ధి చేస్తాం

**విద్యతోనే పేదల ఇంట్లో వెలుగులు:సీఎం రేవంత్**

**మంచి వ్యక్తులను సర్పంచులుగా ఎన్నుకోండి**

**ఇప్పుడు రైతులే ముందుకొచ్చి 3000-4000 ఎకరాలు ఇస్తున్నారు**

**రూ.5000 కోట్లతో కొడంగల్‌లో ఎడ్యుకేషన్ క్యాంపస్ నిర్మాణం**

**ఉస్మానియా క్యాంప్‌సలో లేని విభాగాలకూ ఇక్కడ చోటు**

మూడేళ్లలో నారాయణపేట్ -కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ పూర్తి

ఆర్థిక స్వాతంత్ర్యానికి పెద్దపీట వేశాం..

ఆడబిడ్డలు అండగా ఉండాలి

మూడు నాలుగు రోజుల్లో పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ ఇచ్చే చాన్స్

కొడంగల్ బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపు

గ్రీన్‌ఫీల్డ్ కిచెన్‌కు భూమిపూజ...

రూ.103 కోట్ల పనులకు శంకుస్థాపన

ఆడబిడ్డ పెత్తనం ఉన్న ఇల్లు గొప్పగా ఉంటుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. అందుకే ప్రజాప్రభుత్వంలో మహిళలకు పెద్దపీటవేస్తున్నామన్నారు. సీఎం రేవంత్ తన సొంత నియోజకర్గం కొడంగల్ లో పర్యటించారు.

విద్యతోనే పేదల ఇంట్లో వెలుగులు నిండుతాయన్నారు. అందుకే మీ బిడ్డలను ఉన్నత చదువులు చదివించడమే సీఎంగా తన ముందున్న టార్గెట్ అన్నారు. ప్రపంచంతో పోటీపడాలంటే ఎడ్యుకేషన్, ఇరిగేషన్ రెండూ కీలకమని సీఎం తెలిపారు.

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పేదలందరికి సన్నబియ్యం ఇస్తున్నామని సీఎం రేవంత్ తెలిపారు. త్వరలోనే సర్పంచ్ ఎన్నికలు రానన్నాయని రెండు, మూడు రోజుల్లో దానికి సంబంధించి నోటిఫికేషన్ వస్తుందన్నారు.



తాము భూ నిర్వాసితులతో మాట్లాడి వారికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకున్నామని, దాంతో, లగచర్ల, హకీంపేట, పోలేపల్లిల్లో 3000-4000 ఎకరాల భూములను రైతులు ముందుకొచ్చి ఇస్తున్నారని తెలిపారు.

ఆడబిడ్డ పెత్తనం ఉన్న ఇల్లు గొప్పగా ఉంటుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. అందుకే ప్రజాప్రభుత్వంలో మహిళలకు పెద్దపీటవేస్తున్నామన్నారు. సీఎం రేవంత్ తన సొంత నియోజకర్గం కొడంగల్ లో పర్యటించారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. విద్యతోనే పేదల ఇంట్లో వెలుగులు నిండుతాయన్నారు. అందుకే మీ బిడ్డలను ఉన్నత చదువులు చదివించడమే సీఎంగా తన ముందున్న టార్గెట్ అన్నారు. ప్రపంచంతో పోటీపడాలంటే ఎడ్యుకేషన్, ఇరిగేషన్ రెండూ కీలకమని సీఎం తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మిగతా 2లో

## మహిళలకు రూ.60 వేలు ఇచ్చి

# సారె పెట్టాల్సిందే

ఓట్ల కోసమే సంక్షేమ పథకాలా..?

నీకు మహిళలు ఎందుకు ఓటెయ్యాలి

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రతి బతుకమ్మ పండుగకు18 ఏండ్లు నిండిన కోటి 30 వేల మహిళలకు చీరలు అందించారని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు తెలిపారు.

రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎస్‌హెచ్‌జీ గ్రూప్‌లో ఉన్న సుమారు 40 లక్షల మందికి మాత్రమే చీరలు ఇస్తున్నారని విమర్శించారు.



బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రతి బతుకమ్మ పండుగకు18 ఏండ్లు నిండిన కోటి 30 వేల మహిళలకు చీరలు అందించారని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు తెలిపారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎస్‌హెచ్‌జీ గ్రూప్‌లో ఉన్న సుమారు 40 లక్షల మందికి మాత్రమే చీరలు ఇస్తున్నారని విమర్శించారు. కలెక్టరేట్‌లో మిగతా 2లో

## 'అయోధ్యలో రామరాజ్యపు జెండా ఎగిరింది'



- ⌘శ్రీరామ జన్మభూమి మందిరంలో జరిగిన చారిత్రక 'ధ్వజారోహణం' ప్రధాని మోడీ, సీఎం యోగీ చేతుల మీదుగా అంగరంగ వైభవంగా అత్యంత పవిత్రమైన అభిజిత్ ముహూర్తంలో పూర్తయింది.
- ⌘ఈ రోజు తమకు 'సానుకూలత దినం గా అభివర్ణించారు.

శ్రీరామ జన్మభూమి మందిరంలో జరిగిన చారిత్రక 'ధ్వజారోహణం' మిగతా 2లో

## ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లోపు

# రైతులకు చెల్లింపులు చేయాలి

**తేమ శాతం 17 దాటినా ధాన్యం కొనాలి**

జాప్యం జరిగితే అధికారులదే బాధ్యత అని వెల్లడి

పండుగ వాతావరణంలో ధాన్యం కొనుగోళ్లు

రాష్ట్రంలో 51 లక్షల టన్నుల సేకరణకు నిర్ణయం

ఇప్పటికే 14 లక్షల టన్నుల సేకరణ

ఆందోళన వద్దు.. 28 తర్వాతే వర్షాలు!

రైతులకు మంత్రి నాదెండ్ల మనోహర్ భరోసా



ఏపీ రైతులకు మంత్రి నాదెండ్ల మనోహర్ గుడ్ న్యూస్ చెప్పారు. ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లోపు రైతులకు చెల్లింపులు చేయాలని ఆదేశాలు జారీ చేశారు మిగతా 2లో

## సంచలన ట్వీట్లు చేసే ముందు

# మీరు ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పాలి

**పవన్ కల్యాణ్ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు**

గోబెల్స్ ప్రచారాన్ని మించిపోయారంటూ తీవ్ర విమర్శలు

తిరుమల లడ్డూ ప్రసాదంపై డ్రామాలు ఆపాలంటూ హితవు

పలు అంశాలపై పవన్ మౌనాన్ని ప్రశ్నించిన అంబటి



ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌పై వైసీపీ నేత అంబటి రాంబాబు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో రైతులు తీవ్ర సంక్షోభంలో కొట్టుమిట్టాడుతుంటే, ఆ సమస్యల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే మిగతా 2లో

## భగ్గుమన్న ఆఫ్ఘన్ - పాక్ సరిహద్దు.. డ్రోన్ దాడుల్లో 10 మంది మృతి

ఉండగా..ఆఫ్ఘన్ పై పాకిస్థాన్ డ్రోన్ దాడులతో విరుచుకుపడింది. గత అర్ధరాత్రి ఆఫ్ఘన్ లోని ఖోస్ట్ ప్రావిన్స్ పై పాక్ దాడులకు పాల్పడింది. ఈ దాడుల్లో సరిహద్దుల్లో ఉన్న ఇళ్లు ధ్వంసమవ్వగా 9 మంది చిన్నారులు సహా 10 మంది మరణించారు. ఈ మేరకు తాలిబన్ ప్రభుత్వం అధికారిక ప్రకటన చేసింది. తమ దేశంలోని ఇతర ప్రావిన్సులపై కూడా ఈ దాడుల ప్రభావం ఉందని తెలిపింది. పాకిస్థాన్ లోని పెషావర్ లో సోమవారం జరిగిన ఆత్మాహుతి దాడికి ప్రతీకారంగా ఈ దాడులు చేసినట్లు తెలుస్తోంది. ఆఫ్ఘనిస్థాన్ .. తెహ్రీక్-ఇ-తాలిబన్ పాకిస్థాన్ టెర్రరిస్టులకు ఆశ్రయం కల్పిస్తోందని పాక్ సర్కార్ ఆరోపిస్తోంది.కాగా.. గతంలో కూడా ఆఫ్ఘన్ విదేశాంగ మంత్రి అమీర్ ఖాన్ భారత్ పర్యటనలో ఉన్న సమయంలోనే పాకిస్థాన్ ఈ దాడులకు పాల్పడింది. టీటీపీ చీఫ్ స్థావరమే లక్ష్యంగా దాడులు చేసినట్లు తెలిపింది. కానీ.. ఆఫ్ఘన్ మంత్రులు భారత్ పర్యటనలో ఉన్న సమయంలో దాడులు జరుగుతుండటం పలు అనుమానాలను రేకెత్తిస్తోంది.ఆఫ్ఘనిస్థాన్, పాకిస్థాన్ మధ్య మరోసారి ఉద్రిక్తతలు తారస్థాయికి చేరాయి. నిన్న అర్ధరాత్రి ఆఫ్ఘన్‌లోని ఖోస్ట్ ప్రావిన్స్‌పై పాకిస్థాన్ వైమానిక దాడులకు పాల్పడింది. ఈ డ్రోన్ దాడుల్లో నివాస గృహాలు ధ్వంసం కాగా, 9 మంది చిన్నారులు సహా మొత్తం 10 మంది మరణించినట్లు తాలిబన్ ప్రభుత్వం ధ్రువీకరించింది.

## నెతన్యాహు భారత పర్యటన రద్దు

భారత్- ఇజ్రాయెల్ మధ్య మైత్రి గురించి ప్రత్యేకించి చెప్పాల్సిన అవసరం లేదు. భారత్ ఆపదలో ఉన్న ప్రతీసారి నేనున్నానంటూ ఇజ్రాయెల్ ఆపన్న హస్తం అందించడానికి సిద్ధంగా ఉంటుంది. అయితే ఆ దేశ అధ్యక్షుడు బెంజిమన్ నెతన్యాహు ఈ ఏడాది చివర్లో భారత్ రావాల్సి ఉండగా కొద్దిరోజుల క్రితం ఢిల్లీ ఎర్రకోట వద్ద జరిగిన బాంబు పేలుళ్ల నేపథ్యంలో తన పర్యటన రద్దు చేసకున్నట్లు తెలుస్తోంది. ఈ ఏడాదిలో బెంజిమెన్ పర్యటన రద్దుకావడం ఇది మూడోసారి. గతంలో సెప్టెంబర్ 19న ఒకరోజు పర్యటన నిమిత్తం భారత్ రావాల్సి ఉండగా ఆ పర్యటనను రద్దు చేసుకున్నారు. అంతకు ముందు ఏప్రిల్‌లో సైతం బెంజిమిన్ పర్యటన రద్దైంది.బెంజిమిన్ నెతన్యాహు చివరిసారిగా 2018లో భారత్ లో పర్యటించారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఈ ఏడాది ఆయన ఇండియా వచ్చే అవకాశాలు లేనట్లే కనిపిస్తుంది. 2026లో నెతన్యాహు భారత్ లో పర్యటించి ప్రధాని మోదీతో సమావేశమయ్యే అవకాశముంది. ఢిల్లీ ఎర్రకోట వద్ద జరిగిన కారుబాంబు దాడిలో 13మంది మృతి చెందగా పలువురు గాయపడ్డ సంగతి తెలిసిందే.

## మదర్సాలలో గదిని నిర్మించలేని మూర్ఖులు.. బాంబులు తయారు చేయడం నేర్పిస్తున్నారు

విద్యాబుద్ధులు నేర్పాల్సిన మదర్సాల్లో ముస్లింలకు దేశంపై విషం నింపుతున్నారని, ఉగ్రవాదం వైపు ప్రోత్సహిస్తున్నారని పెద్ద ఎత్తున విమర్శలు వస్తున్నాయి.ఈ నేపథ్యంలో ఎంఐఎం ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ స్పందిస్తూ.. మదర్సాలపై సంచలన వ్యాఖ్యలు చేశారు. ఉగ్రవాదుల దాడిలో హిందువులే కాకుండా ముస్లింలు కూడా చనిపోయారని, భారత దేశానికి శత్రువులు అయిన వారు ముస్లింలకు శత్రువులు అవుతారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మదర్సాలలో కనీసం గదులు నిర్మించలేని వారు.. బాంబులు తయారు చేయడం నేర్పిస్తున్నారని, ఇది క్షమించరాని నేరమని, దేశద్రోహులు 14 మంది అమాయకుల ప్రాణాలు బలిగొన్నారని, ఉన్నత చదువులు చదివి బాంబులు తయారు చేసి మతానికి చెడ్డపేరు తెస్తున్నారంటూ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ తీవ్ర స్థాయిలో అసహనం వ్యక్తం చేశారు.

## 'అయోధ్యలో రామరాజ్యపు జెండా ఎగిరింది'

ప్రధాని మోడీ, సీఎం యోగీ చేతుల మీదుగా అంగరంగ వైభవంగా అత్యంత పవిత్రమైన అభిజిత్ ముహూర్తంలో పూర్తయింది.ఈ సందర్భంగా ఆర్ఎస్ఎస్ సర్ సంఘచాలక్ మోహన్ భాగవత్ ప్రసంగిస్తూ.."ఈ రోజు తమకు 'సానుకూలత దినం గా అభివర్ణించారు. "ఈ మహత్తర ఘట్టం కోసం తమ జీవితాలను త్యాగం చేసిన ఎంతో మంది ఆత్మలకు నేడు శాంతి లభించి ఉంటుంది" అని ఆయన భావోద్వేగంగా పేర్కొన్నారు. ముఖ్యంగా అశోక్ జీతో పాటు, తమ ప్రాణాలను అర్పించిన సాధువులు, విద్యార్థులు, వివిధ వర్గాల ప్రజలు, అలాగే మందిర నిర్మాణం కేవలం ఒక కలగా చూసినప్పటికీ అందులో పాల్గొనలేని వారందరూ ఈ రోజు తమ లక్ష్యం నెరవేరినందుకు సంతృప్తి చెందుతారని మోహన్ భాగవత్ అన్నారు.అలాగే రామ మందిర నిర్మాణ ఉద్యమ త్యాగాలను స్మరించుకుంటూ, "మందిరం నిర్మాణం పూర్తయింది, జెండా ఎగిరింది. ఒకప్పుడు ప్రపంచం మొత్తానికి ఉపశమనం అందించిన రామరాజ్యపు జెండా, నేడు మందిరం శిఖరంపై రెపరెపలాడటాన్ని మనమందరం చూశాం" అని ఆయన ఉద్ఘాటించారు. ఈ ప్రసంగం మందిర ఉద్యమం వెనుక ఉన్న భావోద్వేగ, ఆధ్యాత్మిక ప్రాముఖ్యతను స్పష్టం చేసింది. ఈ జెండా ఆవిష్కరణ కేవలం ఒక నిర్మాణం పూర్తి కావడాన్ని కాకుండా, దేశంలో ధర్మం, సమగ్రత, ఆదర్శవంతమైన పాలన అయిన 'రామరాజ్యం' యొక్క ఆశయాలు తిరిగి స్థాపించబడుతున్నాయని ఆయన పేర్కొన్నారు.

## ఆరోగ్యాంధ్ర కోసం.. అంతర్జాతీయ నిపుణుల కమిటీ

ఆరోగ్యాంధ్రప్రదేశ్ లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక ముందడుగు వేసింది. బహుముఖ వ్యూహాలను సమీక్షించి, సమగ్ర కార్యాచరణ ప్రణాళికను రూపొందించేందుకు వీలుగా 10 మంది అంతర్జాతీయ నిపుణులతో కూడిన ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేసింది. ఈ మేరకు ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ ప్రతిపాదనకు ముఖ్యమంత్రి చంద్రబాబు సోమవారం ఆమోదం తెలిపారు. రాష్ట్ర ప్రజలకు సంపూర్ణ ఆరోగ్య రక్షణ కల్పించే లక్ష్యంగా 2047 నాటికి ఆరోగ్యాంధ్రప్రదేశ్ సాధనకు సీఎం చంద్రబాబు ఇప్పటికే విజన్ డాక్యుమెంట్‌ను విడుదలు చేశారు. వ్యాధుల వారీగా ప్రణాళికలు రూపొందించి ఆయా వ్యాధుల భారాన్ని తగ్గించడానికి నిపుణుల కమిటీ కృషి చేయాల్సి ఉంటుంది. కమిటీ డిసెంబరు మధ్యలో మొదటి సమావేశాన్ని సీఎం నేతృత్వంలో నిర్వహిస్తుంది. కమిటీ సభ్యులు.. పీటర్ పయట్‌బీ యూఎన్ ఎయిడ్స్ వ్యవస్థాపక ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్.. డాక్టర్ సౌమ్య స్వామినాథన్, డబ్ల్యూహెచ్‌వో మాజీ శాస్త్రవేత్త.. ప్రొఫెసర్ ఇక్ ఇంగ్ టేవ్‌బీ డీన్ ఆఫ్ పబ్లిక్ హెల్త్, సింగపూర్ యూనివర్సిటీ.. డాక్టర్ కాంగ్‌బీ బిల్ అండ్ మిలిండా గేట్స్ ఫౌండేషన్ డైరెక్టర్.. డాక్టర్ నాగేశ్వరరెడ్డి, చైర్మన్ ఏఐజీ హాస్పిటల్స్, హైదరాబాద్.. ప్రొఫెసర్ మార్గరెట్ ఎలిజబెత్‌బీ హార్వర్డ్ స్కూల్ ఆఫ్ పబ్లిక్ హెల్త్.. డాక్టర్ నిఖిల్ టాండన్, ప్రొఫెసర్ ఎయిమ్స్ (న్యూఢిల్లీ).. రిజ్వాన్ కొౌయిట్‌బీ చైర్మన్ నేషనల్ అక్రెడిటేషన్ బోర్డ్ ఫర్ హాస్పిటల్స్... శ్రీకాంత్ నాదమునిబీ ఖోస్ల ల్యాబ్స్ వ్యవస్థాపకులు.. ఆర్తి అహూజాబీ ఐఏఎస్, కేంద్ర మాజీ కార్యదర్శి.

## పార్టీ ఉంటేనే మనకు గుర్తింపు: అనిత

నిర్లక్ష్యం ఎవరిలోనూ ఉండకూడదని రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు. అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం సారిపల్లిపాలెంలోని తన క్యాంపు కార్యాలయంలో పాయకరావుపేట నియోజకవర్గ టీడీపీ కమిటీల ప్రమాణస్వీకార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు.కార్యక్రమం ప్రారంభంలో జిల్లా అధ్యక్షుడు తాతయ్య బాబుతో కలిసి మంత్రి అనిత ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించి, నూతన కమిటీల సభ్యులతో ప్రమాణం చేయించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. "గత ప్రభుత్వ పాలనలో ఎన్నో అవమానాలు, కష్టాలు ఎదుర్కొన్న కార్యకర్తల సమష్టి కృషితోనే నేడు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. కష్టపడి పనిచేసే వారికే పార్టీలో ప్రాధాన్యత ఉంటుంది. పదవులను అలంకరణగా కాకుండా బాధ్యతగా భావించాలి" అని సూచించారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇదే స్ఫూర్తితో పనిచేసి కూటమి అభ్యర్థుల విజయం కోసం ప్రతిఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. త్వరలోనే నర్సీపట్నం అడ్డు రోడ్డు అభివృద్ధి పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. రానున్న ఎన్నికల నాటికి నియోజకవర్గంలో ప్రతి కుటుంబానికి ఉద్యోగం కల్పించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు.

## వడ్డీలేని రుణాల పరిమితి పెంచాలి : ఎమ్మెల్యే పల్లా

తెలంగాణ ప్రభుత్వం స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలకు పంపిణీ చేస్తున్న వడ్డీలేని రుణాల పరిమితిని పెంచాలని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి కోరారు.చేర్యాల మండలం ముస్త్యాల గ్రామ రైతు వేదికలో నియోజకవర్గ పరిధిలోని నాలుగు మండలాలకు గాను 1.55 కోట్ల వడ్డీలేని రుణాలను పంపిణీ కార్యక్రమంలో సిద్ధిపేట జిల్లా కలెక్టర్ హైమావతి, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వడ్డీలేని రుణాలను 5 లక్షల కంటే ఎక్కువ పరిమితి పెంచాలని, రాజకీయాలకు అతీతంగా పనిచేస్తానని తెలుపుతూ ప్రభుత్వాలు బడుగు బలహీన వర్గాల కోసం పనిచేయాలని కోరారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం మహిళా సంక్షేమం కోసం పనిచేస్తుందని, సంకల్పం ఉంటే భగవంతుడు కూడా మనకు తోడుండి ముందుకు నడిపిస్తాడని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఆర్డీఓ సుధీర్, తహసీల్దార్ దిలీప్ నాయక్, మండల సమాఖ్య అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

### రాష్ట్రంలో 5 వేల మినీలు అంగన్వాడీలుగా మార్పు : మంత్రి సంధ్యారాణి

రాష్ట్రంలో 5వేల మినీలను అంగన్వాడీలుగా మార్పు చేశామని రాష్ట్ర స్త్రీ, శిశు, గిరిజన సంక్షేమ శాఖల మంత్రి సంధ్యారాణి తెలిపారు.పార్వతీపురం మన్యం జిల్లాలో 217 మందికి అంగన్వాడీ టీచర్లుగా పదోన్నతి కల్పించామని పేర్కొన్నారు. బాల్య వివాహాల నిర్మూలనకు అందరూ కృషి చేయాలని కోరారు. పిల్లల పోషణ, ఆరోగ్యం, ప్రీ స్కూల్ సేవలను బలోపేతం చేస్తున్నామని, అందులో అంగన్వాడీ సిబ్బంది భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. గ్రామాల్లో అంగన్వాడీ సేవలను మరింత విస్తరించాలన్నారు. అంగన్వాడీ టీచర్ల వేతనం పెంచి, గ్రాట్యుటీ ఇచ్చిన ఘనత సీఎం చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని స్పష్టం చేశారు. చిన్నారులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ పై అవగాహన కల్పించాలన్నారు. చిన్నారులకు పోషకాహారం అందించడంలో ఎటువంటి రాజీ లేదని వెల్లడించారు.

# అంతర్జాతీయ గుర్తింపు వచ్చేలా లగచర్లను అభివృద్ధి చేస్తాం

పేదలందరికి సన్నబియ్యం ఇస్తున్నామని సీఎం రేవంత్ తెలిపారు. త్వరలోనే సర్పంచ్ ఎన్నికలు రానున్నాయని రెండు, మూడు రోజుల్లో దానికి సంబంధించి నోటిఫికేషన్ వస్తుందన్నారు. అభివృద్ధిని అడ్డుకునే వాళ్లను ఎన్నుకోవద్దని, అభివృద్ధి చేసే వారికి అండగా నిలవాలని సీఎం రేవంత్ ప్రజలను కోరారు. కొడంగల్ లోని ప్రతి ఎకరాకు కృష్ణానది నీరు అందిస్తామని త్వరలోనే రూ.ఐదువేల కోట్లతో ఎడ్యుకేషనల్ క్యాంపస్ నిర్మించి కొడంగల్‌ను ఎడ్యుకేషనల్ హబ్ గా మార్చుతామని సీఎం రేవంత్ హామీ ఇచ్చారు."కొడంగల్ ప్రాంతానికి అంతర్జాతీయ పరిశ్రమలను తీసుకొస్తాం. పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తాం. 'తెలంగాణ నోయిడా'గా అంతర్జాతీయ గుర్తింపు వచ్చేలా లగచర్ల పారిశ్రామికవాడను తీర్చిదిద్దుతాం" అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. పరిశ్రమల ఏర్పాటుకు లగచర్లలో భూ సేకరణ చేస్తే కొంతమంది కుట్రలు చేసి.. అమాయక రైతులను రెచ్చగొట్టి అధికారులపై దాడులు చేయించారని, దాంతో వారు అన్యాయంగా కేసుల్లో ఇరుక్కున్నారని గుర్తు చేశారు. తాము భూ నిర్వాసితులతో మాట్లాడి వారికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకున్నామని, దాంతో, లగచర్ల, హకీంపేట, పోలేపల్లిల్లో 3000-4000 ఎకరాల భూములను రైతులు ముందుకొచ్చి ఇస్తున్నారని తెలిపారు. సున్నం గనులు కొడంగల్ నియోజకవర్గంలో ఉంటే పరిశ్రమలు, ఉద్యోగాలు కర్ణాటకలో ఉన్నాయని, త్వరలో ఇక్కడే సిమెంట్ పరిశ్రమ ఏర్పాటు చేసి నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పిస్తామని వెల్లడించారు. కొడంగల్ శివారు ఎన్కేపల్లి వద్ద హరేకృష్ణ సంస్థ - అక్షయ పాత్ర ఆధ్వర్యంలో నిర్మించనున్న గ్రీన్‌ఫీల్డ్ కిచెన్ భవన నిర్మాణ పనులకు మంత్రులు దామోదర రాజనరసింహ, వాకిటి శ్రీహరి తదితరులతో కలిసి సీఎం రేవంత్ సోమవారం భూమి పూజ నిర్వహించారు. అల్పాహారం తయారీకి హరేకృష్ణ మిషన్ నిర్వహిస్తున్న సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్‌ను పరిశీలించారు. నియోజకవర్గ పరిధిలో రూ.103 కోట్లతో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. కొడంగల్‌ను మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు రూపొందించిన ప్రణాళికలను ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో రేవంత్ రెడ్డి మాట్లాడారు. "అక్షయ పాత్ర ఆధ్వర్యంలో కొడంగల్ నియోజకవర్గంలోని 312 ప్రభుత్వ పాఠశాలల్లో 28 వేల మంది విద్యార్థులకు ఉదయం అల్పాహారం అందిస్తున్నాం. ఏ విద్యార్థి ఆకలితో ఇబ్బంది పడకుండా ఉండాలని అన్న, అమ్మలా ఆలోచించి ఈ కార్యక్రమం చేపట్టాం. ఇందుకే సెంట్రలైజ్డ్ కిచెన్ నిర్మాణానికి భూమి పూజ చేశాం. ఫలితంగా ఈ ఏడాదే ప్రభుత్వ పాఠశాలల్లో 5000 మంది విద్యార్థులు పెరిగారు" అని వివరించారు. నెహ్రూ స్ఫూర్తితో విద్య, సాగునీటి రంగాలను తమ ప్రభుత్వ మొదటి ప్రాధాన్యాలుగా తీసుకున్నామన్నారు. గత 70 ఏళ్లుగా నిర్లక్ష్యానికి గురైన కొడంగల్‌ను 2034 నాటికి దేశంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దాలనేది తన లక్ష్యమన్నారు. విద్య ఒక్కటే తరగని ఆస్తి అని, తెలంగాణ పున: నిర్మాణంలో ఇక్కడి పిల్లలను భాగస్వాములను చేసేందుకు రూ.5000 కోట్లతో ఎడ్యుకేషన్ క్యాంప‌స‌ను నిర్మిస్తున్నామని చెప్పారు. ఉస్మానియా క్యాంప‌స్‌లో కూడా లేని విభాగాలను కూడా ఇక్కడ ఏర్పాటు చేస్తున్నామన్నారు.రాష్ట్రం నలుమూలల నుంచి గొప్ప చదువుల కోసం ఇక్కడికి వచ్చేలా విద్యా సంస్థలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. కొడంగల్ ప్రజల 70 ఏళ్ల కల నెరవేరబోతోందని, త్వరలోనే ఇక్కడి ప్రజలు రైలు కూత వినబోతున్నారని, పరిగి, కొడంగల్, నారాయణపేట్, మక్తల్ మీదుగా కర్ణాటకకు వికారాబాద్ - కృష్ణా రైల్వే లైన్ పనులు త్వరలో ప్రారంభం కాబోతున్నాయని చెప్పారు. భూములు ఇచ్చేందుకు రైతులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చారని, రూ.5000 కోట్లతో నారాయణ్‌పేట్-కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును మూడేళ్లలో పూర్తి చేసి ప్రతి ఎకరాకు కృష్ణా జలాలను అందిస్తామని చెప్పారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడమే కాకుండా వారిని వెయ్యి ఆర్టీసీ బస్సులకు యజమానులను చేశామని, పెట్రోలు పంపులు, సోలార్ విద్యుత్తు ప్లాంట్ల నిర్వహణను మహిళలకు అప్పగించి ఆర్థిక స్వాతంత్ర్యం లభించేలా ప్రోత్సహిస్తున్నామని, అభివృద్ధికి ఆడబిడ్డలు అండగా నిలవాలని సీఎం రేవంత్ కోరారు.

# ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి కార్యక్రమం ప్రజల్లోకి వెళ్లాలి

సమీక్షను నిర్వహించారు.కేంద్ర ప్రభుత్వ పూర్వోదయ పథకంలో భాగంగా ఉద్యాన పంటల అభివృద్ధిపై అధికారులతో సీఎం చర్చించారు. అదే విధంగా రాయలసీమలో హార్టికల్చర్ పంటల సాగుకు సబ్సిడీలు, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ తో చేయూతనిచ్చే అంశాలను పరిశీలించారు. రాయలసీమ, ప్రకాశం జిల్లాల్లో 92 క్లస్టర్ల ద్వారా హార్టికల్చర్ సాగును ప్రోత్సహించేలా ప్రభుత్వం కార్యాచరణ చేపట్టడంపై పలు సూచనలను చేశారు. 5.98 లక్షల మంది ఉద్యాన రైతులకు మరింత లబ్ధి కలిగేలా ప్రణాళికను ప్రభుత్వం రూపొందించనున్న నేపథ్యంలో సమగ్ర సమాచారాన్ని సేకరించి విశ్లేషించాలని అభిప్రాయపడ్డారు. సాగునీరు, రవాణా, సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం, పంచాయతీ రాజ్ రోడ్లు, ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు, గోడౌన్లు, మార్కెటింగ్ సదుపాయాలు కల్పించం ద్వారా హార్టికల్చర్ రైతుల ఆదాయం పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. మారుతున్న ఆహారపు అలవాట్లు, డిమాండ్ ఉన్న పంటల సాగు, టెక్నాలజీ వాడకం వంటి అంశాలను పరిగణలోకి తీసుకుని హార్టికల్చర్ పంటలకు ప్రోత్సాహం కల్పించే దిశగా ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలని సీఎం దిశా నిర్దేశం చేశారు. జిల్లాల పునర్ విభజనపై సీఎం చంద్రబాబు కీలక సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో 3 కొత్త జిల్లాల ఏర్పాటుపై సమీక్షలో కేబినెట్ సబ్ కమిటీతో చంద్రబాబు చర్చిస్తున్నారు.మార్కాపురం, మదనపల్లెతో పాటు రంపచోడవరం జిల్లాల ఏర్పాటుపై కసరత్తు చేస్తున్నారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా మార్పులు, చేర్పులపై దృష్టి పెట్టాలని సీఎం సూచించారు. సమావేశంలో కొత్త రెవెన్యూ డివిజన్ల ఏర్పాటుపైనా చర్చిస్తున్నారు. ఇదిలా ఉంటే ఇప్పటికే చంద్రబాబు సోమవారం మంత్రివర్గం, అధికారులతో జిల్లాల పునర్ విభజన అంశంపై చర్చించారు. ఈ సమావేశంలో మంత్రివర్గం పలు ప్రతిపాదనలతో సీఎంకు వీడియో ప్రెజెంటేషన్ అందించింది. ఇక నేడు మరోసారి సమావేశం అవ్వగా అతిత్వరలో జిల్లాల పునర్ విభజనపై క్లారిటీ ఇచ్చే అవకాశం ఉంది.రాష్ట్రంలో ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత సమర్థవంతంగా, వేగంగా అందించాలని, సుపరిపాలన ద్వారా ప్రజల సంతృప్తి స్థాయిని పెంచడమే లక్ష్యంగా పనిచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు దిశానిర్దేశం చేశారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో చేపట్టే అభివృద్ధి పనులకు స్థానిక ప్రజాసంస్థల ఆమోదం తప్పనిసరి అని, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (నరేగా) పనులకు సైతం ఇదే నిబంధన వర్తిస్తుందని ఆయన స్పష్టం చేశారు. సోమవారం సచివాలయంలోని రియల్ టైమ్ గవర్నెన్స్ (ఆర్టీజీ) కేంద్రంలో వివిధ శాఖల పనితీరుపై ముఖ్యమంత్రి ఉన్నతాధికారులతో సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ, ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి కార్యక్రమం ప్రజల్లోకి సమర్థంగా వెళ్లాలని, దీని కోసం మంత్రులు, ప్రజాప్రతినిధులు క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించాలని సూచించారు. మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో ప్రజామోదం మేరకే పనులు చేపట్టాలని, అదేవిధంగా గ్రామాల్లో గ్రామసభల అనుమతి లేకుండా ఎటువంటి పనులూ ప్రారంభించవద్దని కఠిన ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ పథకాల అమలు నుంచి పౌరసేవల లభ్యత వరకు ప్రతి అంశంలోనూ జవాబుదారీతనం అత్యంత కీలకమని, దీనిపై నిర్లక్ష్యం వహించే అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పాలనా సామర్థ్యాన్ని పెంచేందుకు రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో ప్రత్యేకంగా 'కెపాసిటీ బిల్డింగ్' కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు.ప్రభుత్వ పనితీరుపై ప్రజల్లో సానుకూలత పెరిగేలా సూక్ష్మస్థాయిలో విశ్లేషణ జరగాలని సీఎం అన్నారు. ఇటీవల మొక్కజొన్న, పత్తి, అరటి రైతులు ఎదుర్కొన్న సమస్యలను ప్రభుత్వం సమర్థంగా పరిష్కరించి గిట్టుబాటు ధర కల్పించిందని గుర్తుచేశారు. ఆర్థిక, ఆర్థికేతర అంశాలను ప్రాధాన్యతా క్రమంలో పూర్తి చేయడం ద్వారా ప్రజల్లో సానుకూల దృక్పథం పెరుగుతుందని, డేటా ఆధారిత నిర్ణయాలతో ప్రణాళికలు రూపొందించాలని సూచించారు.ప్రభుత్వ పాలనలో సాంకేతికత వినియోగాన్ని మరింత పెంచాలని ముఖ్యమంత్రి ఉద్ఘాటించారు. వాతావరణ హెచ్చరికలతో పాటు మొత్తం 42 రకాల కీలక సమాచారాన్ని ప్రజలకు నిరంతరం అందించేందుకు 'అవేర్ యాప్‌'ను త్వరలో విడుదల చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ శాఖలన్నీ 'డేటా లేక్'కు అనుసంధానం కావాలని, రాష్ట్రంలోని మారుమూల ప్రాంతాల్లోనూ ఇంటర్నెట్ బ్యాండ్‌విడ్త్ పెంచేందుకు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.రాష్ట్రవ్యాప్తంగా సంక్షేమ హాస్టళ్లలో తాగునీరు, పారిశుద్ధ్యం వంటి అంశాలను నిరంతరం పర్యవేక్షించాలని, ఇందుకోసం రూపొందించిన యాప్ ద్వారా రోజువారీ తనిఖీలు చేస్తున్నామని అధికారులు సీఎంకు వివరించారు. తిరుమలలో భక్తులకు టీటీడీ అందిస్తున్న సేవలు, క్రౌడ్ మేనేజ్‌మెంట్, భద్రతా ఏర్పాట్లను అధ్యయనం చేసి, ఆ నమూనాను ఇతర ప్రధాన దేవాలయాల్లోనూ అమలు చేయాలని సూచించారు.

# తేమ శాతం 17 దాటినా ధాన్యం కొనాలి

మంత్రి నాదెండ్ల మనోహర్.ఆలస్యం జరిగితే సంబంధిత అధికారులే, వ్యక్తిగత బాధ్యత వహించాల్సి ఉంటుందని వార్నింగ్ ఇచ్చారు. రాజమండ్రి కలెక్టరేట్ లో ఖరీఫ్ ధాన్యం సేకరణపై మంత్రులు నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్ అధ్యక్షతన సమీక్ష జరిగింది.ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ పౌరసరఫరాల శాఖ పనితీరు మరింత మెరుగుపడాలని సూచించారు. వర్షం వల్ల పంట నష్టపోకూడదనే ఉద్దేశంతో రైతు సేవా కేంద్రాల ద్వారా ఉచితంగా టార్పాలిన్లు అందిస్తున్నామన్నారు. అలాగే ధాన్యం సేకరణ వేగవంతం చేయడానికి ముందస్తుగానే భారీ సంఖ్యలో కూలీలను సిద్ధం చేశామని పేర్కొన్నారు. తేమ శాతం 17 దాటినా సరే, రైతులను ఇబ్బంది పెట్టకుండా మానవతా దృక్పథంతో ధాన్యం కొనుగోలు చేయాలని మిల్లర్లను సూచించామని వెల్లడించారు. ధాన్యం సేకరించిన వెంటనే, ఎటువంటి జాప్యం లేకుండా రైతుల ఖాతాల్లో నగదు జమ అయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని తెలియజేస్తున్నానని స్పష్టం చేశారు.ఆంధ్రప్రదేశ్ రైతులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లోపే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయాలని పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అధికారులను ఆదేశించారు. చెల్లింపుల్లో ఏ మాత్రం జాప్యం జరిగినా సంబంధిత అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని ఆయన తీవ్రంగా హెచ్చరించారు.ఖరీఫ్ ధాన్యం సేకరణపై రాజమండ్రి కలెక్టరేట్‌లో మంత్రులు నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్ అధ్యక్షతన సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ, రైతులను ఇబ్బంది పెట్టే చర్యలను సహించబోమని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ వర్షాల వల్ల రైతులు పంట నష్టపోకుండా ఉండేందుకు రైతు సేవా కేంద్రాల ద్వారా ఉచితంగా టార్పాలిన్లు అందిస్తున్నామని తెలిపారు. ధాన్యం సేకరణను వేగవంతం చేసేందుకు అవసరమైన కూలీలను ముందస్తుగానే సిద్ధం చేశామన్నారు. తేమ శాతం 17 దాటినా మానవతా దృక్పథంతో ధాన్యం కొనుగోలు చేయాలని మిల్లర్లకు సూచించినట్లు మంత్రి దుర్గేష్ వెల్లడించారు. రైతుల ఖాతాల్లో నగదు సకాలంలో జమ అయ్యేలా పటిష్ఠ చర్యలు తీసుకుంటున్నామని ఆయన భరోసా ఇచ్చారు.రాష్ట్రంలో పండుగ వాతావరణంలో ఖరీఫ్ ధాన్యం సేకరణ జరుగుతోందని రాష్ట్ర పౌర సరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ చెప్పారు. ఎన్నడూ లేనివిధంగా రాష్ట్రంలో తొలిసారి 51 లక్షల టన్నుల ధాన్యం సేకరణకు ప్రభుత్వం చర్యలు తీసుకుందని, ఇదొక చరిత్ర అని తెలిపారు. ఇప్పటికే 14 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు చేశామన్నారు. రాష్ట్ర పర్యాటక శాఖమంత్రి కందుల దుర్గేశ్‌తో కలిసి సోమవారం ఆయన తూర్పుగోదావరి జిల్లాలోని పలు ప్రాంతాల్లో పర్యటించి రైతులతో మాట్లాడారు. చాగల్లు, కొవ్వూరు ప్రాంతాల్లో ధాన్యం కొనుగోలు విధానాన్ని పరిశీలించారు. రాజమహేంద్రవరం కలెక్టరేట్‌లో అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ నేతృత్వంలో కూటమి ప్రభుత్వం రైతుకు అండగా నిలుస్తోందన్నారు. ఉభయగోదావరి, కృష్ణా జిల్లాలు ప్రపంచవ్యాప్తంగా రాష్ట్రానికి అన్నపూర్ణగా కీర్తి తెచ్చాయని చెప్పారు. అటువంటి అన్నదాతల కోసం ధాన్యం కొనుగోలు చేసిన 4 లేదా 5 గంటల్లోపే డబ్బును వారి ఖాతాల్లో జమ చేస్తున్నామన్నారు. తూర్పుగోదావరి జిల్లాలో 4.9 లక్షల టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అంచనా వేయగా, అందులో 4 టన్నులు కొనుగోలు చేస్తున్నామని, ఇప్పటికే 1.35 లక్షల టన్నులు కొనుగోలు చేసి, రూ.400 కోట్లు రైతుల బ్యాంక్ ఖాతాల్లో జమ చేశామని తెలిపారు.రవాణా, గోనె సంచుల విషయంలో ఎక్కడ పొరపాటు దొర్లినా వెంటనే సమస్యను లోతుగా తెలుసుకుని పరిష్కరిస్తున్నామన్నారు. 17 శాతం తేమ విషయంలో అధికారులు సక్రమంగా వ్యవహరించాలని ఆదేశించారు. ఈనెల 28, 29వ తేదీల తర్వాతే వర్షాలు పడే అవకాశం ఉందని, రైతులు ఆందోళన చెందకుండా ఒబ్బిడి చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ స్థలాలు, లేఅవుట్లలో కూడా ధాన్యం ఎండబోసుకోవచ్చన్నారు. రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేశ్ మాట్లాడుతూ ప్రభుత్వం రైతుకు పూర్తిగా అండగా ఉంటుంద న్నారు. మంత్రుల వెంట కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

# సంచలన ట్వీట్లు చేసే ముందు మీరు ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పాలి

తిరుమల నెయ్యి వివాదాన్ని తెరపైకి తెచ్చారని ఆరోపించారు. ముఖ్యమంత్రి చంద్రబాబును ప్రజా వ్యతిరేకత నుంచి కాపాడేందుకు పవన్ కల్యాణ్ ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. ఈ మేరకు పవన్ ట్వీట్ కు కౌంటర్ ఇచ్చారు. "రాష్ట్రంలో రైతులు పంట నష్టాలతో, అప్పుల భారంతో కుంగిపోతుంటే, చంద్రబాబును ప్రజా వ్యతిరేకత నుంచి కాపాడటానికి మీరు మరోసారి డైవర్షన్ పాలిటిక్స్‌ను తెరపైకి తెచ్చారు. పంట అమ్ముకుంటే కోత ఖర్చులు కూడా రావని రైతులు పొలాల్లోనే పంటను వదిలేసి రోడ్లపై పారబోస్తుంటే, వారికి మద్దతు ధర, నష్టపరిహారం కోసం పోరాడాల్సింది పోయి.. తిరుమల లడ్డూ ప్రసాదాన్ని రాజకీయాల్లోకి లాగి వార్తలను పక్కదారి పట్టిస్తున్నారు.మీరు, చంద్రబాబు కలిసి తప్పుడు ప్రచారాలు చేయడంలో, వాటిని ప్రజలతో నమ్మించడంలో గోబెల్స్‌ను కూడా మించిపోయారు. ఈసారి ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్లాది మంది హిందువుల మనోభావాలనే లక్ష్యంగా చేసుకున్నారు.గతంలో రాష్ట్రంలో 30,000 మంది మహిళలు అదృశ్యమయ్యారని, సుగాలి ప్రీతి మృతికి మా పార్టీ వాళ్లే కారణమని ప్రచారం చేశారు. ఇప్పుడు ఉప ముఖ్యమంత్రి అయ్యాక మీరు మౌనంగా ఉండటాన్ని చూస్తే, అవన్నీ కేవలం తప్పుడు ప్రచారాలేనని మీరే నిరూపించారు. ఈ నెయ్యి వివాదం కూడా ఆ కోవలోనిదే.

ఆరోపణలు ఎదుర్కొంటున్న నెయ్యి ట్యాంకర్లు లడ్డూ తయారీ కేంద్రంలోకి వెళ్లాయా? లేదా?

నెయ్యిలో జంతువుల కొవ్వు ఉన్నట్లు నిర్ధారణ అయిందా? లేదా?

సిట్ విచారణ జరుగుతుంటే, అధికారిక ల్యాబ్ రిపోర్టులు విడుదల చేయకుండా ఎంపిక చేసిన లీకులు ఎందుకు బయటకు వదులుతున్నారు?

విశాఖలో టీడీపీ నేతలతో సంబంధమున్న 200 టన్నుల నిషేధిత బీఫ్ పట్టుబడితే ఎందుకు మౌనంగా ఉన్నారు? మీ ప్రభుత్వం వచ్చాక టీటీడీ గోశాలలో వందల ఆవులు చనిపోతే ఎందుకు మాట్లాడలేదు? మీ నిర్లక్ష్యం వల్ల తిరుమలలో ఆరుగురు, సింహాచలంలో ఏడుగురు భక్తులు మరణిస్తే ఎందుకు స్పందించలేదు? చంద్రబాబు హయాంలో వినియోగించిన ట్యాంకర్ల గురించే ఇప్పుడు మాట్లాడుతూ, మమ్మల్ని నిందించడం ఏమిటి? మా హయాంలో కేజీ నెయ్యి ధర రూ. 326 అయితే అవినీతి అన్న మీరు, చంద్రబాబు హయాంలోని రూ. 276, రూ. 295 ధరల గురించి ఏం సమాధానం చెబుతారు?తిరుమల క్షేత్రం డైవర్షన్ పాలిటిక్స్ చేసే వేదిక కాదు. ప్రజల విశ్వాసం పవిత్రమైనది, అది చంద్రబాబుకు రాజకీయ కవచం కాదు" అంబటి రాంబాబు తన ట్వీట్ లో పేర్కొన్నారు.ధ్వజరోహణ కార్యక్రమంలో పాల్గొని ఆలయ శిఖరంపై కాషాయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా 'జై శ్రీరామ్' నినాదంతో ప్రసంగాన్ని ప్రారంభించిన ప్రధాని మోదీ మాట్లాడుతూ.. భారతీయ సాంస్కృతిక చైతన్యానికి అయోధ్య సాక్షిగా నిలిచిందన్నారు. రామాలయ నిర్మాణ యజ్ఞానికి ఇవాళ పూర్ణాహుతి జరిగిందని అభివర్ణించారు. ధర్మధ్వజం కేవలం జెండా కాదు.. భారతీయ సంస్కృతి పునర్వికాసానికి చిహ్నమని అన్నారు.

రాముడు కులం చూడడు..

సంకల్పం, సఫలతకు ఈ ధ్వజం చిహ్నమని తెలిపారు. ధర్మధ్వజం శ్రీరాముడి సిద్ధాంతాలను ప్రపంచానికి చాటుతోందని పేర్కొన్నారు. కర్మ, కర్తవ్యాల ప్రాముఖ్యాన్ని ధర్మధ్వజం చెబుతోందని అన్నారు. నిరుపేదలు, దుఃఖితులు లేని సమాజాన్ని తాము ఆకాంక్షిస్తున్నామని కామెంట్ చేశారు. ధర్మధ్వజాన్ని దూరం నుంచి చూసినా రాముడిని చూసినంత పుణ్యం లభిస్తుందని అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కోట్లాది మంది రామ భక్తుల కల ఇవాళ సాకారమైందని తెలిపారు. రామ మందిర నిర్మాణానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ నమస్కరిస్తున్నానని అన్నారు. ఒక వ్యక్తి పురుషోత్తముడిగా ఎలా ఎదిగాడో అయోధ్య చెబుతోందని.. రాముడు కులం చూడడని, భక్తి మాత్రమే చూస్తాడని తెలిపారు.

# మహిళలకు రూ.60 వేలు ఇచ్చి సారె పెట్టాల్సిందే

సిద్దిపేట నియోజకవర్గ స్వయం సహాయక సంఘాలకు వడ్డీలేని రుణాల పంపిణీ కార్యక్రమంలో మాజీ మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీష్ మాట్లాడుతూ.. సిద్దిపేట జిల్లాలో మూడు లక్షల 83 వేల మంది మహిళలు ఉంటే లక్ష 99 వేల మందికి మాత్రమే చీరలు ఇస్తున్నారన్నారు.ఒక్క ఏడాదికి మాత్రమే చీర ఇచ్చి సారె పెట్టిన అని అంటున్నారని.. కానీ మహాలక్ష్మి పథకం ద్వారా ఇవ్వాల్సిన రూ.60 వేలు ఇచ్చి సారె పెట్టాలని డిమాండ్ చేశారు. పట్టణ ప్రాంతాల్లో చీరలు లేవు, వడ్డీలేని రుణాలు లేవని వ్యాఖ్యలు చేశారు. మహిళా సంఘాలు రూ.25 వేల కోట్ల రుణాలు తీసుకుంటే రూ.5 వేల కోట్లకు మాత్రమే వడ్డీలేని రుణం వస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 20 పైసలు ఇస్తూ 80 పైసలు ఎగబడుతోందని.. మొత్తం డబ్బులకు వడ్డీలేని రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.స్త్రీ నిధికి కూడా వడ్డీలేని రుణాలు ఇవ్వాలన్నారు. ప్రభుత్వం జిల్లాలోని మహిళ సంఘాలకు ఒక్క ఆర్టీసీ బస్సులు ఇవ్వలేదని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి మెగావాట్ల సోలార్ పవర్ ఇస్తామని నేటికి ఒక్క మెగావాట్ పవర్ ఎక్కడా కూడా పెట్టలేదని విమర్శించారు. కేసీఆర్ పండుగ పండగకి సంక్షేమ పథకాలు ఇస్తే రేవంత్ రెడ్డి ఓట్ల ఓట్లకు సంకేమ పథకాలు ఇస్తున్నారంటూ మాజీ మంత్రి హరీష్ రావు దుయ్యబట్టారు.ఆశ పెట్టడం.. ఆయాస పెట్టడం.. మభ్య పెట్టడం.. మోసం చేయడం సీఎం రేవంత్ రెడ్డికి అలవాటుగా మారిందని మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు మండిపడ్డారు.సిద్దిపేట జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సిద్దిపేట నియోజక వర్గ స్వయం సహాయక సంఘాలకు వడ్డీలేని రుణాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే హరీష్ రావు మాట్లాడుతూ... మాజీ సీఎం కేసీఆర్ పండుగ పండగకి సంక్షేమ పథకాలు ఇస్తే నేటి సీఎం రేవంత్ రెడ్డి ఓట్ల ఓట్లకు సంకేమ పథకాలు ఇస్తున్నారని ఎద్దేవా చేశారు. మాజీ సీఎం కేసీఆర్ ప్రతి బతుకమ్మకి 18ఏండ్లు నిండిన మహిళలందరికీ కోటి 30 వేల మహిళలకు చీరలు అందించినట్లు గుర్తు చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎస్ హెచ్ జీ గ్రూప్ లో ఉన్న సుమారు 46 లక్షల మందికి మాత్రమే చీరలు ఇస్తున్నారని అన్నారు. సిద్దిపేట జిల్లాలో మూడు లక్షల 83 వేల మంది మహిళలు ఉంటే లక్ష 99 వేల మందికి మాత్రమే చీరలు ఇవ్వడం సమంజసం కాదన్నారు.ఒక్క చీర ఇచ్చాను ఈగ సర్పంచ్ ఎన్నికల్లో ఆడోళ్ళంత ఓట్లు గుద్దుంద్రి అని రేవంత్ రెడ్డి అంటున్నాడని ఎద్దేవా చేశారు. రెండు చీరలు ఇస్తామని ఒకటే ఇచ్చిన నీకు మహిళలు ఎందుకు ఓటేయ్యాలని సూటిగా ప్రశ్నించారు. పట్టణం లో ఎన్నికలు లేవు కాబట్టి చీరలు లేవు వడ్డీ లేని రుణాలు లేవు అన్నారు. మహిళా సంఘాలు రుణాలు మొత్తం డబ్బులకు వడ్డీ లేని రుణాలు అమలు చేయాలన్నారు. స్త్రీ నిధికి కూడా వడ్డీలేని రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మహాలక్ష్మీ పథకం ద్వారా మహిళలకు ఇస్తానన్న రూ.2500 ఎప్పుడు ఇస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ విషయాన్ని మీ పక్షాన అసెంబ్లీ లో ప్రస్తావిస్తానని చెప్పారు. సిద్దిపేట జిల్లాలోని మహిళా సంఘాలకు ఒక్క ఆర్టీసీ బస్సులు ఇవ్వక పోవడం దారుణమన్నారు. మహిళా సంఘాలకు వెయ్యి మెగా వాట్ల సోలార్ పవర్ ఇస్తామని హామీ నిచ్చిన కాంగ్రెస్ నేతలు రెండు ఏండ్లు లో ఒక్క మెగా వాట్ పవర్ ప్లాంట్ కూడా ఏర్పాటు చేయలేదన్నారు.

## నందిగామ మండలం పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ గారికి ఆహ్వానం

పలికిన సిడితండా మాజీ సర్పంచ్ జటావత్ రాజునాయక్ గురు స్వామిలి

రంగారెడ్డి జిల్లా షాద్ నగర్






**నియోజకవర్గం నవంబర్ 25 (అఖండ భూమి న్యూస్):** నందిగామ మండలం సిడి తాండ గ్రామపంచాయతీ పరిధిలో ఈ నెల 26 వ తేదీ బుధవారం సాయంత్రం సిడితండా మాజీ సర్పంచ్ జటావత్ రాజునాయక్ 18 వ సారి మాల ధరించిన శుభ సందర్భంగా ఆయన స్వగృహం పరిసరాల్లో నిర్వహిస్తున్న మహా పడిపూజకు రమ్మని నందిగామ మండలం పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ గారికి మంగళవారం ఉదయం ఆహ్వాన పత్రం అందజేశారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ గారిని కలిసిన స్వాములు జటావత్ లక్ష్మణ్ నాయక్, గురూ స్వామి రాజు నాయక్ గురు స్వామి గోవింద్ స్వామీ , శ్రీను నాయక్ బిచ్య స్వామి రాజు నాయక్ స్వామి లచ్చిరాం స్వామి అఖిల్ స్వామి తదితరులు స్వాములు పాల్గొన్నారు

## చింతకుంట పల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు మల్లేశ్

ఆడపడుచులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం



**రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం నవంబర్ 25 (అఖండ భూమి న్యూస్):** కేశంపేట ఆడపడుచులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు ఉంటుందని మండల పరిధిలోని చింతకుంట పల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు మల్లేశ్ అన్నారు. మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పంపిణీ చేస్తున్న ఇందిరమ్మ చీరలను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మల్లేశ్ మాట్లాడుతూ మహిళల ఆత్మగౌరవానికి ప్రతీకగా ఇందిరమ్మ చీరలు పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. మహిళల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎనలేని ప్రధాన్యత ఇస్తుందని తెలిపారు. రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ చీరలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వట్టేల రమేష్ యాదవ్,గ్రామ కార్యదర్శి మురళి,డోలా శంకర్, కుమ్మరి రాజు, బుక్ కిపర్ పద్మ గ్రామస్తులు మహిళలు పాల్గొన్నారు..

## ఫారెస్ట్ భూముల్లో ఇసుక రవాణాకి రహదారి నిర్మాణం...!

– పోడు రైతులకు ఒక న్యాయం... బడా బాబులకు మరొక న్యాయమా...





**మణుగూరు, నవంబర్ 25 (అఖండ భూమి న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం చిన్న రావిగూడెం రిజర్వ్ ఫారెస్ట్ భూముల్లో ఇసుక రవాణాకి రహదారి నిర్మాణం.పోడు రైతులకు ఒక న్యాయం... బడా బాబులకు మరొక న్యాయమా!ఈ దమనకాండపై.. ఫారెస్ట్ అధికారులు స్పందన కరువు. ఎన్నో ఏళ్లుగా ఉన్న చెట్లని తొలగిస్తే చర్యలు శూన్యం,అడవిని కాపాడాల్సినోళ్లే.. అక్రమార్కులకు అమ్ముడుపోయారా..?పేదోడు పొట్ట నింపుకోవడానికి పోడు వ్యవసాయం చేస్తే చట్టాలు గుర్తొస్తాయి..పంటలను ధ్వంసం చేస్తారు...అదే ఇసుక మాఫియా లారీల కోసం అడవి తల్లిని నరుకుతుంటే.. అటవీ శాఖ అధికారుల కళ్లు కనబడవా..? నోళ్లు పెగలవా..?మణుగూరు, చిన్నరావిగూడెంలో ఇసుక రాంపుల కోసం అటవీ భూముల్లో చెట్లు నరికి రోడ్లు వేస్తుంటే.. మీ రూల్స్ ఏమయ్యాయి?బడాబాబులకో న్యాయం.. బడుగు జీవులకో న్యాయమా? ఈ ద్వంద్వ వైఖరి నశించాలి!ఈ దమనకాండపై.. ఫారెస్ట్ అధికారులు స్పందన కరువు.ఎన్నో ఏళ్లుగా ఉన్న చెట్లని తొలగిస్తే చర్యలు శూన్యం అడవిని కాపాడాల్సినోళ్లే.. అక్రమార్కులకు అమ్ముడుపోయారా..?అదే ఇసుక మాఫియా లారీల కోసం అడవి తల్లిని నరుకుతుంటే.. అటవీ శాఖ అధికారుల కళ్లు కనపడవా?నోళ్ళు పెకలవా? బడాబాబులకు ఒక న్యాయం... బడుగు జీవులకు ఒక న్యాయమా అని ప్రజలు ఫారెస్ట్ అధికారులను నాలాదీస్తున్నారు.

## తోట దేవి ప్రసన్నకు శుభాకాంక్షలు తెలిపిన మార్కెట్ వినోద్



**భద్రాచలం, నవంబర్ 25 (అఖండ భూమి న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ,కాంగ్రెస్ కమిటీ జిల్లా కాంగ్రెస్ నూతన అధ్యక్షురాలిగా తోట దేవి ప్రసన్న ఎన్నికైన సందర్భంగా భద్రాచలం కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు మార్కెట్ వినోద్ శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం కొత్తగూడెంలోని దేవి ప్రసన్న నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా వినోద్ మాట్లాడుతూ... పార్టీ ఆశయాల కోసం నిజాయిగా నిరంతరం ఒక సైనికురాలిగా కష్టపడిన ఒక మహిళను పార్టీ గుర్తించి ఎంతో ప్రతిష్ట గల జిల్లా బాధ్యతలు అందించడం అభినందనీయమన్నారు. ఆయన వెంట యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## గొర్రెల కాపరి సుధాకర్ కుటుంబాన్ని పరామర్శించి 20,000 ఆర్థిక సాయం అందజేసిన రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి...



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 25 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి పట్టణంలోని దేవునిపల్లి చెందిన గొర్రెల కాపరి సుధాకర్ ఇటీవల మరణించగా 20,వేల రూపాయలు వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి మంగళవారం ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. బాధ్యత కుటుంబానికి చదువుకోడానికి పిల్లలకు నా వంతు సహాయ సహకారాలు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో,మాజీ మున్సిపల్ చైర్మన్,మామిళ్ళ అంజయ్య,నిమ్మ విజయ్ రెడ్డి, వీరన్న పటేల్,తాజా మాజీ కౌన్సిలర్లు, ఊర్దొండ రవి, చాట్ల వంశీ, పంపరి శ్రీనివాస్,రావు,గడ్డమీది మహేష్, మామిల్ల రమేష్,రంగ రమేష్, నవీన్, రవి పటేల్,యూత్ నాయకులు,ఆబిద్,ఇమ్రాన్,బల్ల శ్రీనివాస్, కిరణ్, నర్సుల మహేష్, మున్నా, శశి, శ్రీకాంత్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## అన్నారం ఇసుక ర్యాంపు వద్ద తీవ్ర ఉద్రిక్తత



**మణుగూరు, నవంబర్ 25 (అఖండ భూమి న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం అన్నారం ఇసుక ర్యాంపుల నిర్వహణ అంశంలో రెండు సొసైటీల మధ్య తీవ్ర వివాదం చోటు చేసుకుంది.అన్నారం ఇసుక ర్యాంపును గ్రామ సభ్యులు తాత్కాలికంగా నిలుపుదల చేశారు. గత మూడు సంవత్సరాలుగా తామే ర్యాంపు పనులు నిర్వహిస్తున్నామని ఒక వర్గం చెబుతుండగా,తమకు కూడా ఉపాధి కల్పించాలంటూ మరో సొసైటీ సభ్యులు ఆందోళనకు దిగారు వివాదం పరిష్కారం అయ్యే వరకు లారీలకు రాకపోకలకు అనుమతి ఇవ్వరాదని స్పష్టంచేశారు.ర్యాంపు రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేపట్టడంతో అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది. సమాచారం అందుకున్న స్థానిక అధికారులు సంఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితిని అదుపులోకి తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నారు. ఈ వాగ్వాదం లారీ డ్రైవర్లు అనేక ఇబ్బందులు పడవలసి వస్తుందని వాపోయారు.

# జిల్లాలో పూర్వ ప్రాథమిక విద్య బలోపేతానికి కృషి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 25 (అఖండ భూమి న్యూస్):** జిల్లాలో పూర్వ ప్రాథమిక విద్య బలోపేతానికి కృషి చేస్తున్నట్టు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. కామారెడ్డి జిల్లా స్థాయి పూర్వ ప్రాథమిక బోధకుల ఐదు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని ఆయన జిల్లా కేంద్రంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 70 ప్రాథమిక పాఠశాలలో ఈ సంవత్సరం పూర్వ ప్రాథమిక విద్యను అధికారికంగా ప్రారంభించడం జరిగింది. ఈ పాఠశాలల్లో బోధకులు, ఆయాలను కూడా నియమించామని తెలియజేశారు. నూతనంగా ఏర్పాటు చేయబడిన పూర్వ ప్రాథమిక పాఠశాలల అభివృద్ధి కోసం వాటిలో ఫర్నిచర్ క్రీడా పరికరాలు సరఫరా చేయనున్నట్లు తెలిపారు. అన్ని పాఠశాలలలో విద్యార్థులను ఆకర్షణీయంగా నిలిచే విధంగా రంగు రంగులతో గదులను పెయింటింగ్ వేయించడం జరుగుతుందని, నూతనంగా ఎంపికైన బోధకులు పూర్తిస్థాయి ఆసక్తితో విద్యార్థులను ఆటపాటలతో ఆడిస్తూ నాణ్యమైన పూర్వ ప్రాథమిక విద్యను అందించాలని కోరారు తరగతి గదిలో విద్యార్థులను ఆకట్టుకునే విధంగా జాయ్ ఫుల్ లర్నింగ్ క్లాస్ రూమ్ వాతావరణం ఉండాలని సూచించారు. వచ్చే విద్యా సంవత్సరం వరకు ఈ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచే విధంగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాజు అకాడమీ అధికారి వేణుగోపాల్ , కమ్యూనిటీ మొబిలైజేషన్ అధికారి నాగవేందర్, రిసోర్స్ పర్సన్స్ నర్సింగ్ రావు,హరి ప్రసాద్, లింబాద్రి నవీన్ , ప్రశాంత్,భవాని పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీలు వైద్య ఆరోగ్య శాఖల సమన్వయంతో సేవల బలోపేతం

గోకవరం మండలం జి.కొత్తపల్లిని కేంద్రంగా చేసుకుని కన్వీర్జెన్సీ మీటింగ్







**గోకవరం, నవంబర్ 25 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా గోకవరం మండలం జి.కొత్తపల్లిలో వైద్యాధికారి డా. నిఖిత ఆధ్వర్యంలో కన్వీర్జెన్సీ మీటింగ్ ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి ఐసీడీఎస్ సిబ్బంది, వైద్య ఆరోగ్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది, ఆశా కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. సమావేశంలో మాట్లాడుతూ డా. నిఖిత అన్నారు. అంగన్వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు, ఆశా కార్మికులు కలసి ముందుకు సాగినప్పుడే గ్రామీణ ఆరోగ్య రంగం మెరుగుపడుతుందని పేర్కొన్నారు. ప్రతి నెల జరిగే విహెచ్ఎండీ కార్యక్రమాలలో స్థానిక ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని సూచించారు.

### గర్భిణుల నమోదు పూర్తి ఫాలోఅప్ తప్పనిసరి

ఫీల్డ్‌లో గర్భిణులను నమోదు చేసిన వెంటనే సంబంధిత రిజిస్టర్లు పూరించి, నిరంతర పర్యవేక్షణ చేయాలని ఆమె ఆదేశించారు. గర్భిణులు, బాలింతలు, శిశువులకు కావలసిన వ్యాధినిరోధక టీకాలు అందించే సమయంలో ముందస్తుగా సమాచారం ఇవ్వడం, ఒక్క పిల్లవాడినీ మిస్ కాకుండా చూసుకోవడం అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు.

### పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం చేయాలి

డిసెంబర్ 21, 22, 23 తేదీల్లో జరగనున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని గ్రామం మొత్తం సహకారంతో విజయవంతం చేయాలని వైద్యాధికారి పిలుపునిచ్చారు.

### తీవ్ర పౌష్టికాహార లోపం ఉన్న పిల్లలపై ప్రత్యేక దృష్టి

తీవ్ర పోషకాహార లోపం ఉన్న పిల్లలకు అంగన్వాడీ కేంద్రాల్లో అనుబంధ ఆహారం అందించాలి. సెంటర్లను సందర్శించే వైద్యాధికారులు ఆహారలోపం గల పిల్లల ఆరోగ్య సమస్యలను గుర్తించి తగిన చికిత్స జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు.

### ఫోక్సో చట్టంపై అవగాహన

సచివాలయ సిబ్బంది పిల్లల భద్రత, బాలల దుర్వినియోగ నిరోధానికి సంబంధించిన ఫోక్సో చట్టం పై సమావేశంలో అవగాహన కల్పించారు.

అంగన్వాడీ కేంద్రాల్లో పరిశుభ్రత, పౌష్టికాహారం ప్రధానం ఐసీడీఎస్ సూపర్వైజర్ ఎల్. రాజని మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని, స్కూల్ పిల్లలు ప్రతిరోజూ పౌష్టికాహారం తీసుకుంటున్నారో లేదో కేంద్రాలు ప్రత్యేకంగా పర్యవేక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డా. నిఖిత, హెచ్.ఎస్.బి. రాజేశ్వరి, ఎం.పి.హెచ్.ఎ. పవన్, ఏఎన్ఎంలు, అంగన్వాడీ టీచర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్ ఆర్ కాలనీలో పచ్చదనం విస్తరణకు శ్రీకారం



గ్రీన్ అండ్ క్లీన్ కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

**గోకవరం, నవంబర్ 25 (అఖండ భూమి న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం కృష్ణునిపాలెం గ్రామపంచాయతీ పరిధిలోని ఆర్ అండ్ ఆర్ కాలనీ ప్రవేశ ద్వారం వద్ద మంగళవారం "సుందరీకరణ %-% గ్రీన్ అండ్ క్లీన్ కార్యక్రమం" గొప్ప ఉత్సాహంతో నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ మొక్కలు నాటి కాలనీ పచ్చదన కార్యక్రమానికి ప్రారంభం పలికారు. మొక్కలు నాటిన అనంతరం ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ ప్రకృతి పరిరక్షణ, పర్యావరణ సంరక్షణ ప్రతి పౌరుడు భాద్యతగా భావించాలి అన్నారు. భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణం అందించాలంటే ప్రతి ఇంటి వద్ద, ప్రతి వీధిలో పచ్చదనం పెంచడం తప్పనిసరి అని పిలుపునిచ్చారు. పచ్చదన విస్తరణతో కాలనీ అందంగా మారడమే కాకుండా వాతావరణ కాలుష్యం తగ్గుతుందని, ప్రజల ఆరోగ్యంపై సానుకూల ప్రభావం పడుతుందని ఆయన గుర్తుచేశారు. అంతేకాక, నాటిన మొక్కలను కేవలం కార్యక్రమంగా కాకుండా బాధ్యతగా చూసి పెంచుకోవాలని కాలనీ ప్రజలను ఎమ్మెల్యే కోరారు. "మొక్కలు నాటడం కంటే సంరక్షించడం ముఖ్యం" అని సూచించారు. కార్యక్రమం సందర్భంగా కాలనీ ప్రాంగణం శుభ్రపరిచే కార్యక్రమం, రోడ్ల పక్కన ఉన్న ప్రదేశాలను శుభ్రపరచడం, పచ్చదనం కల్పించే దిశగా అనేక నిర్ణయాలు తీసుకున్నారు. స్థానిక ప్రజలు, యువజన సంఘాలు, మహిళా సంఘాలు కూడా కార్యక్రమంలో పాల్గొని పచ్చదనం పట్ల తమ కట్టుబాటును తెలియజేశారు. ఈ గ్రీన్ అండ్ క్లీన్ సుందరీకరణ కార్యక్రమంలో కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, యువత, కాలనీ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అవిరమిన ప్రజా సేవ గర్భిణీలు, రోగులకు ఆహారపుష్టి

ప్రతి మంగళవారం నిరంతరంగా పాలు, రొట్టెలు, పండ్లు పంపిణీ చేస్తూ మానవత్వానికి ముద్రవేస్తున్న కంబాల శ్రీనివాసరావు





**గోకవరం, నవంబర్ 25 (అఖండ భూమి న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం లో సేవే పరమో ధర్మం అనే భావనను సమాజంలో నిలబెట్టి ప్రజల మన్ననలు పొందుతున్న విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు చేపట్టిన సేవా కార్యక్రమాలు గోకవరం ప్రాంతంలో ఆదర్శంగా నిలుస్తున్నాయి. ముఖ్యంగా గోకవరం కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో గర్భిణీలు మరియు చికిత్స కోసం వచ్చే రోగులకు ప్రతీ మంగళవారం పాలు, రొట్టెలు, పండ్లు పంపిణీ చేయడం ఆయన ప్రజా సేవలో కీలక భాగంగా మారింది. గత రెండు సంవత్సరాలుగా ఎటువంటి అంతరాయం లేకుండా కొనసాగుతున్న ఈ సేవాప్రవర్తన ఈ మంగళవారం కూడా యథావిధిగా నిర్వహించబడింది. రామసేన సిబ్బందితో కలిసి కంబాల శ్రీనివాసరావు గర్భిణీలకు, రోగులకు స్వయంగా వెళ్లి పాలు, రొట్టెలు, పండ్లు అందజేశారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులు అపార సంతోషం వ్యక్తం చేశారు. సేవా కార్యక్రమం సందర్భంగా మాట్లాడుతూ కంబాల శ్రీనివాసరావు అన్నారు%-- సమాజంలో ప్రతి ఒక్కరు సుఖంగా ఉండాలనే కోరికతో ఈ సేవ కార్యక్రమాన్ని ప్రారంభించానని, "నా వద్దకు కష్టాలు చెప్పుకుంటూ వచ్చే ప్రతి ఒక్కరికి లేదు అనే మాట లేకుండా సహాయం చేస్తున్నాను. సహాయం అవసరమున్నంతకాలం ఈ సేవా కార్యక్రమాలు కొనసాగుతూనే ఉంటాయి" అని తెలిపారు. అవసరంలో ఉన్న వారికి అండగా నిలవడం, అలాగే గర్భిణీలు ఆరోగ్యంగా ఉండటం, రోగులు త్వరగా కోలుకోవడంలో భాగస్వామ్యం కావడం తన భాగ్యమని అన్నారు. ఈ ప్రత్యేక సేవ కార్యక్రమంలో రామసేన సిబ్బంది వీరబాబు, బాబీ తదితరులు పాల్గొన్నారు.

## గుడాల వారి వివాహ వేడుకలో పాల్గొన్న డాక్టర్ చల్లా



**ఆలమూరు, నవంబర్ 25(అఖండ భూమి న్యూస్):** ఆలమూరులో మంగళవారం జరిగిన గుడాల నాగవెంకట్రావు పార్వతి దంపతుల తృతీయ కుమార్తె మణి కుమారి కళ్యాణ వేడుకలో పాల్గొన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కాపు సంఘం అధ్యక్షులు,ప్రముఖ వ్యాపారవేత్త, జాతీయ సేవా పురస్కార్ అవార్డు గ్రహీత డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి వాసంశెట్టి దుర్గాభవానిసాయిబాబు,రామానుజుల శేషగిరిరావు, జొన్నాడ గ్రామ సర్పంచ్ కట్ట శ్రీనివాసు,వెత్సా నానాజీ,ఎరుకొండ గణేష్,నార్గని వీరబాబు,నార్గని సెంథిల్ కుమార్, చల్లా ఫాలోవర్స్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల ప్రారంభోత్సవం





**బాపట్ల జిల్లా క్రైమ్ బ్యూరో బడుగు కృష్ణ నవంబర్ 25 (అఖండ భూమి న్యూస్):** బాపట్ల మండలంలోని నరసాయపాలెం గ్రామంలో 1.10 కోట్ల రూపాయిలతో వ్యయంతో నూతనంగా నిర్మించిన అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల నూతన భవనాన్ని బాపట్ల ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్ తో కలిసి బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు ప్రారంభించారు కార్యక్రమంలో బాపట్ల ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్ బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు ఆర్.డి.ఓ గ్లోరియా తాసిల్దార్ సలీమా బాపట్ల నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ చందోలు తెలుగుదేశం పార్టీ యువ నాయకులు నిజం బాపట్ల మండలం పార్టీ అధ్యక్షుడు ముక్కామల సాంబశివరావు పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ సర్వదేవత పరంజ్యోతి ఆలయ 24 వ వార్షికోత్సవం...

వేలాదిగా తరలివచ్చిన భక్తులు..

2800 వందల మందికి అన్న ప్రసాద వితరణ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 25 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కల్కినగర్ లో గల శ్రీ సర్వదేవత పరంజ్యోతి భగవతి ఆలయ 24 వ వార్షికోత్సవాన్ని మంగళవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వార్షికోత్సవంలో భాగంగా ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలతో పాటుగా నిజామాబాద్,కామారెడ్డి మెదక్ జిల్లాల నుండి భక్తులు వేల సంఖ్యలో పాల్గొన్నారు. వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన భక్తులు మాలవిరమణ చేసి శ్రీ సర్వదేవత పరంజ్యోతి భగవతిని దర్శించుకోవడం జరిగింది.ప్రతి సంవత్సరం వార్షికోత్సవాన్ని నిర్వహించడం జరుగుతుందని, ఆలయంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలే కాకుండా సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని అన్నారు.అమ్మ భగవానుల అందజేస్తున్న ఆధ్యాత్మిక జ్ఞానాన్ని ప్రజలకు అందజేయడం జరుగుతుందని ఆలయ సేవకులు పేర్కొనడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి అన్న ప్రసాద దాతగా ముందుకు వచ్చిన చిలువేరి



మారుతి శ్రీదేవి దంపతులను ప్రత్యేకంగా సన్మానించడం జరిగింది.ప్రజలు పరంజ్యోతికి వారి సమస్యలను విన్నవించుకుని అనుగ్రహాన్ని పొందడం జరిగింది.24 సంవత్సరాల నుండి ఎన్నో సామాజిక సేవలను నిర్వహించడంతోపాటుగా గడిచిన ఐదు సంవత్సరాల నుండి ప్రతి మంగళవారం అన్నప్రసాద వితరణ రెండు సంవత్సరాల నుండి పౌర్ణమి రోజున అన్నదాన కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. దీనికి ఎంతో మంది దాతలు ప్రత్యక్షంగా పరోక్షంగా ఆర్థిక సహకారాన్ని అందజేస్తున్నారని వారి కుటుంబాలకు శ్రీ సర్వదేవతా పరంజ్యోతి అనుగ్రహం ఉంటుందని వారి కుటుంబాల అభివృద్ధికి ప్రత్యేక



ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సమన్వయకర్త ఎర్రం చంద్రశేఖర్ ,చంద్రకళ, సేవకులు ఎర్రం విజయ్, కుమార్,డాక్టర్ బాలు,పాత స్వరూప,శ్రీనివాస్,దిగంబర్, పప్పుల రాజేంద్రప్రసాద్ శ్రావణి,ప్రసన్న,జ్యోతి,పబ్బ అనసూయ,పద్మ,సువర్ణ, తాటిపాముల సుధాకర్ వినోద్,వెంకటేశం,రామేశ్వర్ పల్లి శ్రీనివాస్,శ్రీదేవి భక్తులు పాల్గొన్నారు.

# స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందించడమే రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం..!



మహిళా సంఘాలకు ఇందిరమ్మ చీరల పంపిణీ...

రాష్ట్ర పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ప్రభుత్వ సలహాదారుడు మహమ్మద్ అలీ షబ్బీర్..

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 25 (అఖండ భూమి న్యూస్):** స్వయం సహాయక మహిళ సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందించడమే లక్ష్యంగా రాష్ట్ర కాంగ్రెస్ రేవంత్ రెడ్డి సర్కారు లక్ష్యంగా పనిచేస్తుందని టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు మహమ్మద్ అలీ షబ్బీర్%శ్రీ% లు అన్నారు. మంగళవారం కామారెడ్డి నియోజకవర్గ పరిధిలోని బిక్కనూరు మండల కేంద్రంలోని ఎస్సీ గార్డెన్లో డ్వాక్రా మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో భాగంగా మహిళలకు చీరలు అందించి మాట్లాడారు. గత ప్రభుత్వాలు ఇచ్చిన హామీలు నిలబెట్టుకోక మహిళా సంఘాలను, మహిళల అభ్యున్నతిని, అభివృద్ధిని అడ్డుకున్నాయని అన్నారు. గత ప్రభుత్వాలు హామీలను నెరవేర్చలేక తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని అప్పుల ఊబిలో ఉంటుందని అన్నారు. ప్రభుత్వ పథకాల పేరుతో దాచుకొని దోచుకున్నారని దుయ్యబట్టారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనకు తెలంగాణ ప్రజలు చమర గీతం పాడి రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటుకు సహకరించిన వారికి ధన్యవాదాలు తెలిపారు. ప్రతి ఒక్క మహిళ కోటేశ్వరులను చేయడమే రేవంత్ రెడ్డి సర్కార్ సంకల్పంతో పనిచేస్తుందని అన్నారు. మహిళలకు అన్ని రంగాల్లో ముందుంచి వారి అభ్యున్నతికి మరింత తోడ్పాటు అందించడానికి గ్రామీణ



ప్రాంత మహిళ సంఘాల నుండి పట్టణ, నగర మహిళా సంఘాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి కొత్త సంఘాలను సైతం ఏర్పాటు చేసి వారి ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తుందని అన్నారు. మహిళా సంఘాలను బలోపేతం చేయడానికి కొత్త పథకాలు తీసుకువచ్చి వారిని మగవారితో సమానంగా అన్ని రంగాల్లో రాణించడానికి కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని గుర్తు చేశారు. రాష్ట్రంలో ప్రతి ప్రభుత్వ పథకాలలో మహిళల పేరుతోనే పథకాలు వారికి అమలు చేసే విధంగా చర్యలు చేపట్టిందని అన్నారు. గత ప్రభుత్వం లో నాణ్యతలేని చీరలను పంపిణీ చేసి వ్యవసాయ క్షేత్రాలలో ప్రహరీలకు మాత్రమే పనిచేశాయని, ప్రస్తుతం మహిళా సంఘాల దృష్టిలో ఉంచుకొని నాణ్యమైన చీరలను అందిస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల పేరిట గత 15 సంవత్సరాలలో కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదని ప్రస్తుతం ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందించే విధంగా చర్యలు చేపట్టి అందరికీ న్యాయం చేసిందని గుర్తు చేశారు. ఉన్నవారితో సమానంగా ప్రతి పేదవాడికి సన్న బియ్యం అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టి దేశంలోనే తెలంగాణ రాష్ట్రం ముందుగా నిలిచిందని గుర్తు చేశారు. కొన్ని పార్టీలు పనికట్టుకొని ప్రభుత్వంపై బురద జల్లాలని చూస్తుందని అన్నారు. రాష్ట్రంలో గత ఇందిరమ్మ కాలంలో నిర్మించిన ఇల్లు మంజూరు తప్ప న్యాయమైన నిరుపేదలకు అందించే ఇళ్లను మంజూరు చేయకుండా డబుల్ బెడ్ రూమ్ ల పేరుతో గత ప్రభుత్వాలు నాటకాలు ఆడి ప్రజలను నిండుగా ముంచాయని గుర్తు ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం చేపట్టి అందరికీ ఇల్లు ఇవ్వాలనే ఉద్దేశంతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం లబ్ధిదారులకు అందించి వారికి గూడు అందించే విధంగా రాష్ట్ర





ప్రభుత్వం చర్యలు చేపట్టిందని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలని వారు పిలుపునిచ్చారు. ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలు అయినప్పటికీ ఎన్నో పథకాలను తీసుకువచ్చిందని అన్నారు. మరో మూడు సంవత్సరాలలో తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి దిశగా చేయడానికి మహిళా సంఘాలతో పాటు తెలంగాణ ప్రజలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంతరెడ్డి, పీసీసీ ప్రధాన కార్యదర్శి ఇంద్రకరణ్ రెడ్డి, ఎంపీడీవో, ఎమ్మార్వో మహిళా సంఘాల సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మైనింగ్ మాఫియాలు రెచ్చిపోతున్నాయా?

ఆదివాసీ నాయకుడిపై దాడి తీవ్ర ఖండన

అందోళనలను అణగదొక్కడానికి కుట్రల పన్నాగం అల్లూరి సీతారామరాజు అల్లూరి జిల్లా అధ్యక్షుడు తీగల బాబురావు

**రంపచోడవరం నియోజకవర్గం, నవంబర్ 25 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా ఆదివాసీ సంక్షేమానికి అంకితభావంతో పనిచేస్తూ, మైనింగ్ మాఫియాల అక్రమాలకు ఎదురొడ్డి పోరాడుతున్న ఆదివాసీ సంక్షేమ పరిషత్ (ఎ.ఎస్.పి.) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీనుపై జరిగిన దాడి జిల్లాలో ఆగ్రహావేశాలకు దారితీసింది. తమ స్వభూమి రక్షణ కోసం పోరాడుతున్న నాయకుడిపై చేయి చేసుకోవడం నేరమేకాక, ఆదివాసీలను పరస్పరంగా ఢీకొట్టించే నాటి కుట్రలే తిరిగి తలెత్తుతున్న సంకేతమన్నారు అల్లూరి సీతారామరాజు జిల్లా అధ్యక్షుడు తీగల బాబురావు. రంపచోడవరం మండలం నర్సాపురం ప్రాంతంలో మైనింగ్ మాఫియాపై కుంజా శ్రీను నిరంతరం పోరాటం చేస్తూ, ఆదివాసీ చట్టాలు పగడ్బందీగా అమలు కావాలని విజ్ఞప్తులు, నిరసనలు చేస్తున్న విషయం తెలిసిందే. ఈ పరిస్థితుల్లోనే సాటి ఆదివాసులను రెచ్చగొట్టి దాడి చేయించడం చాలా ప్రమాదకర ధోరణి అని తీగల బాబురావు తెలిపారు. "అధికారులు %-% మైనింగ్ దందాగాళ్లు చేతిలో కలసి పనిచేస్తున్నారు" తీగల బాబురావు మాట్లాడుతూ అక్రమార్కులపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు, రాజకీయ నాయకుల ఒత్తిడికి లోనై కీలుబొమ్మల్లా ప్రవర్తిస్తున్నారు. అవినీతిలో మునిగిపోయి, గిరిజనేతర మైనింగ్ మాఫియాలతో చేతులు కలపడం ద్వారా న్యాయమైన పోరాటాన్ని అణచివేయడానికి కుట్రలు చేస్తున్నారు." ఆదివాసీ హక్కుల కోసం నిలబడే నాయకులు అడ్డుగా మారినప్పుడు వారిని అణగదొక్కడానికి సాటి ఆదివాసులను ఉపయోగించుకోవడం చాలా పెద్ద దుర్మార్గం అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు."దాడులతో ఉద్యమాన్ని ఆపలేదు పోరాటం మరింత ఉధృతం" దాడులు, బెదిరింపులు, కుట్రలతో ఆదివాసీ ఉద్యమాలను ఆపాలన్నది మైనింగ్ మాఫియాల భ్రమ మాత్రమేనని ఆయన స్పష్టం చేశారు. వారి గొయ్యి వారే త్రవ్వుకుంటున్నారు. న్యాయ పోరాటం ఆపం. కుంజా శ్రీను పై చేసిన దాడికి బాధ్యులైన వారిని చట్టపరంగా దొరికించకుండా వదిలే ప్రసక్తే లేదు" అని ఆయన హెచ్చరించారు. అధికారులకు స్పష్టం చేసిన హెచ్చరిక ఈ సంఘటనకు కారణమైన రంపచోడవరం తహసీల్దార్ మరియు ఏడీ మైనింగ్ అధికారులపై కఠిన చర్య తీసేవరకు పోరాటం కొనసాగుతుందని ఆయన స్పష్టం



చేశారు.

# ఎన్ఆర్ఐ లెక్కల వెంకటేశ్వరరావు సౌజన్యంతో

డి.ఎర్రవరం నుంచి జిల్లేడుపూడి వరకు జంగిల్ క్లియరెన్స్ పనులు ప్రారంభం



**నాతవరం నవంబర్ 25 (అఖండ భూమి న్యూస్):** నాతవరం మండలం డీ.ఎర్రవరం నుంచి జిల్లేడుపూడి వరకు రోడ్డుకు ఇరువైపులా పిచ్చిమొక్కలు, తుప్పలు పెరిగిపోయాయి. దీంతో వాహనదారులు తమ ప్రయాణాలకు తీవ్ర అవస్థలు పడేవారు. దీనిపై స్పందించిన ఎన్ఆర్ఐ లెక్కల వెంకటేశ్వరరావు స్పందించి సొంత నిధులతో జంగిల్ క్లియరెన్స్ పనులు చేయడానికి నిర్ణయించారు. ఈ మేరకు జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన వీరసూర్యచంద్ర, ఎస్ఐ వై. తారకేశ్వరరావు, ఎంపిడిఓ ఎంఎస్.శ్రీనివాస్, మండల టీడీపీ అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ ఈ జంగిల్ క్లియరెన్స్ పనులను ప్రారంభించారు. జేసీబీ సాయంతో రోడ్డుకు ఇరువైపులా తుప్పలు, పిచ్చిమొక్కలను తొలగించారు. దీంతో వాహనదారులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ సూర్యచంద్ర మాట్లాడుతూ ఈ రహదారిలో చాలా కాలంగా జంగిల్ క్లియరెన్స్ చేపట్టకపోవడంతో వాహనదారులు ఇటుగా ప్రయాణాలకు అనేక అవస్థలు పడేవారన్నారు. దీనిపై ఎన్ఆర్ఐ లెక్కల వెంకటేశ్వరరావు దృష్టికి రావడంతో ఆయన స్పందించి సొంత నిధులతో జేసీబీ సాయంతో ఈ పనులను చేపట్టడం జరిగిందని వివరించారు. ఈ సందర్భంగా ఎన్ఆర్ ఐ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో తాండవ డిసి మెంబర్ నల్లబెల్లి పుల్లయ్యనాయుడు, పంచాయతీ సెక్రటరీ లోవరాజు, ఎస్ఆర్ఐ టీమ్ సభ్యులు రాజేష్, నానిబాబు, జిల్లేడుపూడి సర్పంచ్ లాలం రమణ, వీఆర్వో మాణిక్యాలరావు తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో గ్రామీణ రహదారులకు మహర్దశ...... ఎమ్మెల్యే జ్యోతు నెహ్రూ

గండేపల్లి మండలంలో 2 కోట్ల 20 లక్షలు తో గండేపల్లి మండలం బిటి రోడ్లకు శంకుస్థాపన



**కాకినాడ జిల్లా గండేపల్లి నవంబర్ 25 (అఖండ భూమి న్యూస్):** కూటమి ప్రభుత్వంలో గ్రామీణ రహదారులకు మహర్దశ పట్టిందని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. మంగళవారం గండేపల్లి మండలంలోని సింగరం పాలెం నుండి కనుపూరు వరకు కోటి 20 లక్షలతో బీటి రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. మురారి నుండి కలవచర్ల వెళ్లే బీటీ రోడ్డు కోటి రూపాయలతో పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ సింగరం పాలెం కనుపూరు, మురారి కలవచర్ల బీటీ రోడ్లు ఈరోజు శంకుస్థాపన నిర్వహించామని తొందరలోనే పనులు పూర్తి చేసి ప్రజలకు అంకితం చేయడం జరుగుతుందని గోకవరం నుండి తిరుమలాయపాలెం, కనుపూరు, సింగరంపాలెం, గండేపల్లి మీదుగా ఆర్టీసీ బస్సు ఏర్పాటు చేయాలని మహిళలు కోరడం జరిగిందని బస్సు కూడా తొందరలోనే ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, పోతుల మోహనరావు, కోర్పు సాయి తేజ, జాస్తి వసంత్, సుంకవిల్లి రాజు, అక్కిన సుదర్శన్ రావు, గోరిజాల వెంకన్న దొర, ఉండవల్లి బుల్లి రాజు, గద్దె అబ్బన్న, గల్లా రాము, గొల్లవిల్లి శ్రీదేవి, కాంట్రాక్టర్ ధర్మాజీరావు, ఆర్ అండ్ బి జె తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ హనుమద్ వ్రత మహోత్సవ కార్యక్రమం విజయవంతం చేయాలి

గుంతకల్ ఆర్డీవో శ్రీనివాసులు.



రాష్ట్రంలో 22 దేవాలయాలలో ఒకటిగా నిలిచిన కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామి వారి దేవస్థానం ఒకటి డిసెంబర్ 2 3 న జరిగే మహోత్సవంలో రెండవ తేదీ ఉదయం 9 గంటలకు గుంతకల్లు పట్టణంలోని హనుమాన్ సర్కిల్ నుండి కసాపురం గ్రామం ప్రధాన వీధి గుండా దేవస్థానమునకు తిరు ఉత్సవము జరుగును. హనుమద్ దీక్షపరులు, భక్తులు తిమ్మాపురం ఆంజనేయ స్వామి దేవస్థానం నుండి పాదయాత్రతో కసాపురం ఆంజనేయ స్వామి వారి ఇరుముడిని దీక్షపరులు సమర్పించడం జరుగుతుందని ఈ ఉత్సవంలో భాగంగా దేవస్థాన భజంత్రీలచే నాదస్వర వాయిద్యాలు, చెక్కభజనలు, డ్రమ్స్, కోలాటంలు మొదలగు సాంస్కృతిక కార్యక్రమాలు అధికారులు ఏర్పాటు చేయడమైనదని అలాగే మూడవ తేదీన ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు స్వామివారికి మహా మంగళహారతి మరియు ప్రత్యేక పూజలు జరుపబడునని సాయంత్రం ఐదున్నర గంటలకు ఒంటె వాహనంపై ప్రకారోత్సవం నిర్వహించడం జరుగుతుందని అనేక ప్రాంతాల నుండి ఇతర రాష్ట్రాల నుండి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా భద్రత కల్పించాలని త్రాగునీరు కల్పించాలని మరియు స్థానపు గాదులను ఏర్పాటు చేయాలని అధికారులకు ఆర్డిఓ మరియు ఈవో ఆదేశించారు ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాసులు గారు డిఎస్పి శ్రీనివాస్ ఆలయ కార్య నిర్వహణ అధికారి మేడిపల్లి విజయ రాజు గారు అనువంశిక ఆలయ ధర్మకర్త శ్రీమతి కే సుగుణమ్మ గారు మున్సిపల్ కమిషనర్ నహీం అహ్మద్ గారు సిఐ ప్రవీణ్ కుమార్ ఎస్ఐ వెంకటస్వామి ఆలయ అధికారులు వేద పండితులు అర్చకులు , వివిధ శాఖ అధికారులతో ఈ మహోత్సవం విజయవంతం చేయాలని %=ఞా% మరియు EO కోరారు...

# రాష్ట్రీయ గోకుల్ మిషన్ పశువుల ఉచిత వైద్య శిబిరం



**కర్లపాలెం నవంబర్ 25 (అఖండ భూమి న్యూస్):** కర్లపాలెం మండలంలోని యాజలి గ్రామంలో త్రిదేవాలయా ప్రాంగణం లో రాష్ట్రీయ గోకుల్ మిషన్ ఆధ్వర్యంలో పశువులకు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంను యాజలి సర్పంచ్ భాను ప్రసాద్ ప్రారంభించారు ఈ కార్యక్రమంలో అడిషనల్ డైరెక్టర్ టి వి సుధాకర్ జే డి లువేణు గోపాల్ ఈఓ డిఎల్ డిఏ వై సుధాకర్ ఏడి శ్రీనివాసరావు వైద్యులు కిరణ్ తిరుమల తేజ సాహిత్య అన్సారీ తదితరులు పాల్గొన్నారు

# జనసేన క్రియాశీలక కార్యకర్త కుటుంబానికి రూ. 5 లక్షలు ప్రమాద భీమా చెక్కు పంపిణీ.



**ఆలమూరు, నవంబర్ 25(అఖండ భూమి న్యూస్):** కొత్తపేట నియోజకవర్గ పరిధిలో ఆలమూరు మండలం చొప్పెల్ల గ్రామానికి చెందిన జనసేన పార్టీ క్రియాశీలక కార్యకర్త ఏవివి సత్యనారాయణ ఇటీవల ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయాడు.మృతుని కుటుంబ సభ్యులకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శాసనమండలి సభ్యులు కొణిదల నాగబాబు చేతుల మీదుగా ఐదు లక్షల ప్రమాద బీమా చెక్కును అందజేశారు. ఈ చెక్కు ఇవ్వడానికి సహకరించిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ వారికి. కొత్తపేట జనసేన పార్టీ ఇన్చార్జ్ బండారు శ్రీనివాస్ కి, ఆలమూరు మండలం అధ్యక్షులు సూరపు రెడ్డి సత్య కి. క్రియాశీలక సభ్యత్వ వాలంటీర్ తోరాటి సత్య కిషోర్ ( నాని )కి బాధితుడి కుటుంబ సభ్యులు ధన్యవాదములు తెలయజేసారు.

# మావోయిస్టులకు వ్యతిరేకంగా గరి మండలో గిరిజనులు ర్యాలీ

వారోత్సవాలు వద్దు అభివృద్ధే ముద్దు అంటూ నినాదాలు



**కొయ్యూరు అల్లూరి జిల్లా నవంబర్ 25 (అఖండ భూమి న్యూస్):** మావోయిస్టు వారోత్సవాలు వద్దు గిరిజన ప్రాంతం అభివృద్ధే ముద్దు అంటూ కొయ్యూరు మండలంలో అతి మారుమూల పంచాయతీ బూధ రాళ్ల పరిధిలో గల గరిమండ వారపు సంతలో భారీ ఎత్తున గిరిజనలు ర్యాలీ చేపట్టారు. మంగళవారం వారపు సంతకు వివిధ గ్రామాలు నుండి వచ్చే గిరిజనులందరూ ఐక్యమత్యంగా స్వచ్ఛందంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిజనులు మాట్లాడుతూ మావోయిస్టులారా ఎవరికోసం ఈ వారోత్సవాలు ఎందుకు నిర్మించాలి స్థూపాలు అంటూ మావోయిస్టులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్రభుత్వాలు గిరిజన ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి చేస్తుంటే గిరిజన ప్రాంత ప్రజలు అభివృద్ధికి నోచుకోకుండా మావోయిస్ట లు అడ్డుకోవడం సమన్యాసం కాదని తెలిపారు. తమ గ్రామాలు అభివృద్ధి చెందాలంటే వారోత్సవాలు వంటివి మావోయిస్టులు నిర్వహించకూడదని ముక్తకంఠంతో అన్నారు.

# కొనసాగుతున్న పుట్ట ఎల్లమ్మ ఉత్సవాలు





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 25 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా తాడువాయి మండలం కనకల్ గ్రామంలో మూడు రోజులుగా పుట్ట ఎల్లమ్మ ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి.కంకల్ గ్రామంలో నిర్మించిన పుట్ట ఎల్లమ్మ ఆలయం వద్ద మూడు రోజులు గా గణపతి పూజ, నవగ్రహాల పూజ, యంత్రస్థాపితము, యజ్ఞము అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో గౌడ సోదర, సోదరీమణులు సుక్క సాయ గౌడ్, సుక్క వెంక గౌడ్, గంగా గౌడ్, కాషా గౌడ్, మహేష్ గౌడ్, బాబా గౌడ్, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారని గౌడ కులస్తులు తెలిపారు.

# డిప్యూటీ ఎంపీడీవో గా వీర్రాజుకు పదోన్నతి



**ఆలమూరు, నవంబర్ 25(అఖండ భూమి న్యూస్):** ఆలమూరు మండలం సంధిపూడి గ్రేడ్ వన్ పంచాయతీ కార్యదర్శి గా పనిచేస్తున్న సన్ముఖి వీర్రాజుకు డిప్యూటీ ఎంపీడీవో గా పదోన్నతి వచ్చింది. ఆయనను డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాకు కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పంచాయతీరాజ్ శాఖలో తీసుకొస్తున్న సంస్కరణలలో అనేకమందికి పదోన్నతులు కల్పించిన విషయం తెలిసిందే. అందులో భాగంగానే మండలంలోని సచివాలయ ఉద్యోగులందరికీ సంబంధించి ఏర్పాటు చేస్తున్న డిప్యూటీ ఎంపీడీవో గా వీర్రాజుకు పదోన్నతి ఇచ్చారు. రాయవరం మండలం పందలపాక లో జేఏబీసీగా ఉద్యోగంలో చేరిన ఈయన ఆ తర్వాత రోజుల్లో ఆలమూరు మండలంలోని అధిక శాతం ఉద్యోగం చేపట్టారు. ఏళ్ల తరబడి గ్రేడ్ 3,,గ్రేడ్ 2,గ్రేడ్ 1 కార్యదర్శిగా పెద్దపళ్ల, చింతలూరు, సూర్యారావుపేట,పినపళ్ల, సంధిపూడి, గుమ్మిలేరు,మోదుకూరు, కలవచర్ల, ఆలమూరు గ్రామాల్లో ఆయన పనిచేశారు.అందుకునే పదవీ విరమణకు తక్కువ కాలం ఉన్నందున స్థానిక నాయకుల విజ్ఞప్తి మేరకు ఆయనను ఆలమూరు మండలానికే కేటాయించే విధంగా కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అంగీకారం తెలిపారు.వీర్రాజు ను ఆలమూరులోనే నియమించే అవకాశాలున్నాయి. పదోన్నతి పొందిన వీర్రాజును ఎంపీడీవో ఎ.రాజు, మండల టిడిపి అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు ఈదల సత్తిబాబు,సలాది నాగేశ్వరరావు, సంధిపూడి, పినపళ్ల సర్పంచులు తోట భవానీ వెంకటేశ్వరరావు, సంగిత సుభాష్,సహచర గ్రామ కార్యదర్శులు అభినందించారు.

## దేవస్థానం టోల్గేట్ వద్ద ముమ్మర వాహా తనిఖీలు చేపట్టిన సి.ఐ,జి వరప్రసాద రావు,




**శ్రీశైలం నవంబర్ 25 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైలం,నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ శరన్ ఐపీఎస్ ఆదేశాలు మేరకు ఆత్మకూరు డిఎస్పి రామాంజనేయనాయక్ సూచనలు మేరకు శ్రీశైల%శీ% మహా పుణ్యక్షేత్రం కు భారతదేశ నలుమూలల నుండి మరియు రెండు తెలుగు రాష్ట్రాల నుండి భక్తులు రావడం జరుగుతుంది కావున శ్రీశైలం ప్రారంభంలోగల శ్రీశైల దేవస్థానం టోల్గేట్ వద్ద శ్రీశైలంలోకి వచ్చే వాహనాలను తనిఖీ చేసేందుకు మరియు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు శ్రీశైలం %జ×% జి. ప్రసాదరావు పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది. శ్రీశైలం దేవస్థానం టోల్గేట్ వద్ద పోలీస్ సిబ్బందిమరియుశ్రీశైలం దేవస్థానం సెక్యూరిటీ సిబ్బంది 2 సెక్షన్లు గాఉండి మూడు షిఫ్టులో 24 గంటలు పనిచేస్తూ శ్రీశైల క్షేత్రంలోకి నిషేధిత వస్తువులు, అయిన మధ్యము, గుట్కాలు, మాంసం రాకుండా చూడడం మరియు ఇతర మతాలకి సంబంధించిన స్టిక్కర్లతో కలిగిన వాహనాలు దేవస్థానం లోపలికి ఎంటర్ కాకుండా పోలీస్ సిబ్బంది నిరంతరంపహారా పద్ధతిలో దేవస్థానం లోపలికి ఎటువంటి నిషేధితా? వస్తువులు రాకుండా చూసుకునేబాధ్యత మా పైన ఉన్నందున శ్రీశైలం టోల్గేట్ వద్ద మా సిబ్బందితో కలిసి ఈ తనకి లు నిర్వహించడం,జరుగుతుందని శ్రీశైలం సిఐ,జి ప్రసాదరావు, తెలిపారు,,,

## రైతన్న మీకోసం కార్యక్రమంలో పాల్గొన్న శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా




**బాపనంతపురం శ్రీశైలం నవంబర్ 25 (అఖండ భూమి న్యూస్):** ఆత్మకూర్ రైతన్న మీకోసం కార్యక్రమంలో భాగంగా నేడు ఆత్మకూరు మండలం బాపనంతాపురం గ్రామంలో పర్యటించిన శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి అన్నదాత సుఖీభవ పథకం లబ్ధిదారులైన రైతుల ఇళ్ల వద్దకు వెళ్లి ఎన్డీయే కూటమి ప్రభుత్వం చేస్తున్న మేలును వివరించిన ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి రైతులకు పంచసూత్రాల ద్వారా మేలు చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం. నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటల సాగు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వ మద్దతు పై రైతులకు అవగాహన. పకృతి వ్యవసాయం, ఉద్యాన పంటలతో రైతన్నలకు ఉజ్వల భవిత.. వెళ్తాం 90% సబ్సిడీతో బిందు సేద్యంకు డ్రిప్ పరికరాలు అందిస్తున్నాం. మొక్కజొన్న రైతులను ఆదుకుంటాం.. క్యాబినెట్ లో కొనుగోలు కేంద్రాల అంశాన్ని సీఎం దృష్టికి తీసుకువ వెళ్తాం అని శ్రీశైల నియోజకవర్గ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి స్థానిక రైతులకు తెలిపారు

## సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వరుడైన వేళా

వైభవంగా స్వామి, అమ్మవార్లకు పాల కావడి ఉత్సవం

బొండా ఫణీంద్ర, రమ్య దంపతులచే స్వామి అమ్మవార్లకు పూజలు



**శంఖవరం, నవంబర్ 25 (అఖండ భూమి న్యూస్):** శంఖవరంలో శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవంలో భాగంగా మంగళవారం స్వామి, అమ్మవార్లను పెళ్లి కుమారుడు, కుమార్తెలుగా అలంకరించి ఆలయ అర్చకులు చదువులసాయికుమార్ శర్మ బొండా ఫణీంద్ర శ్రీమతి రమ్య దంపతుల చేత గణపతి పూజతో ప్రారంభించి ఉత్సవమూర్తులకు పుణ్యాహవచనం, రక్షాబంధన ధారణ, విశేష పూజలు నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన ముత్తయిదువులు బుధవారం జరిగే స్వామి,అమ్మవార్ల వివాహ వేడుకను పురస్కరించుకుని ఆలయ ఆవరణలో పసుపు దంపుడు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఫణీంద్ర శ్రీమతి రమ్య దంపతుల చేతుల మీదుగా ముత్తైదువులకు తాంబూలాలు అందజేశారు. అనంతరం స్వామి, అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలను గ్రామంలో పాల కావిళ్ళతో గ్రామోత్సవం జరిపి ప్రజలకు కనువిందు చేశారు. గ్రామోత్సవం అనంతరం భక్తుల సమక్షంలో మూలవిరాట్ విగ్రహాలకు అభిషేకాలు నిర్వహించారు. నీరాజనం, మంత్రపుష్పములతో స్వామి, అమ్మవార్లను అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కలిగించారు. బొండా జగదీష్ శ్రీమతి రాణి శ్రీ దంపతుల చేతుల మీదుగా భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆలయ ప్రోత్సాహకులు దాసరి లోవరాజు మాట్లాడుతూ 26వ తేదీ బుధవారం షష్టి పురస్కరించుకుని ఆలయం వద్ద మధ్యాహ్నం మహా అన్నదానం నిర్వహిస్తామని, అదే రోజు రాత్రికి స్వామి, భక్తుల సమక్షంలోఅమ్మవార్లకు దివ్య కళ్యాణం భక్తుల సమక్షంలో వైభవంగా జరిపించి, అనంతరం బాణాసంచా కాల్చబడునని లోవరాజు తెలిపారు. ప్రతి సంవత్సరం అత్యంత వైభవంగా నిర్వహించే షష్టి మహోత్సవం ప్రజల సహకారం, భక్తుల విరాళాలతో నిర్వహిస్తున్నామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

## రైతు సేవా కేంద్రాన్ని సందర్శించి.. ధాన్యాన్ని పరిశీలించిన మంత్రి శ్రీ నాదెండ్ల మనోహర్ మరియు ఎమ్మెల్యే శ్రీ బత్తుల బలరామకృష్ణ.



**తూర్పుగోదావరి జిల్లా నవంబర్ 25 (అఖండ భూమి న్యూస్):** రాజానగరం మండలం సంపత్ నగరం గ్రామంలో రైతు సేవా కేంద్రాన్ని సందర్శించి.. ధాన్యాన్ని పరిశీలించిన మంత్రి శ్రీ నాదెండ్ల మనోహర్ గారు మరియు ఎమ్మెల్యే శ్రీ బత్తుల బలరామకృష్ణ గారు లి రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని.. ప్రతి రైతును ఆదుకుంటామని మంత్రి శ్రీ నాదెండ్ల మనోహర్ గారు తెలిపారు ఈ సందర్భంగా శాసన సభ్యులు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వ హయాంలో రైతులను దారుణంగా వంచించారు.. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత వైసీపీ ప్రభుత్వం పెట్టిన బకాయిలను రైతులకు జమ చేయడం జరిగింది.. ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ,,,, వ్యవసాయాన్ని పండగ చేసే విధంగా రైతులకు అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకాలు ద్వారా ఆర్థిక సాయం అందిస్తున్నాం. రైతుల పండించిన ధాన్యాన్ని ఆఖరి గింజ వరకు కొనేలా మంత్రి నాదెండ్ల మనోహర్ గారు చేస్తున్న కృషి అభినందనీయం,,,,,బత్తుల రైతుల పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధరతో పాటు, ధాన్యం నింపేందుకు అవసరమైన గోనె సంచులను పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంచారు.. ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోయిన రైతాంగాన్ని కూటమి ప్రభుత్వాన్ని విధాల ఆదుకుంటుంది.. ముఖ్యమంత్రి చంద్రబాబు గారు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారి దిశా నిర్దేశంతో పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ గారి ప్రత్యేక చొరవతో రాజానగరం రైతులకు అన్ని విధాల న్యాయం చేస్తున్నాము. రైతన్నలకు ఏ కష్టం వచ్చినా కూటమి ప్రభుత్వం అండగా ఉంటుంది.. మంత్రి నాదెండ్ల మనోహర్, ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ భరోసా ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాసేన కోసం నావంతు రాష్ట్ర కమిటీ కో ఆర్డినేటర్ శ్రీమతి బత్తుల వెంకట లక్ష్మి గారు , జాయింట్ కలెక్టర్ గారు, ఆర్ డి వో గారు జిల్లా వ్యవసాయ అధికారులు డి సి సి బి చైర్మన్ తుమ్మల బాబు గారు సివిల్ సప్లయ్ చైర్మన్ తోట సుధీర్ గారు డైరెక్టర్ బోడపాటి శివదత్ గారు రుడా చైర్మన్ బొడ్డు వెంకట రమణ చౌదరి గారు ఏఎంసి చైర్మన్ తనకాల వెంకట రమణమ్మ నాగేశ్వరరావు వైస్ చైర్మన్ ముక్కా దేవి రాంబాబు రాజమండ్రి సిటీ జనసేన అధ్యక్షులు వై శ్రీను గారు ప్రభుత్వ అధికారులు జనసేన టిడిపి బిజెపి నాయకులు కార్యకర్తలు వీరమహిళలు పాల్గొన్నారు.

# శాస్త్రీయ విధానాలు అవలంబించడం ద్వారా లాభసాటి వ్యవసాయం

ప్రకృతి వ్యవసాయంతోనే భావితరాలకు మేలు...

మల్లిశాలలో రైతన్నా మీ కోసం కార్యక్రమంలో

ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ...



**కాకినాడ జిల్లా జగ్గంపేట నవంబర్ 25 (అఖండ భూమి న్యూస్):** రైతుల్ని రాజులుగా తీర్చిదిద్దడమే ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, కూటమి ప్రభుత్వం ఆలోచన అని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ తెలియజేశారు. మంగళవారం జగ్గంపేట మండలం మల్లిసాల గ్రామంలో జరిగిన రైతన్నా మీ కోసం కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ పైడిపాల సూరిబాబు తో కల్సి ఆయన పాల్గొన్నారు. ముందుగా ఇంటింటికి వెళ్లి రైతన్నా మీకోసం కరపత్రాలను అందజేశారు. ప్రభుత్వం అన్నదాతలకు అందిస్తున్న పెట్టుబడి సాయంతో పాటు వివిధ పథకాల గురించి వారికి వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతు బాగుంటేనే గ్రామాలు బాగుంటాయి, కుటుంబాలు బాగుంటాయనే తలంపుతో రాష్ట్రవ్యాప్తంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతులను చైతన్యవంతులను చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. పంచ సూత్రాలతో రైతులకు మేలు జరుగుతుందన్నారు. నీటి భద్రత సూత్రం ద్వారా సాగునీటిని వృధా కాకుండా వినియోగించుకోవడం ముఖ్యమన్నారు. డిమాండ్ ఆధారిత పంటలు ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా సరైన సమయానికి సరైన పంట వేయడంతో పాటు సరైన సమయానికి దిగుబడి వచ్చే విధానాలు అవలంబించడం ద్వారా గిట్టుబాటు ధరలు పొందవచ్చన్నారు. అగ్రిటెక్ ద్వారా వ్యవసాయంలో సాంకేతిక సాయాన్ని అందించడం జరుగుతుందన్నారు. డ్రోన్ల ద్వారా మందులు, ఎరువులు పిచికారీ చేయడం వల్ల సమయం, ఖర్చు అదా అవుతుందన్నారు.అందుకే వ్యక్తిగతంగా రైతులకు యంత్రాలు సరఫరా, కిసాన్ డ్రోన్ సేవలు అందిస్తోందన్నారు. రైతుల పంటలకు విలువ పెరగాలంటే ఫుడ్ ప్రాసెసింగ్ జరగాలన్నారు. ఈ క్రమంలో ఆ పరిశ్రమల ఏర్పాటుకు ప్రోత్సహిస్తున్నామన్నారు. రైతులకు పెట్టుబడి సాయంగా అన్నదాత సుఖీభవ - పి. యం. కిసాన్ పథకం కింద రెండు విడతల్లో ఒక్కొక్కరికి రూ. 14 వేల వంతున అందజేశామన్నారు. గత ప్రభుత్వ హయాంలో రూ.13,500 ఇవ్వడానికి ఎన్నో రోజులు పట్టేదన్నారు. పంటల మార్పిడితో, వైవిధ్యమైన పంటలు వేయడంతో, ప్రకృతి వ్యవసాయంతో, సేంద్రియ సేద్యంతో, అధునాతన టెక్నాలజీతో, శాస్త్రీయతను వినియోగించుకోవడం ద్వారా రైతులను ముందుకు తీసుకువెళ్లాలని ప్రభుత్వం ఆలోచన చేస్తుందన్నారు. రైతులు సైతం వ్యవసాయాన్ని ఒక పరిశ్రమగా భావించి పెట్టుబడి, ఉత్పత్తి వ్యయం, లాభనష్టాలు బేరీజు వేసుకునే విధానం రావాలన్నారు. పురుగు మందులు ఎక్కువగా వినియోగించడం, యూరియా వాడకం ద్వారా దిగుబడులు ఎక్కువగా వస్తాయనే ఆలోచనావిధానాన్ని రైతులు పునరాలోచించి సమీక్ష జరుపుకోవాల్సిన సమయం వచ్చిందన్నారు. పురుగుమందులతో, యూరియా అధిక వినియోగంతో మనం పండించే పంట మన పిల్లలు తినే ఆహారం విషతుల్యం అవుతుందని తెలుసుకోవాలన్నారు. క్యాన్సర్ వంటి మహమ్మారి పెరగడానికి కారణం రసాయన ఎరువులు, పురుగుమందులేనని గుర్తించాలన్నారు. మరలా అందరూ ప్రకృతి సేద్యం, సేంద్రీయ సేద్యం వైపు మరలాల్సిన అవసరం ఉందన్నారు. మంచి ఆహారం, సరైన ఉత్పత్తి, తక్కువ ఖర్చు, సరైన దిగుబడి వైపు ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. వ్యవసాయం గురించి మనకు ఒకరు చెప్పాలా? అనే ధోరణి వదిలేయాలన్నారు. మంచి దిగుబడి, మంచి ఆహారం, మంచి ఆదాయం గురించి ఆలోచించాలన్నారు. పాడి పంట రెండూ ఉండాలన్నారు. రైతు ఉత్పత్తిదారుల సంఘాలు, అందులోనూ మహిళా రైతులకైతే 35శాతం సబ్సిడీ ద్వారా వ్యవసాయ అనుబంధ పరిశ్రమల ఏర్పాటుకు అనేక ప్రోత్సాహకాలు అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అడపా భరత్, ఎస్వీఎస్ అప్పలరాజు, కొత్త కొండబాబు, పైడిపాల సూరిబాబు, పిల్లా చంటిబాబు, సర్వసిద్ధి నూక రత్నం లక్ష్మణరావు, పురం శెట్టి శివాజీ, యిడుదల అర్జున్ రావు, కనవరెడ్డి రామకృష్ణ, పల్లికొండ భద్రం, గుమ్మల్ల అనంతలక్ష్మి, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# న్యాయం కోసం నిద్రలేని పోరాటం క్వారీ దోపిడీ ఆగే వరకు ఉద్యమం ఆగదు

గ్రామస్తులను రెచ్చగొట్టి దాడులు చేయించిన ఎమ్మార్వో,

మైనింగ్ ఏడి పై ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు

చేయాలని ఆవశ్యక డిమాండ్

"దాడులకు భయపడే ప్రసక్తే లేదు న్యాయం కోసం

చివరి వరకు పోరాటం" ఆదివాసి సంక్షేమ పరిషత్

రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను





**రంపచోడవరం,నవంబర్ 25 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం మండలం నర్సాపురం గ్రామ పరిధిలో నడుస్తున్న నల్లరాయి క్వారీల కార్యకలాపాల వల్ల దిరిసనపల్లి %-% నరసాపురం గ్రామాల ప్రజలు తీవ్రమైన నష్టాలను ఎదుర్కొంటున్నారు. పంటలు, తాగే నీరు, పశువుల జీవనవనరులు దెబ్బతినడంతో బాధితులు అనేకసార్లు అధికారులకు ఫిర్యాదులు చేసినా స్పందన లేకపోవడంతో పోరాటం తీవ్రరూపం దాల్చింది. ఈ నేపథ్యంలో బాధిత గ్రామస్తులకు అండగా నిలుస్తూ పోరాటం చేపట్టిన ఆదివాసి సంక్షేమ పరిషత్ నాయకులపై మరియు ఫిర్యాదు చేసిన బాధితులపై దాడులు జరిగాయని ఆరోపణలు తీవ్ర చర్చనీయాంశమయ్యాయి. బాధితులు మరియు ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో రంపచోడవరం ఐటీడీఏ ముందు నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి %-% రాష్ట్ర షెడ్యూల్డ్ తెగల కమిషన్ చైర్మన్‌కు ఫిర్యాదు సమర్పించారు. "రాజకీయ%-%అధికార%-%మైనింగ్ మాఫియా కుమ్మక్కు%ౌ% ఆదివాసి ఐక్యతను ఛిద్రము చేయాలనే పన్నాగం" ఈ సందర్భంగా ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను ఆగ్రహం వ్యక్తం చేస్తూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు బినామీ పేర్లతో నడుస్తున్న క్వారీ మాఫియాకు ఎమ్మార్వో %-% మైనింగ్ ఏడి పూర్తిగా మద్దతు ఇస్తున్నారని విచారణ పేరుతో దిరిసనపల్లి గ్రామానికి వచ్చిన అధికారులు ముందుగానే మైనింగ్ మాఫియాతో చేతులు కలిపి, మద్యం ఇచ్చి కొంతమంది గ్రామస్తులను రెచ్చగొట్టి, ఫిర్యాదుదారులపై %-% ఆదివాసి నాయకులపై దాడులు చేయించేలా ప్రణాళికాబద్ధంగా నాటకం ఆడారని ఆయన ఆరోపించారు. గ్రామంలో మద్యం తాగిన కొంతమంది ఆడవారిని రెచ్చగొట్టి ఫిర్యాదుదారు ఆడవారిపై %-% మరియు వారికి అండగా ఉన్న ఆదివాసి నాయకులపై విచక్షణారహితంగా దాడులు జరగడం అత్యంత దారుణమని శ్రీను ఆవేదన వ్యక్తం చేశారు. "దాడులు చేసి భయపెట్టాలన్నా సాధ్యం కాదు క్వారీ దోపిడీ అవినీతిని బట్టబయలు చేస్తాం" కుంజా శ్రీను ఘాటుగా హెచ్చరిస్తూ అన్నారు ఆదివాసులను తమమీదే రెచ్చగొట్టి ఆదివాసి ఐక్యతను ధ్వంసం చేయాలని చూస్తున్నారు. క్వారీ అవినీతిపై ప్రశ్నలు అడిగేవారిపై దాడులు చేయించి తప్పించుకుంటామని అనుకుంటున్నారా? చట్టం %-% రాజ్యాంగం మమ్మల్ని కాపాడుతుంది. దాడులకు భయపడే ప్రసక్తే లేదు." అలాగే, మైనింగ్ మాఫియాకు సహకరిస్తున్న అధికారులు వారి వెంట నడుస్తున్న కొంతమంది రాజకీయ నాయకులు గ్రామస్తుల్ని ముడుపులతో కొనుగోలు చేసిన మాఫియా అందరూ చట్టం ముందు నిలబడాల్సిందే అని ఆయన స్పష్టం చేశారు. నరసాపురం మెటల్ క్వారీల వలన నష్టపోయిన బాధితులకు న్యాయం జరిగే వరకు పోరాటం ఒక్క నిమిషం కూడా ఆగదు." కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు

దివిజన్ అధ్యక్షులు తీగల బాబురావు
డివిజన్ అధ్యక్షులు మోడిద నూకరాజు
డివిజన్ ఉపాధ్యక్షురాలు బోరగ ఎర్రమ్మ
డివిజన్ ప్రధాన కార్యదర్శి చోడి ప్రదీప్ కుమార్ దొర
డివిజన్ కోఆర్డినేటర్ పీఠా ప్రసాద్

నాయకులు కంగాల అబ్బాయి దొర, కలుముల ప్రసాద్ దొర, చోడి ఏడుకొండలరావు, బల్లెం గంగాభవాని, పోడియం అరుణకుమారి అలాగే భారత ఆదివాసి పార్టీ నాయకులు పండ కృష్ణమూర్తి, మద్దేటి అంజిరెడ్డి సంఘీభావం వ్యక్తం చేశారు.

# రైతన్నా! మీ కోసం... ?

**త్రిపురాంతకం నవంబర్ 25 (అఖండ భూమి న్యూస్):** గౌరవనీయులైన రైతు బంధువులకు, ప్రజా ప్రతినిధులకు, అధికారి వర్గాలకు మరియు మీడియా మిత్రులకు నా వందనాలు. మన రాష్ట్రవ్యాప్తంగా ఒక మహత్తరమైన కార్యక్రమం ప్రారంభం అయ్యింది ం "రైతన్న మీకోసం" అనే ప్రజాహిత కార్యక్రమం. ఈ కార్యక్రమం ద్వారా వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు, గ్రామ రెవెన్యూ అధికారులు, ఇంజినీరింగ్ మరియు ఎనర్జీ అసిస్టెంట్లు ప్రతి గ్రామంలోని ప్రతి రైతు కుటుంబాన్ని వ్యక్తిగతంగా సందర్శించి, వారి సమస్యలు తెలుసుకుని, ప్రభుత్వం చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలను నేరుగా వివరించనున్నారు.

ప్రభుత్వం వచ్చే ఐదేళ్లలో రైతు సంక్షేమం కోసం అమలు చేయబోతున్న ఐదు కీలక కార్యక్రమాలు ఇవి:

1. నీటి భద్రత

సాగునీటిని భద్రంగా, సమర్థవంతంగా ప్రతి ఎకరానికి




అందించేందుకు సమగ్ర చర్యలు.

2. డిమాండ్ ఆధారిత పంటలు

మార్కెట్ అవసరాలను విశ్లేషించి, రైతులకు లాభదాయకమైన పంటలను సూచించే వ్యవస్థ.

3. అగ్రిటెక్

వ్యవసాయంలో ఆధునిక సాంకేతికత ప్రవేశపెట్టి, అధిక దిగుబడులు సాధించేందుకు మార్గదర్శకత్వం.

4. ఫుడ్ ప్రాసెసింగ్

పంటలకు విలువ జోడించి, రైతుల ఆదాయాన్ని అనేక రెట్లు పెంచే అవకాశాల విస్తరణ.

5. ప్రభుత్వ మద్దతు

రైతులు ఉపయోగించుకోగల పథకాలు, సబ్సిడీలు, ఆర్థిక సహాయాలపై పూర్తి సమాచారం.

ఈ మహా కార్యక్రమం యొక్క ఏకైక లక్ష్యం రైతన్నను రాజును చేయడం. మన ఆహార భద్రతకు శ్రమించే ప్రతి రైతు కుటుంబం అభివృద్ధి చెందాలని, గౌరవం పొందాలని, ఆర్థికంగా బలపడాలని ప్రభుత్వం సంకల్పం చేసింది. మన రైతు చేత బలపడితేరాష్ట్రం బలపడుతుంది. మన రైతు ముందుకు నడిస్తేరాష్ట్రం ముందుకు నడుస్తుంది.

# వార్త ప్రచురించిన జర్నలిస్టులపై అవహేళన ం మీడియా వర్గాల్లో ఆగ్రహం


AKANDA BHOOMI RNI : APTEL/2022/84042

అఖండ భూమి

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య సంచలన దినపత్రిక

కోరుకొండ సీతానగరం మండలాల్లో నల్లగొండ

కోటికేశవరం ఎర్ర గ్రావెల్ దందా అతి ఉద్ధృతం




అధికారులు తక్షణమే చర్యలు తీసుకోకపోతే పెద్ద ఎత్తున నిరసనలు ం మీడియా సంఘాల హెచ్చరిక

**గోకవరం, నవంబర్ 25 (అఖండ భూమి న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా ప్రజల సమస్యలు, అక్రమాలను వెలుగులోకి తీసుకురావడం తమ ధర్మంగా భావించి నిజాయితీగా వార్తలు అందిస్తున్న జర్నలిస్టుల గౌరవాన్ని కించపరుస్తూ, ఒకరు అవహేళనాత్మకంగా నవ్వుతూ, ఎమోజీలతో దురుద్వేష పూర్వకంగా వ్యాఖ్యలు పంపించడం మీడియా వర్గాల్లో తీవ్ర ఆగ్రహాన్ని రేపింది. ఎర్ర మట్టి అక్రమ రవాణా, మైనింగ్ దందా వంటి ప్రజా సమస్యలను నిబద్ధతతో బయట పెట్టిన వార్తను వాట్సాప్ ద్వారా పంపిన మీడియా సభ్యులకు, బాధిత పక్షం పట్ల కాకుండా వార్తను వెలువరించిన వారిపైనే అవమానకర వ్యాఖ్యలు చేయడం జర్నలిస్టులపై నేరంగా అవహేళన అని మీడియా వర్గాలు తీవ్రంగా అభిప్రాయపడ్డాయి. "అవహేళన జర్నలిస్టులకే కాదు ం నాలుగో స్థంభానికి అవమానం" పలు మీడియా ప్రతినిధులు స్పందిస్తూ చెప్పారు సమాజం కోసం నిస్వార్థంగా పనిచేస్తున్న పత్రికారంగాన్ని అవహేళన చేయడం అంగీకారయోగ్యం కాదు. ఇది వ్యక్తులపై కాకుండా మీడియా వృత్తిపైనే దాడి" అని ఆవేదన వ్యక్తం చేశారు.

**అధికారులకు మీడియా తరఫున స్పష్టమైన హెచ్చరిక**

మీడియా సభ్యుల గౌరవాన్ని చిన్నచూపు చూడడానికి ప్రయత్నించిన వారిపై తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు మీడియా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. జర్నలిస్టులను అవమానించేవారిపై చట్టపరమైన చర్యలు తీసుకోకపోతే, మీడియా వర్గాలు మౌనంగా ఉండవు. సమాఖ్యల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసనలు తప్పవు" అని మీడియా ప్రతినిధులు హెచ్చరించారు.

**ప్రజలకూ విజ్ఞప్తి**

ప్రజల సమస్యలను బయటపెట్టడం మీడియా ధర్మం. అనైతిక దందాలను కాపాడేందుకు జర్నలిస్టులను అవమానించడం సమాజానికి హానికరం అని వారు స్పష్టం చేశారు.

# రహదారుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుంది

జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ...

జగ్గంపేట మండలంలో 2 కోట్ల 68 లక్షల రూపాయలతో

రహదారుల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు...

మల్లిశాల తిరుమలయపాలెం, కాట్రావులపల్లి సీతానగరం

రహదారి పనులకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ....



**కాకినాడ జిల్లా జగ్గంపేట నవంబర్ 25 (అఖండ భూమి న్యూస్):** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో రహదారుల అభివృద్ధిపై ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లుజగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ వ్యాఖ్యానించారు. మంగళవారం ఆయన జగ్గంపేట మండలం మల్లిశాల నుండి తిరుమలయపాలెం వెళ్లే ఆర్ అండ్ బి రోడ్డుకు 68 లక్షలతో బీటీ రోడ్డు వేయడానికి శంకుస్థాపన చేశారు.కాట్రావులపల్లి నుండి సీతానగరం వెళ్లే రహదారి కి రెండు కోట్ల రూపాయలతో బీటీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కూటమి అధికారంలోకి వచ్చాక గుంతలు లేని రహదారులే లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా రహదారుల మరమ్మత్తు పనులు నిర్వహించామన్నారు. నూతన రహదారుల నిర్మాణం చేపడుతున్నామన్నారు. గ్రామ స్థాయి మొదలుకుని రాష్ట్ర స్థాయి వరకూ ప్రతీ రహదారి అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. వైకాపా పాలనలో గుంతల రహదారులు వల్ల ఎందరో ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఐదేళ్ల పాటు రోడ్ల అభివృద్ధి, మరమ్మత్తులపై దృష్టి పెట్టకపోవడంతో ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవడంతో పాటు, రోడ్లు కూడా దారుణంగా దెబ్బతిన్నాయని, వాటన్నిటిని తిరిగి బాగు చెయ్యడంపై దృష్టి సారించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడపా భరత్, ఎస్వీఎస్ అప్పలరాజు, పో తుల మోహనరావు, కొత్త కొండబాబు, ఉంగరాల రాము, పిల్లా చంటిబాబు, పైడిపాల సూరిబాబు, ఏలేశ్వరం మండలం టిడిపి అధ్యక్షులు జ్యోతుల పెద్దబాబు, ముసిరెడ్డి నాగేశ్వరరావు, పురం శెట్టి శివాజీ, సర్వసిద్ధి నూక రత్నం లక్ష్మణరావు, ముంద్రు ఎర్రబాబు, ఉప్పలపాటి వెంకటేశ్వరరావు, కమ్మిల వెంకటేశ్వరరావు, సుంకర సీతారామయ్య కంటే రామారావు, బిక్కిన బాబి, పోలినాటి ధర్మానందకుమారి శాస్త్రి, ఆర్ అండ్ బి ఈ ఈ రాఘవరావు, ఆర్ అండ్ బి జె ఈ తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 26 న ఖమ్మం లో జరిగే సిపిఐ శతాబ్ది ఉత్సవాలకు తరలి రండి

బూర్జువా పార్టీలకు ప్రత్యామ్నాయం ఎర్రజెండా పార్టీలే

కాకినాడ జిల్లా సీపీఐ జనరల్ బాడీ సమావేశంలో

గుజ్జల ఈశ్వరయ్యలి

ఈశ్వరయ్య రాక సందర్భంగా కాకినాడ లో ప్రదర్శన






**తూర్పుగోదావరి జిల్లా నవంబర్ 25 (అఖండ భూమి న్యూస్):** సిపిఐ స్థాపనకు 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా డిసెంబర్ 26వ తేదీన ఖమ్మం పట్టణంలో జరిగే భారీ బహిరంగ సభకు రాష్ట్రం లో పార్టీ శ్రేణులకు తరలి రావాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జల ఈశ్వరయ్య పిలుపునిచ్చారు మంగళవారం ఉదయం స్థానిక ఎన్జీఓ హోమ్ లో సీపీఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో జిల్లా జనరల్ బాడీ సమావేశం జిల్లా కార్యదర్శి కె బోడకొండ అధ్యక్షతన జరిగింది అంతకముందు స్థానిక ఆనందం భారతి గ్రౌండ్ నుండి పార్టీ శ్రేణులు ప్రదర్శనగా బయలు దేరి ఎన్జీఓం వరకు వెళ్ళారు ఈశ్వరయ్య తన ప్రసంగాన్ని కొనసాగించారు పార్టీ శతాబ్దిక పోరాట గాథలు, కార్మిక%-%రైతు ఉద్యమాల్లో చేసిన త్యాగాలను స్మరించుకునే విధంగా భారీ ఎత్తున ప్రజలను సమీకరించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా కార్యకర్తలు, ప్రజాసంఘాలు, కార్మిక వర్గాలు పెద్ద ఎత్తున సభకు తరలిరావాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని ఈశ్వరయ్య తీవ్ర విమర్శలు గుప్పించారు. ఎన్నికల సమయంలో నిరుద్యోగ యువత, రైతులు, విద్యారంగానికి చేసిన హామీల్లో ఏ ఒక్కటీ అమలు కావడం లేదన్నారు. పేదలకు పట్టణాల్లో రెండు సెంట్లు, గ్రామాల్లో మూడు సెంట్లు ఇళ్ల స్థలాలు ఇస్తామని చెప్పినా రెండు సంవత్సరాలు గడిచినా ప్రభుత్వం దానిపై ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడం దారుణమని పేర్కొన్నారు. బడ్జెట్‌లో ఒక రూపాయి కూడా కేటాయించకపోవడం పేదలపై తెరచాప ద్రోహమని అన్నారు. 2014లో చంద్రబాబు నాయుడు పేదలకు ఇళ్లు కట్టిస్తానని చెప్పి నిర్మించిన ఇళ్లను తాకట్టు పెట్టి వేల కోట్లు అప్పు తీసుకోవడం వల్ల, పూర్తయిన ఇళ్లు కూడా లబ్ధిదారులకు అందలేని పరిస్థితి ఏర్పడిందని ఈశ్వరయ్య ఆరోపించారు. కనీసం ఇప్పటికే కట్టిన టిడ్కో ఇళ్లు అయినా వెంటనే స్వాధీనం చేసి పేదల చేతికి అందించాలని ఆయన డిమాండ్ చేశారు... రోజుకు 14 గంటల పని వంటి కార్మిక వ్యతిరేక విధానాలను అమలు చేయడానికి ప్రభుత్వం ప్రయత్నించడం కొత్త బానిసత్వపు వైఖరి అని ఈశ్వరయ్య మండిపడ్డారు. కార్మికులు దీర్ఘకాల పోరాటాలు చేసి సాధించుకున్న హక్కులను ఒక్కొక్కటిగా హరిస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతర్జాతీయ కార్మిక చట్టాల ఉల్లంఘనకుగానీ, కార్మికులకు ఎక్కువ గంటలు పనిచేయించే వ్యవస్థకుగానీ సిపిఐ ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించబోమని స్పష్టం చేశారు. పెట్టుబడుల పేరుతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆయన లోకేష్ బాబుపై విమర్శలు గుప్పించారు. విదేశీ పర్యటనలు పెడుతూ పెట్టుబడులు వస్తున్నాయని ప్రచారం చేస్తున్నా, రాష్ట్రంలో ఒక్క పెద్ద పరిశ్రమ అయినా ప్రారంభమైందా? ఒక్క కొత్త ప్రాజెక్టు వచ్చిన ఆధారం ఉందా? అని ఈశ్వరయ్య ప్రశ్నించారు..సిపిఐ శతాబ్ది మహాసభ ఖమ్మం నుంచి రాష్ట్ర రాజకీయాలకు, ప్రజాసమస్యల పరిష్కారానికి కొత్త దిశానిర్దేశం ఇవ్వనున్నదని గుజ్జల ఈశ్వరయ్య తెలిపారు.కార్పొరేట్ల పాలనకు ప్రజల ప్రత్యామ్నాయంన్ని వెతుకుతున్నారని ఎర్రజెండా పార్టీలే ప్రత్నిమయం ని ఆయన గుర్తు చేశారు సహజ సంపదను దోచివేయడానికే కగార్ ఆపరేషన్ సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తాటిపాక మధు సిపిఐ పార్టీ శతవార్షికోత్సవాలు పురస్కరించుకొని యావత్ భారతదేశంలో ప్రత్యామ్నాయ రాజకీయాల కోసం విస్తృత సామాజిక%-%రాజకీయ ఉద్యమానికి పార్టీ శ్రీకారం చుట్టుతున్నదని తాటిపాక మధు అన్నారు దేశ ఆర్థిక వ్యవస్థను కొద్దిమంది కార్పొరేట్లకు అనుకూలంగా మారుస్తూ, ప్రపంచ కోటీశ్వరుల ప్రయోజనాలకు సేవలందించే విధానాలు కేంద్రం%-%రాష్ట్రం రెండూ అమలు చేస్తున్నాయని ఆయన విమర్శించారు. సహజ వనరులను బడా పెట్టుబడిదారుల చేతుల్లోకి నెట్టివేస్తున్న ప్రభుత్వ విధానాలను ప్రశ్నించాల్సిన అవసరం అత్యంత అత్యవసరమైందని పేర్కొన్నారు.కగార్ ఆపరేషన్ పేరుతో సహజ వనరులను ధ్వంసం చేస్తున్నారని ఆరోపించారు ఇంకా ఈ సమావేశంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి తోకల ప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యులు పి సత్యనారాయణ , బొబ్బిలి శ్రీనివాస రావు, పప్పు ఆదినారాయణ, శాఖ రామకృష్ణ, ఏ భవాని , సీపీఐ సీనియర్ నాయకులు కిర్ల కృష్ణారావు, చింతపల్లి సుబ్బారావు, మునిసిపల్ కిషోర్, టీ అన్నవరం, రైతు సంఘం జిల్లా నాయకలు నక్క శ్రీనువాస్ రావు, కొమర్తి శ్రీను, కేశవరపు అప్పలరాజు, చింతపల్లి సుబ్బారావు, ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వై బాబీ, ఏఐ ఎస్ ఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్ స్టాలిన్, బిట్టు, లక్ష్మి నారాయణ ప్రజానాట్యమండలి మాడగల రమణ, జట్ల సంఘం పి త్రిమూర్తులు రామకృష్ణ, కుమారి లోవరత్నం తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతిష్టాత్మకంగా మహిళలకు ఉపయోగపడే సంక్షేమ పథకాలు






**సూర్యాపేట, నవంబర్ 25 (అఖండ భూమి న్యూస్):** కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలన్న ఉద్దేశ్యం తో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టత్మకంగా మహిళలకు ఉపయోగపడే సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని తెలంగాణ రాష్ట్ర పర్యాటక సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. మంగళవారం సూర్యాపేట పట్టణంలో జి వి వి పంక్షన్ హాల్ లో నిర్వహించిన సూర్యాపేట నియోజకవర్గమునకు చెందిన స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు, చీరల పంపిణికి ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.ఈ సందర్బంగా పర్యాటక సంస్థ చైర్మన్ మాట్లాడుతూ వడ్డీ లేని రుణాలు నేరుగా మహిళల ఖాతాలోకి జమ అవుతాయని, మహిళలకు 30 లక్షలు రుణాలు ఇచ్చి ఆర్టీసీ బస్సు కొనుగోలు చేసి లీజ్ కు తీసుకొని నెలకు 70,000 ఆదాయం వచ్చేలా చూస్తున్నామని, సోలార్ ప్లాంట్స్, పెట్రోల్ బంక్ లు ఏర్పాటు కు రుణాలు ఇచ్చి మహిళలు ఆర్థికంగా ఎదిగేలా ప్రభుత్వం నిరంతర కృషి చేస్తుందని అలాగే మహిళలకు ఇందిరా మహిళా శక్తి పేరుట నాణ్యమైన చీరలను సారేగా మార్చి ఇస్తున్నామని అన్నారు. తదుపరి మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి మాట్లాడుతూ మహిళల అభ్యున్నతే లక్ష్యంగా పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని,మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందితే కుటుంబాలతో పాటుగా, రాష్ట్రం, దేశం కూడా అభివృద్ధి చెందుతుందని, రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలన్నదే ప్రభుత్వం లక్ష్యమన్నారు.మహిళలకు ప్రాధాన్యత ఇస్తూ, వారి పేరు మీదనే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని,ఇందిరమ్మ స్ఫూర్తితో తెలంగాణ ప్రభుత్వం ముందుకెళ్తోందని, మహిళలు పెట్రోల్ బంక్ లు నిర్వహించుకొనేలా ప్రోత్సహించామన్నారు. ఆర్టీసీలో వెయ్యి బస్సులను మహిళలకు యజమానులను చేశామని, వడ్డీలేని రుణాలు, సోలార్ యూనిట్లు, పెట్రోల్ పంప్ ల నిర్వహణ, మధ్యాహ్న భోజన పథకం, ఇందిరమ్మ క్యాంటీన్ల నిర్వహణ లాంటి కార్యక్రమాలను మహిళా సంఘాలకే అప్పగించామని గత ప్రభుత్వం వడ్డీ లేని రుణాల కార్యక్రమాన్ని వదిలేయగా, ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే వడ్డీ లేని రుణాల కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపట్టిందని గుర్తుచేశారు తెలంగాణ ఆడబిడ్డలకు ప్రభుత్వం తరపున సారే పెట్టి గౌరవించాలని ఉద్దేశంతో కోటి మంది ఆడబిడ్డలకు కోటి చీరలు పంపిణీ చేస్తున్నామని, స్వయం సహాయక సంఘాల మహిళలతో పాటు తెల్ల రేషన్ కార్డు ఉన్న 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు చీర ఇస్తున్నామని తెలియజేశారు. అనంతరం సూర్యాపేట నియోజకవర్గం లోని నాలుగు మండలాలకు చెందిన 1998 స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు కింద 1.51 కోట్ల చెక్కును, ఇందిరా మహిళా శక్తి చీరలను లబ్ధిదారులకు అందజేశారు.సూర్యాపేట నియోజకవర్గం లో 40533 మంది లబ్ధిదారులకు చీరలు పంపిణి చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆర్డీఓ వేణు మాధవ్, తహసీల్దార్ కృష్ణ య్య, ఏ పి డి సురేష్, ఎంపిడిఓ బాల కృష్ణ, మార్కెట్ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ కళాశాలల కన్నా ప్రభుత్వ పాఠశాలలోని నాణ్యమైన విద్య



గండూరి ప్రీతమ్ జోనా ఫౌండేషన్ సేవలు

అభినందనీయం..

మాజీ మంత్రి,సూర్యాపేట శాసనసభ్యులు

గుంటకండ్ల జగదీశ్ రెడ్డి..

**సూర్యాపేట, నవంబర్ 25 (అఖండ భూమి న్యూస్):** ప్రభుత్వ కళాశాలలోనే నాణ్యమైన విద్య అని మాజీ మంత్రి,సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని జూనియర్ కాలేజ్ నందు ప్రీతం జోనా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇంటర్మీడియట్ విద్యను అభ్యసిస్తున్న వందమంది నిరుపేద విద్యార్థులకు ఏకరూప దుస్తులను, ఎగ్జామ్ ప్యాడ్ లను మాజీ మంత్రి జగదీష్ రెడ్డి ముఖ్య అతిధిగా విచ్చేసి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూనియర్ కాలేజ్ లోని పేద విద్యార్థులకు యూనిఫామ్ లను, ఎగ్జామ్ ప్యాడ్ లను బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు,ప్రీతం జోనా ఫౌండేషన్ వ్యవస్థాపకులు గండూరి ప్రకాష్ అందజేయడం పట్ల అభినందనలు తెలియజేశారు. ప్రభుత్వ కాలేజీలో విద్యార్థులే మానసికంగా ధైర్యంగా ఉంటారని ప్రైవేటు కాలేజీలో ర్యాంకులు తప్ప వారికి సామాజిక చైతన్యం ఉండదని ఆయన అన్నారు. నేను కూడా ఇదే కాలేజీలో చదువుకున్నానని గుర్తు చేశారు. ఒత్తిడితో విద్య రాదు అని ప్రశాంతమైన వాతావరణంలోనే విద్య వస్తుంది అని తెలిపారు.జూనియర్ కాలేజీ సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు.ప్రభుత్వ కాలేజీ ప్రిన్సిపాల్ యాదయ్య మాట్లాడుతూ తాము కోరిన వెంటనే తమ కాలేజ్ లో చదువుతున్న నిరుపేద విద్యార్థులకు గండూరి ప్రీతమ్ జోనా ఫౌండేషన్ ద్వారా గండూరి ప్రకాష్ తన స్వంత ఖర్చుతో యూనిఫామ్ క్లాత్ కొని, కుట్టించి ఇవ్వడం పట్ల ధన్యవాదములు తెలిపారు.సూర్యాపేట లో ఇంటర్ స్పాట్ వాల్యుయేషన్ సెంటర్ ఏర్పాటు చేయాలని ఉంది కానీ ప్రహరీ గోడ లేకపోవడం వలన సెంటర్ రావడంలేదని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వై వెంకటేశ్వర్లు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిషోర్, మాజీ కౌన్సిలర్ తహేర్ పాషా,వల్దాస్ జానీ, చక్రహరి నాగరాజు, మొత్కూరి సందీప్, రాచకొండ కృష్ణ, రాంమ్మూర్తి గౌడ్, కళాశాల డి ఐ ఈ ఓ బాను నాయక్, అధ్యాపకులు వాసు, ప్రసాద్, బషీరున్నిషా, సైదులు, గురువయ్య,నవీన్, చీకూరి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# హాకీ క్రీడా పోటీల్లో రాష్ట్రస్థాయి బహుమతి పొందిన గు డ పర్తి భరత్



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం నవంబర్ 25 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం గ్రామానికి చెందిన గొడపర్తి భరత్ ఈనెల 22 నుండి 24 వరకు స్కూల్ గేమ్స్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రస్థాయి అండర్ 19 బాయ్స్ అండ్ గర్ల్స్ హాకీ క్రీడా పోటీలు అనకాపల్లి జిల్లా నక్కపల్లి లో నిర్వహించడం జరిగింది . అందులో భరత్ తృతీయ బహుమతి గెలుపొందారు ఈ రాష్ట్రస్థాయి సాధనతో భరతకు మంచి ఇంజనీరింగ్ కళాశాలలో ఫ్రీ సీటు పొందే అవకాశం ఉందని విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా ప్రతిభ కనబరిస్తే మెరుగైన అవకాశాలు పొందగలరని రాజేష్ అన్నారు భరత్ ను తన కుటుంబ సభ్యులు వివిధ రాజకీయ పార్టీ నాయకులు గ్రామ పెద్దలు అభినందనలు తెలియజేశారు

# హైకోర్టు ఆదేశాలపై రాజమహేంద్రవరం లో గాయత్రి ఇసుక ర్యాంపు పై కలెక్టర్ కీర్తి చేకూరి ఆకస్మిక తనిఖీలు"

సమయపాలనను పాటించని సొసైటీలు

రాత్రింబగళ్లు తేడా లేకుండా నదీ గర్భలను దోచుకుంటున్న

సొసైటీలు, మరియు గుత్తేదారులు,



**రాజమహేంద్రవరం నవంబర్ 25 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్ర హై కోర్టు ఆదేశాలు మేరకు జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి సోమవారం రాత్రి గాయత్రి ర్యాంపూ ను అధికారులతో కలిసి ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించడం జరిగిందనీ తెలిపారు. కలెక్టర్ వెంట మైన్స్ సహాయ సంచాలకులు డీ ఫణి భూషణ్ రెడ్డి, రెవెన్యూ డివిజనల్ అధికారి ఆర్ కృష్ణ నాయక్, రాజమహేంద్రవరం తహసిల్దార్ పాపారావు , ఫారెస్ట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు. సాండ్ డప్పింగ్ యార్డు సంబంధించి బోబ్బ ఆనంద కుమార్ పిటిషనర్ , అటవీ శాఖ అధికారులు బోట్స్ మ్యాన్ సొసైటీ తదితరులు , మధ్య భూ సంబంధిత సమస్య నేపథ్యంలో జిల్లా కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలనా చేయడం జరిగింది. ఇందుకు సంబంధించిన క్షేత్ర స్థాయి పరిశీలన వివరాలు హై కోర్టు కు నివేదించడం జరుగుతుందని అధికారులు తెలియ చేశారు. గతంలో డి సిల్టేషన్ కోసం అనుమతులు ఇచ్చి రద్దు చేసిన బోట్స్ మ్యాన్ సొసైటీ లు ఇంకా జీవనాధారం కోసం కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయా లేదా అని వివరాలు తెలుసుకోవడం జరిగింది.

# కొర్రు సన్యాసిరావు సేవలు వెలకట్టలేనివి

సిపిఐ మండల పార్టీ కార్యదర్శి "ఉల్లి సూరిబాబు"



**కొయ్యూరు అల్లూరి జిల్లా నవంబర్ 25 (అఖండ భూమి న్యూస్):** భారత కమ్యూనిస్టు పార్టీ మాజీ ఎంపీటీసీ కొర్రు సన్యాసిరావు ఈ ప్రాంత ప్రజానీకానికి పార్టీకి చేసిన సేవలు వెల కట్టలేనివని సిపిఐ పార్టీ మండల కార్యదర్శి ఉల్లి సూరిబాబు అన్నారు. మంగళవారం మండలంలో చింతలపూడిలో కొర్ర సన్యాసిరావు 13వ వర్ధంతి కుటుంబ సభ్యులు పార్టీ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పార్టీ కార్యదర్శి సూరిబాబు మాట్లాడుతూ సన్యాసిరావు గిరిజన ప్రాంత ప్రజల కోసం అనేక భూ పోరాటాలు ఉద్యమాలు చేశారని గుర్తు చేశారు. కామ్రేడ్ మేక సూరిబాబు అనుచరుడిగా ఉంటూ అనేక పోరాటాలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఇరవాడ దేముడు. సిపిఐ పార్టీ కార్యకర్తలు మాదల సత్తిబాబు. ధన్యం రాజు కనకరాజు. మాజీ సర్పంచ్ గుమ్మ రాంబాబు. కుటుంబ సభ్యులు సానుభూతిపరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కమ్యూనిస్టు నాయకుడు నరసింహారెడ్డికి విప్లవ జోహార్లు

పార్థివ దేహానికి నివాళులర్పించిన సిపిఎం పార్టీ జిల్లా కమిటీ

సిపిఎం కామారెడ్డి జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్..!



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 25 (అఖండ భూమి న్యూస్):** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కామారెడ్డి జిల్లా మాజీ కార్యదర్శి సీనియర్ కమ్యూనిస్టు నాయకులు కామ్రేడ్ వి ఎల్ నరసింహారెడ్డి సోమవారం రాత్రి ప్రముఖ న్యాయవాది గుండెపోటుతో మరణించారు. మంగళవారం ఉదయం సిపిఎం పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కామ్రేడ్ నరసింహారెడ్డి పార్థివదేహానికి నివాళులు అర్పించారు. ఆయన కామారెడ్డి జిల్లాతో పాటు ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో నిరుపేదల కోసం కార్మిక వర్గం కోసం గత 40 సంవత్సరాలుగా నిరంతరం ప్రజల కోసమే పోరాటాలు చేసిన చరిత్ర ఆయనది అదే విధంగా కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాటం నిర్వహించి పోరాటాల ద్వారా ఏదైనా సాధించుకోవచ్చుని నమ్మిన సిద్ధాంతాలను కట్టుబడి చివరి శ్వాస వరకు అనేక ప్రజా ఉద్యమాల్లో పాల్గొని నిస్వార్థంగా పనిచేసిన వ్యక్తిని కోల్పోవడం కామారెడ్డి జిల్లా కమ్యూనిస్టు ఉద్యమానికి నష్టమని అన్నారు. ఎన్నో ప్రజాస్వామిక ఉద్యమాల్లో ఆయనతో కలిసి పనిచేయడం జరిగిందని ప్రజాసామికవాది పేదల పక్షపాతి అయినా కామ్రేడ్ నరసింహారెడ్డి కి వినమ్రంగా నివాళులు అర్పిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా నాయకులు ముదాం అరుణ్ కుమార్, వెంకట్ గౌడ్ ,మోతిరామ్ నాయక్ , కొత్త నరసింహులు, మోహన్ , దశరథ్ సత్యం శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# షాద్ నగర్ ఎమ్మెల్యేకు ఆహ్వానం పలికిన సిడితండా మాజీ సర్పంచ్ జటావత్ రాజునాయక్ గురు స్వామి

అన్నాస్వామి.. మహా పడిపూజకు రండి..!



**రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం నవంబర్ 25 (అఖండ భూమి న్యూస్):** నందిగామ మండలం సిడి తాండ గ్రామపంచాయతీ పరిధిలో ఈ నెల 26 వ తేదీ బుధవారం సాయంత్రం ఏడు గంటలకు సిడితండా మాజీ సర్పంచ్ జటావత్ రాజునాయక్ 18 వ సారి మాల ధరించిన శుభ సందర్భంగా ఆయన స్వగృహం పరిసరాల్లో నిర్వహిస్తున్న మహా పడిపూజకు రమ్మని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గారికి మంగళవారం ఉదయం ఆహ్వాన పత్రం అందజేశారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో స్వాములు జటావత్ లక్ష్మణ్ నాయక్ గురు స్వామి , గోవింద్ నాయక్, శ్రీను నాయక్ రాజు నాయక్ స్వామి అస్త్రం నాయక్ స్వామి బిచ్య స్వామి లచ్చిరాం నాయక్ స్వామి తదితరులు ఉన్నారు.

## మైనార్టీల సంక్షేమానికిఎన్డీయే కూటమి ప్రభుత్వం పెద్దపేటఎమ్మెల్యే బుడ్డా



**శ్రీశైలం నవంబర్ 25 (అఖండ భూమి న్యూస్):** ఆత్మకూర్మజీద్ మత వల్లికులకు గౌరవ వేతనం, మస్జీద్ ల మరమ్మత్తులకు నిధులు కేటాయించేందుకు సీఎం నారా చంద్రబాబు నాయుడు కి,మంత్రి ఫరూక్కి కృతజ్ఞతగా ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డిని ఘనంగాసత్కరించినముతవల్లీలు,ముస్లిం మత పెద్దలు. మైనార్టీల కోసం అహర్నిశలు కృషి చేస్తున్నబుడ్డా కుటుంబానికిఅండగా మేమంతా అండగా ఉంటామని వారు తెలిపారు.

## రైతుల సంక్షేమమే ఎన్డీయే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి



**వెలుగోడు,శ్రీశైలం నవంబర్ 25 (అఖండ భూమి న్యూస్):** వెలుగోడు మండలం అబ్దుల్లాపురం గ్రామంలో రైతన్నా మీకోసం కార్యక్రమంలో పాల్గొన్న పాల్గొన్న ఎమ్మెల్యే బుడ్డా. నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటల సాగు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్,ప్రభుత్వ మద్దతు వంటి పంచసూత్రాలతో రైతన్నలకు అండగా కూటమి ప్రభుత్వం.

## గ్యాస్ పైపులైన్ లీక్ ఘటనపై కాకినాడ కలెక్టర్ తో చర్చలు యానాం ప్రజలకు న్యాయం చేయాలి శాసనసభ్యులు గొల్లపల్లి శ్రీనివాస అశోక్



**యానాం నవంబర్ 25 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లాకలెక్టర్ షాన్ మోహన్ సగిలి కార్యాలయంలో పుదుచ్చేరి కలెక్టర్ కులోతుంగన్, చమురు సహజవాయువు సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రబల్ సేన్ గుప్తాలతో యానాం శాసనసభ్యులు గొల్లపల్లి శ్రీనివాస అశోక్ యానం నియోజకవర్గం అయిన దరియాలతిప్ప సొసైటీ భూములలో జరిగిన సహజవాయువు పైపులైన్ లీకేజీ ఘటనపై కాకినాడ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో చర్చించారు.యానాం ప్రాంతానికి సంబంధించిన పలు అంశాలను ప్రజల తరఫున గొల్లపల్లి మాట్లాడుతూ ప్రమాదానికి గురైన ప్రాంతాలైన దరియాలతిప్ప,జి.ఎం. సి బాలయోగి కాలనీ, సీతారాం నగర్, దొమ్మేటిపేట గ్రామాలకు నష్టపరిహారం తక్షణమే అందించాలని,ప్రజల భద్రతకోసం ముందస్తు చర్యలు చేపట్టాలని గొల్లపల్లి తెలిపారు. అనంతరం బాధిత గ్రామాల ప్రజలను కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పరిపాలన అధికారివారి కార్యాలయంలో చమురు సహజవాయువు సంస్థ అధికారులతో సమావేశం నిర్వహించి స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందుల పరిష్కారానికి చర్యలు వేగవంతం చేయాలని తెలిపారు.ప్రజల డిమాండ్లు సాధించేవరకు బి.జె.పి-ఎన్.ఆర్ ప్రభుత్వం కృషి చేస్తుందని గొల్లపల్లి హామీఇచ్చారు.

## కేజీబీవీ లో దత్త పుత్రికకు బర్త్ డే వేడుకలు

MEO ఆంజనేయులు



**యర్రగొండపాలెం నవంబర్ 25 (అఖండ భూమి న్యూస్):** వై పాలెం కేజీబీవీ పాఠశాలలో గతంలో ముగ్గురు అనాధ పిల్లలను ఆంజనేయులు దత్తత తీసుకున్న విషయం తెలిసిందే. మంగళవారం రోజు 9వ క్లాస్ హర్షిని బర్త్ డే సందర్భంగా కేజీబీవీ ప్రిన్సిపాల్ తిరుమల దేవి సిబ్బంది తో కలిసి కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులకు హర్షినీతో స్వీట్స్ పంచి అందరిని ఆనందిపచేశారు. ఆంజనేయులుతో పాటు ప్రిన్సిపాల్ తిరుమల దేవి కూడా నలుగురు అర్ఫన్స్ కి బట్టలు పంచారు. ఇలాంటి వేడుకలు అన్ని పాఠశాలల్లో అనాధ పిల్లలకు చేయడం వలన వారికి తల్లిదండ్రులు లేని లోటు తెలియకుండా చేయవచ్చు అని ఎంఈఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ప్రిన్సిపాల్ తో పాటు ఉపాధ్యాయులు సక్కుబాయి, భారతి, సునంద, స్వాతి హర్షినీ మామ పాల్గొన్నారు.

## ఈ నెల 28 న పాడేరు లో జాబ్ మేళా ను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోండి.

ఎంపీడీవో జీవిడి ప్రసాద్ వెల్లడి.




**కొయ్యూరు అల్లూరి జిల్లా నవంబర్ 25 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి జిల్లా పాడేరు లో ఈ నెల 28 న నిర్వహించే జాబ్ మేళా ను నిరుద్యోగ యువతి యువకులు సద్వినియోగ పార్చుకోవాలని ఎంపీడీవో జీవిడి ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ ఉద్యోగ అవకాశాలకు జరిపే ( ఇంటర్వ్యూ) ఏంపిక కు కొయ్యూరు మండలం నుంచి ఆసక్తి గల యువతి యువకులు హాజరు కావాలని ఎంపీడీవో జీవిడి ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. పాడేరు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ఆదేశాల మేరకు దాదాపు 10 కంపెనీలలో పలు టెక్నికల్ మరియూ నాన్ టెక్నికల్ చదివి నిరుద్యోగులుగా ఉన్న వారంతా ఈ ప్రత్యేక ఎంపిక కు హాజరై ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించుకోవాలని ఎంపీడీవో ఈ ప్రకటనలో పేర్కొన్నారు.ఈ నెల 28 తేదీ న పాడేరు లో జాబ్ మేళా కు దాదాపు 10కంపెనీలకు చెందిన వారు హాజరవుతున్న నేపథ్యంలో తమ విద్యా అర్హత సర్టిఫికెట్లు తో ఈ జాబ్ మేళా కు తరలి వెళ్ళి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కొయ్యూరు ఎంపీడీవో ప్రసాద్ ఈ ప్రకటనలో తెలిపారు.

## చెంచు గుడాల పిల్లలకి హైజెన్ కిట్టు మెటీరియల్ వస్తువుల పంపిణీ




**యర్రగొండపాలెం నవంబర్ 25 (అఖండ భూమి న్యూస్):** ఎర్రగొండపాలెం ప్రాంతంలోని కొన్ని ఎస్టీ చెంచు గుడాలల్లో మరి హైజెన్ కిట్టు పరిశుభ్రతకు సంబంధించినటువంటి కొన్ని మెటీరియల్ వస్తువులకు సంబంధించి పిల్లలందరికీ పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది. మంద మరియబాబు ( ఏపిఎం) ఎస్సీ స్టేటస్ విజిలెన్స్ మానిటరింగ్ కమిట నెంబర్ )మాట్లాడుతూ చెంచు గిరిజన ప్రాంతాలలో ఉన్నటువంటి గుండెలలో పిల్లలు తల్లులు అందరు కూడా పరిశుభ్రంగా ఏ విధంగా ఉండాలి అనేది అవగాహన కార్యక్రమాలు నిర్వహించి వారికీ పరిశుభ్రత పై అవగాహనా కల్పించి వారికీ అవసరమైన వస్తువులు పంపిణి చేయడం జరిగింది. సర్డ్స్ చేస్తున్నటువంటి సేవా కార్యక్రమాలను భాగంగా పరిశుభ్రత గా ఉండుట పిల్లలు మంచిది అనేటువంటి కార్యక్రమాలు నిర్వహించడం కూడా జరిగింది ఈ కార్యక్రమంలో గుండె లలోని వీటిడిఏ పెసిడెంట్స్. తల్లి దండ్రులు. పిల్లలు. సర్డ్స్ బలప్రకాశం టీం ఏపిఎం మంద మరియబాబు. ఏఎన్ఎం అంజమ్మ. సి ఎఫ్ సి అంజయ్య.టీచర్స్ సిఎల్సి వాళ్ళింటీర్లు పాల్గొన్నారు.

## రైతన్నను రాజును చేయడమే కూటమి ప్రభుత్వం లక్ష్యం



**ఏలేశ్వరం, నవంబర్ 25 (అఖండ భూమి న్యూస్):** ఆర్థిక వ్యవస్థకు జీవనాడిగా ఉన్న వ్యవసాయ రంగాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి రైతును రాజుగా చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఏలేశ్వరం మండలం సి రాయవరం కూటమి నాయకులు పలివెల వెంకటేశ్వరరావు,పలివెల శ్రీనివాస్,పలివెల వెంకటేష్ అన్నారు.కూటమి ప్రభుత్వం ప్రారంభించిన రైతన్నా మీకోసం కార్యక్రమం మంగళవారం గ్రామంలో నిర్వహించారు.కూటమి నాయకులంతా గ్రామాల్లో పర్యటించి రైతులతో మాట్లాడుతూ కరపత్రాలు అందజేసి ప్రభుత్వం రైతులకు అందిస్తున్న సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు.గత ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని పట్టించుకోలేదని కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రత్యేక ప్రణాళికలతో ముందుకు వెళ్తుందన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు పోతుల లోవరాజు,బత్తుల గోపి,దూలం శ్రీరాంబాబు,దేవర రాజు,సచివాలయం సిబ్బంది, వ్యవసాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేడే రాజ్యాంగ దినోత్సవం ఎందుకు జరుపుకుంటారు..?

సివిక్స్ లెక్చరర్ ఉమశేషారావు వైద్య..










**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 25 (అఖండ భూమి న్యూస్):** జాతీయ దినోత్సవం అ కూడా అంటారు. రాజ్యాంగం రాజ్యాంగ పరిషద్ చే ఆమోదించబడ్డ రోజు నవంబర్ 26, 1949 సంత్సరం ఇది ఆమోదించారు. జనవరి 26,1950 లో అమల్లోకి వచ్చింది.మోడీ ప్రభుత్వం 19, నవంబర్ 2015 న గెజిట్ నోటిఫికెషన్ ద్వారా నవంబర్ 26 రాజ్యాంగ దినోత్సవంగా ప్రకటించింది.11 అక్టోబర్ 2015 ముంబయిలోని బి.ఆర్.అంబేద్కర్ ఒక్క స్మారక విగ్రహానికి శంకుస్థాపన చేస్తూ భారత ప్రధాని నరేంద్ర మోడీ ఈ ప్రకటన చేసినారు. 2021సంవత్సరం అంబేద్కర్ 131 వ జయంతి, రాజ్యాంగ సభ ముసాయిదా కమిటీకి అధ్యక్షత వహించి,రాజ్యాంగం ఒక్క ప్రాముఖ్యతను వ్యాప్తి చేయడానికి,అంబేద్కర్ ఆలోచనలు వ్యాప్తి చేసే ఉద్దేశ్యం తో నవంబర్ ను 26 ఎంచుకున్నారు. జాతీయ న్యాయ దినోత్సవం 2021 నవంబర్ 26 మోదీ ప్రసంగం లోకసభ స్పీకర్ కూడా కార్య క్రమంలో ప్రసంగించారు. దీనికి నేపథ్యం రాజ్యాంగ పీతమహుడిగా పిలువబడే అంబేద్కర్ 14 ఏప్రిల్ 1891. 6డిసెంబర్ 2015 నాటికి అంబేద్కర్ జయంతి 125 వ జయంతి సందర్భం తో పాటు విద్యార్థులు, సామాన్య ప్రజలు రాజ్యాంగం విలువ తెలుపలని ఉద్దేశంతో దీన్ని అధికారికంగా ప్రకటించారు అప్పటినుండి న్యాయ దినోత్సవంగా జరుపుకుంటున్నాం. సంవిధాన్ దివస్, జాతీయ చట్ట దినోత్సవం పేర్లతోను వేడుకలను నిర్వహి స్తున్నాం. భారత రాజ్యాంగం నవంబర్ 26 అమలులోకి వచ్చి 75 సంత్సరాలు అవుతుంది. ఎన్నో ఆటుపోట్లు ఎదురైన అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంలో సామాన్యులు సైతం రాష్ట్రపతులు, ప్రధానమంత్రులు అవ్వడం కాకుండా ప్రజా స్వేచ్ఛకు లిఖిత పూర్వకంగా హక్కులు కల్పించిన రాజ్యాం గం. అనేక రక్షణలు కల్పించి పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్తద్వారా అంతిమంగా ప్రజలే సార్వభౌములు అనే విధానం ప్రకటించింది.1976 సంత్సరం లో 42 వ రాజ్యాంగ సవరణ ద్వారా ప్రవేశిక లేదా పీఠిక "భారత దేశ ప్రజలం అయిన మేము భారతదేశాన్ని సర్వసత్తాక లౌకిక ప్రజాస్వా మ్య గణతంత్ర రాజ్యాంగ ఆమోదించుకున్న చట్టాన్ని అంగీకరిస్తున్నాం.సమగ్ర స్వ రూపాన్ని ఈ పీఠిక విశిధి కారిస్తుంది.కులనికో దేవుడు మతానికి ఒక గ్రంథం ఉంటుం దేమో కానీ ప్రజలందరికీ వర్తిం చే రాజ్యాంగం బాధ్యతగా ప్రతి ఒక్కరు తెలుసు కోవాల్సిందే. పీఠిక లోని అంశాలు బహుళ ప్రచారం లోకి తేవాలి.అది అందరి బాధ్యత.ఒక్కసారి మననం చేసుకోవాలి. అంబే ద్కర్ ఒక వర్గం వాడు కాదు దేశ ప్రజలందరి వాడు ఆయన ఏ లక్ష్యం కోసం ప్రపంచంలో నే అతి పెద్ద లిఖిత రాజ్యాంగం అందించారు. ఆయన ఆశయా లు అమలు జరిగితే చాలు బడుగు బలహీన ,వర్గాలకు న్యాయం జరుగుతుంది. 150 కోట్ల జనాభా లో నేటికి కొందరు కనీస అవసరాలు కూడా తీరని ప్రజలు ఉన్నారు ఉండడ.అవిశేష పరిజ్ఞానం తో రాసిన రాజ్యాంగం మాత్రమే నేటి సమస్యల పరిష్కారానికి మార్గం అరిస్టాటిల్ చెప్పిన మాట ఒక్కటీ గుర్తు చేసుకోక తప్పదు ఉత్తమ ప్రజలు ఉత్తమ రాజ్యం నిర్మిస్తారు.చెడ్డ ప్రజలు చెడ్డ రాజ్యాంగాన్ని నిర్మిస్తారు.రాజ్యాంగం పట్ల అవగాహన బాధ్యతగా తెలు సుకొని వాటి విలువల కు ప్రతి ఒక్కరు బాధ్యత ఉంటేమంచి ఫలితాలుఆశించవచ్చు.ప్రతి ఒక్కరు రాజ్యాంగం చదివి అవగాహన పెంచుకోవాలి.

# విద్యార్థుల పై వార్డెన్స్ నిర్లక్ష్యం చూపుతున్నారు



విద్యార్థుల చేత సొంత పనులు చేపిస్తున్నారు

విద్యార్థులని బెదిరిస్తున్నారు అని ఆరోపణలు

కార్ వాయిస్ చేస్తే హాస్టల్లో ఉంటావు లేకపోతే ఇంటికి



పోతా ఉంటున్నావా వార్డెన్

**మార్కాపురం నవంబర్ 25 (అఖండ భూమి న్యూస్):** ప్రకాశం జిల్లా మార్కాపురం మండలం మార్కాపురం పట్టణంలో సప్తగిరి లార్జ్ వెనుక ఉన్న ఎస్టీ హాస్టల్ నందు వార్డెన్ గా పనిచేస్తున్న శర్భశరీ ఎస్టి హాస్టల్లో చదువుకుంటున్న విద్యార్థులపై నిర్లక్ష్యం గా వ్యవహరించిన వార్డెన్ శర్భశరీ పై విద్యార్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థుల చేత వార్డెన్ అనే హక్కుతో వరి సొంత పనులకి విద్యార్థులను ఉపయోగిస్తున్నారని విద్యార్థులు ఆరోపించారు.

విద్యార్థులు వార్డెన్ పై ఆరోపణలు వార్డెన్ నీ సస్పెండ్ చేయాలి

విద్యార్థులఆవేదన మార్కాపురం పట్టణంలో సప్తగిరి లాడ్జి ఎనక ఎస్టీ హాస్టల్ నందు నివసిస్తున్న విద్యార్థుల పై ఎస్టీ హాస్టల్ వార్డెన్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ వారి సొంత పనులకు కూడా ఉపయోగిస్తూ కార్ వాషింగ్ బయట చేపిస్తే 350 రూపాయలు తీసుకుంటున్నారని హాస్టల్లో ఉన్న విద్యార్థుల చేత తన కారు తుడవమని కార్ కడగమని వాషింగ్ చేయిస్తూ నాడు ఒకవేళ విద్యార్థులు వాచ్ చేయము అని ఖండిస్తే విద్యార్థులని కొడుతూ, అసభ్యకరమైన మాటలు మాట్లాడుతూ గోడకుర్చీ ఏమంటూ హింసిస్తున్నారని ఆరోపణలు. విద్యార్థులకు సరైన సౌకర్యాలు కల్పించాలని అంటున్నారు. అప్పటికి విద్యార్థులు చేయము మేము విద్యార్థులము అని న్యాయంగా ఖండిస్తే వాడెన్ బెదిరింపులు చర్యలు చేస్తున్నట్టు నా సంగతి మీకు తెలియదు తెలిసినవారిని అడగండి అంటూ విద్యార్థులని బేదిరిస్తున్నారని ఆరోపణలు...

విద్యార్థులపై ప్రభుత్వం ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి చూపాలి

ప్రభుత్వం విద్యార్థులపట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని చెబుతున్నా ఏదో చోట వారికి సమస్యలు ఎదురవుతున్నాయి. కొందరికి బయటకు వెళితే ఇబ్బందులు ఎదురైతే, మరికొందరు విద్యార్థులకు వారు ఉంటున్న హాస్టల్ లో సమస్యలు ఉన్నాయని ఉన్నతాధికారులను ఆశ్రయిస్తున్నారు.

# సమైక్యతకు నాంది పలికిన సర్దార్ వల్లభాయ్ పటేల్

బాపట్ల ఎం పి తెన్నేటి కృష్ణ ప్రసాద్

శ్రీ వెలగపూడి రామకృష్ణ స్మారక కళాశాల లో








**బాపట్ల జిల్లా క్రైమ్ బ్యూరో ఐదుగు కృష్ణ నవంబర్ 25 (అఖండ భూమి న్యూస్):** సమైక్యతకు నాంది పలికిన సర్దార్ వల్లభాయ్ పటేల్ అని లోకసభ పానెల్ స్పీకర్ బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్ అన్నారు భారత ప్రభుత్వం యువజన వ్యవహారాలు మరియు క్రీడా మంత్రిత్వ శాఖ మై భారత్ గుంటూరు శ్రీ వెలగపూడి రామకృష్ణ స్మారక కళాశాల సంయుక్త ఆద్వర్యం లో మంగళవారం బాపట్ల జిల్లా నగరం మండల కేంద్రంలోని శ్రీ వెలగపూడి రామకృష్ణ స్మారక కళాశాల లో సర్దార్ 150 ఐక్యత జిల్లా స్థాయి పాదయాత్ర విజయవంతంగా నిర్వహించారు లోకసభ పానెల్ స్పీకర్ బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్ ఎస్ వి ఆర్ ఎం కాలేజ్ సెక్రటరీ కరెస్పాండెంట్ బుచ్చయ్య చౌదరి వైస్ ప్రెసిడెంట్ ఎన్ వి కె ప్రసాద్ ప్రిన్సిపాల్ డా హరికృష్ణ అనగాని రేపల్లె నియోజక వర్గ జన సేన పార్టీ పి ఓ సి మత్తి భాస్కరరావు నగరం మండల తహసీల్దార్ జి నాంచారయ్యడీ ఈ ఓ పీ అనంత్ కశ్యప్ వీ ఆర్ ఓ జీ శ్యామ్ కుమార్ అతిథులు సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ చిత్ర పటానికి పూల మాలలతో ఘన నివాళులు అర్పించడంతో కార్యక్రమం ప్రారంభం కాగా లోకసభ పానెల్ స్పీకర్ పార్లమెంట్ సభ్యులు జెండా ఊపి ర్యాలీ ని ప్రారంభించారు కార్యక్రమం లో బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ ఉక్కుమనిషిగా చరిత్ర కెక్కిన సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ సాహసోపేతమైన నిర్ణయాలే దేశాన్ని ఐక్యం చేశాయి అని అన్నారు భారత తోలి హోమ్ శాఖ మంత్రిగా సర్దార్ వల్లభాయ్ పటేల్ 565 సంస్థానాలను విలీనం చేసిన గొప్ప నాయకుడు అని అన్నారు సర్దార్ వల్లభాయ్ పటేల్ కేవలం నాయకుడే కాదని, దేశ ఐక్యతకు చిహ్నం అన్నారు. ధైర్యం, దేశభక్తికి ప్రతీక అని, ఆయన త్యాగం, కర్తవ్య నిబద్ధత, దృఢ సంకల్పం భారత యువతకు ప్రేరణ అన్నారు. ఎస్ వి ఆర్ ఎం కాలేజ్ కరెస్పాండంట్ ఎన్ వి కె ప్రసాద్ మాట్లాడుతూ సర్దార్ పటేల్ ఆధునిక భారత దేశానికీ పునాదులు వేయడానికి అ విశ్రాంతం గా కృషి చేశారని కొనియాడారు. మేరా యువ భారత్ గుంటూరు జిల్లా ఉప సంచాలకులు కిరణ్మయి దేవిరెడ్డి మాట్లాడుతూ సర్దార్150 యూనిటీ మార్చ్ మై భారత్ గుంటూరు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలిపారు ఆద్యంతం కోలాహలం గా ప్లకార్డ్ల ప్రదర్శన తో జరిగిన ఈ యూనిటీ మార్చ్ లో విద్యార్థిని విద్యార్థులు ఉత్సాహంగా నినాదాలతో ముందుకు సాగారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న అందరూ ఆత్మా నిర్భర్ భారత్ ప్రతిజ్ఞను అందరూ చేశారు.

# రైతును రాజును చేసేందుకు ఐదు విధానాలతో కార్యాచరణ

గోళ్ళవిడిపి గ్రామంలో రైతన్నా మీకోసం కార్యక్రమం

టిడిపి ఇన్చార్జి ఎరిక్షన్ బాబు




**యర్రగొండపాలెం నవంబర్ 25 (అఖండ భూమి న్యూస్):** రైతన్న మీకోసం వారోత్సవాలు ప్రారంభం. ఎర్రగొండపాలెం మండలంలో అన్ని రైతు సేవ కేంద్రాల పరిధిలో రైతన్న మీకోసం వారోత్సవాలు ప్రారంభం అయ్యాయి. ఈ కార్యక్రమం ఈనెల 24 నుండి 29 వరకు జరుగుతుంది. డిసెంబర్ మూడో తేదీన గ్రామస్థాయిలో వర్క్ షాప్ నిర్వహించి రబీ 2025- 26, ఖరీఫ్ మరియు రబీ 2026-27 యాక్షన్ ప్లాన్ ప్రతి రైతుకు తయారు చేయడం జరుగుతుంది. ఈ వారం పాటు జరిగే వారోత్సవాలలో గ్రామస్థాయి సిబ్బంది అయినటువంటి రైతు సేవ కేంద్ర సిబ్బంది, గ్రామ రెవెన్యూ అధికారి, గ్రామ ఇంజనీరింగ్ అసిస్టెంట్, గ్రామ ఎనర్జీ అసిస్టెంట్, అభ్యుదయ రైతు, ప్రకృతి వ్యవసాయం సిబ్బంది కలిసి ఒక బృందం గా ఏర్పడి గ్రామ స్థాయిలో ప్రతి రైతు కుటుంబం వద్దకు వెళ్లి ప్రభుత్వం రైతుల కోసం అమలు చేస్తున్న పథకాలు వివరించడం, రసాయనిక ఎరువులు వాడకం తగ్గించి ప్రకృతి వ్యవసాయం వలన కలిగే ప్రయోజనాలు వివరిస్తూ, ప్రకృతి వ్యవసాయం వైపు రైతులు ముగ్గ చూపే విధంగా చేయడం, రైతుల వద్ద ఏంత్ర పరికరాలు వాడుకలో ఉన్నాయి వారికి అవసరమైన యంత్ర పరికరాలు గురించి తెలుసుకొని ప్రభుత్వానికి తెలియజేయడం మరియు రైతుల వద్ద నుండి సలహాలు సూచనలు తీసుకుని ప్రభుత్వానికి తెలియజేయడం జరుగుతుంది. దీనిలో భాగంగా ఎర్రగొండపాలెం సహాయ వ్యవసాయ సంచాలకులు వెంకటరమణ ఎం.పి.డి.వో శ్రీనివాసరావు ఎర్రగొండపాలెం ఉద్యాన అధికారి పి ఆదిరెడ్డి ఆధ్వర్యంలో గోళ్ళవిడిపి గ్రామంలో రైతన్నా మీకోసం కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన యర్రగొండపాలెం నియోజకవర్గ సమన్వయకర్త గూడూరి ఎరిక్సన్ బాబు మార్కెట్ కమిటీ చైర్మన్ చేకూరి సుబ్బారావు , మండల తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు చిట్యాల వెంగల్ రెడ్డి మండలంలోని ముఖ్య నేతలు కలిసి గోళ్ళవిడిపి గ్రామంలో ఇంటింటికి తిరిగి రైతన్న మీకోసం వారోత్సవాల్లో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎరిక్సన్ బాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రానున్న ఐదు సంవత్సరాలలో రైతును రాజును చేసేందుకు ఐదు విధానాలతో కార్యాచరణ అమలు చేస్తున్నారు. అవి నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్స్, ఫుడ్ ప్రాసెసింగ్, మరియు ప్రభుత్వం నుంచి మద్దతు. ఈ ఐదు విధానాలతో రైతులను సంక్షోభం నుంచి సంక్షేమం దిశగా అడుగు వేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. రైతులకు పెట్టుబడి సాయం గా అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకం కింద రెండు విడుతలల్లో 14 వేల రూపాయలు ఇవ్వడం జరిగింది. అదేవిధంగా సూక్ష్మ బిందు సేద్యం ద్వారా రైతులకు 90 శాతం రాయితీపైన డ్రిప్పులు మరియు స్ప్రింక్లర్లు ఇవ్వడం జరిగింది. ముందు కూడా రైతులకు ఎంతో తోడ్పాటును అందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, గ్రామ నాయకులు మరియు రైతులు పాల్గొన్నారు.

# "రైతన్నా మీ కోసం"ఎ గంగవరం మండలంలో రైతు సమస్యల పరిష్కార యజ్ఞం దూకుడుగా

ఒక్కరోజులో 10 గ్రామాల్లో భారీ సర్వే 734 కుటుంబాల డాటా నమోదు

ఇంకా 5423 రైతు కుటుంబాల వివరాలు సేకరణలో భాగంగా"



**రంపచోడవరంనియోజకవర్గం, నవంబర్ 25 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా గంగవరం మండల వ్యాప్తంగా ప్రభుత్వం చేపట్టిన "రైతన్నా%"% మీ కోసం" కార్యక్రమం ఈరోజు విశేష స్పందనతో కొనసాగింది. రైతుల గుండెచప్పుడు విని, వారి సమస్యలను నేరుగా తెలుసుకుని వెంటనే పరిష్కార దిశగా చర్యలు తీసుకోవడం లక్ష్యంగా ఈ కార్యక్రమం ప్రారంభ దశలోనే ప్రజాదరణ సంపాదిస్తుంది. ఈ శ్రేణిలో చిన్నంపాలెం, ఆర్.డి.పురం, ఏటిపల్లి, వేములోవ, దొరమామిడి, ఎండపల్లి, జియ్యం పాలెం, గంగవరం, ఎర్రంపాలెం, కరకపాడు గ్రామాల్లో బృందాలు ఇంటింటికీ వెళ్లి రైతులతో సమావేశమై వారి సమస్యలను నమోదు చేశాయి. ఈరోజు సర్వే ముఖ్యాంశాలు మొత్తం లక్ష్యం: 6157 రైతు కుటుంబాలు ఈరోజు నమోదు చేసినవి: 734 కుటుంబాలు వివరాలు ఇంకా నమోదు చేయవలసినవి: 5423 కుటుంబాలు వ్యవసాయం, పశుసంవర్ధక, విద్యుత్, రెవెన్యూ వంటి విభాగాలకు సంబంధించిన చిన్న%-%చితకా సమస్యలనుంచి పెద్ద సమస్యల వరకు అన్నింటినీ నేరుగా కార్యక్రమం టీమ్ దృష్టికి తీసుకురావాలని అధికారులు రైతులకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి కే. విశ్వనాథ్ మాట్లాడుతూ "ప్రతి రైతు కుటుంబ సమస్య మా దృష్టికి రావాలి. ఎవరు కూడా వెనుకబడకుండా తమ సమస్యలను ఈ సర్వే ద్వారా వెంటనే పరిష్కరించుకునే అవకాశం ఇది. రైతన్నా%"% మీ కోసం' కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి" అని అన్నారు. రేపటి సర్వే జరగబోయే గ్రామాలు నెల్లిపూడి,దొడ్డిపాలెం,చిడిపాలెం ,బైసపల్లి,పెదగర్లపాడు, ఈ-రామవరం,ఓజబంద,గంగవరం, సూరంపాలెం,బ్రహ్మమిడి రైతుల నిత్య సమస్యలను గ్రామాలలో వెళ్లి నమోదు చేసి పరిష్కారం చూపాలనే ప్రభుత్వ సంకల్పంతో ఈ కార్యక్రమం మండలం మొత్తం ఉత్సాహభరిత వాతావరణాన్ని సృష్టించింది.

## శ్రీ స్వామి అమ్మవార్ల హుండీ లెక్కింపు



**శ్రీశైలం నవంబర్ 25 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైల దేవస్థానానికి (25.11.2025,న జరిగిన కార్తికమాస హుండీల లెక్కింపు ద్వారా దేవస్థానానికి మొత్తంరూ. 7,27,26,400 / నగదు రాబడిగా లభించింది. కార్తీకమాసంలో ఇంత అధికమొత్తంలో హుండీ రాబడిగా లభించడం ఇదే మొదటిసారి కావడం విశేషం. కాగా ఈ హుండీల రాబడిని భక్తులు గత 33 రోజులలో 23.10.2025 నుండి 24.11.2025 వరకు సమర్పించడం జరిగింది. కాగా గత సంవత్సర కార్తీకమాసంలో రూ. 5,96,92,376/-లు రాబడిగా లభించడం జరిగింది. గత సంవతర్సరం కార్తీకామసంకంటే ఈ సంవత్సరం కార్తీకమాసంలో రూ.1,30,34,024లు అధిక రాబడిగా లభించడం విశేషం. అలాగే ఈ హుండీలో 117 గ్రాముల 800 మిల్లీగ్రాముల బంగారు, 7కేజీ 230 గ్రాముల వెండి లభించాయి. అదేవిధంగా 646,యుఎస్ఏ డాలర్లు,120 యు.ఏ.ఈ దిర్హమ్స్,85,సౌదిరియాల్స్,136,కత్తార్ రియాల్స్,30 సింగపూర్ డాలర్లు, 85,ఇంగ్లాడ్ పౌండ్స్ 200,ఓమన్ బైంసా, 25,ఆస్ట్రేలియా డాలర్లు మొదలైన విదేశీ కరెన్సీ కూడా ఈ హుండీల లెక్కింపులో లభించాయి. పటిష్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య సీసీ కెమెరాల నిఘాతో ఈ లెక్కింపును చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమములో కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాసరావు, డిప్యూటీ కార్యనిర్వహణాధికారి ఆర్. రమణమ్మ, పలు విభాగాల యూనిట్ అధికారులు, పర్యవేక్షకులు,సిబ్బంది,శివసేవకులు మరియు దేవదాయ శాఖ ఇన్ స్పెక్టర్ హరిచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైల దేవస్థానంలో నందీశ్వరస్వామికి విశేషపూజ



**శ్రీశైలం నవంబర్ 25 (అఖండ భూమి న్యూస్):** లోక కల్యాణం కోసం దేవస్థానం నందీశ్వర స్వామికి శనగల బసవన్న స్వామివారికి విశేషార్చనలను నిర్వహించనున్నది. ప్రతి మంగళవారం మరియు త్రయోదశి రోజున దేవస్థానసేవగా సర్కారీసేవగా,ఈ కైంకర్యం జరిపించబడుతోంది. ప్రదోషకాలంలో అనగా సాయంసంధ్యాసమయంలోఈ విశేషపూజలు నిర్వహించడం జరుగుతోంది. ఈ విశేషార్చనలో ముందుగా లోకక్షేమాన్ని కాంక్షిస్తూ దేశం శాంతిసౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రకృతి వైపరిత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, పాడి సమృద్ధిగా ఉండాలని, జనులకు ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాలమరణాలు రాకుండా ఉండాలని, దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, జనులందరూ సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు, వేదపండితులు సంకల్పాన్ని చెప్పడం జరుగుతుంది. అనంతరం కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకుమహాగణపతిపూజను జరిపించబడుతుంది. ఆ తరువాత నందీశ్వరస్వామికి శాస్త్రోక్తంగా పంచామృతాలతోనూ, ఫలోదకాలతో హరిద్రోదకం, కుంకుమోదకం, గంధోదకం, భస్మోదకం, రుద్రాక్షోదకం, బిల్వోదకం, పుష్పోదకం,సువర్ణోదకం మరియు మల్లికాగుండంలోనిశుద్ధజలంతో అభిషేకం నిర్వహిస్తారు. తరువాత నందీశ్వరస్వామికి అన్నాభిషేకం నిర్వహించబడుతుంది. వృషభసూక్తం మొదలైన వేదమంత్రాలతోశాస్త్రోక్తంగా ఈ విశేషాభిషేకాన్ని చేయడం జరుగుతుంది. తరువాత నందీశ్వరస్వామివారికి నూతనవస్త్ర సమర్పణ, విశేషపుష్పార్చనలను చేస్తారు. అనంతరం నానబెట్టిన శనగలను నందీశ్వరస్వామికి సమర్పించడం జరుగుతుంది. చివరగా స్వామికి నివేదన సమర్పించబడుతుంది.

## రాజకీయాల్లో నిజాయితీగల నాయకుడు ముద్రగడ జనసేన నేత ఆమంచి స్వాములు



**ప్రత్తిపాడు (అఖండభూమి న్యూస్ నవంబర్ 25):** రాజకీయాల్లో నేటికీ నీతి నిజాయితీ గల నాయకుడిగా గుర్తింపు పొందిన వ్యక్తి ముద్రగడ పద్మనాభం అని జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఆమంచి స్వాములు అన్నారు. కిర్లంపూడి లో మంగళవారం మాజీ మంత్రి వైసిపి పిఏసి నాయకులు ముద్రగడ పద్మనాభం ను జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఆమంచి స్వాములు, నెంబర్ వన్ ఛానల్ ఎండి మంచాల సుధాకర్ నాయుడు కలిశారు. ముద్రగడ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని ముద్రగడతో కొంతసేపు ఏకాంతంగా గడిపారు. జనసేన నాయకులు ఆమంచి స్వాములకు, మంచాల సుధాకర్ నాయుడు కు ప్రతిపాడు నియోజకవర్గ వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు స్వాగతం పలికారు. ఆమంచి స్వాములు మాట్లాడుతూ ముద్రగడ సంపూర్ణ ఆరోగ్యంతో ఆరోగ్యంగా ఉండి ప్రజాక్షేత్రంలో ప్రజలకు సేవలు అందించాలని ఆకాంక్షించారు. రాష్ట్ర రాజకీయాల్లో కొన్ని దశాబ్దాల కాలం నుండి ముద్రగడ కుటుంబానికి రాష్ట్ర రాజకీయాల్లో ఒక ప్రత్యేకమైన గుర్తింపుందన్నారు. ఈ కార్యక్రమంలో తోట రామకృష్ణ గౌతు స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఉభయగోదావరి జిల్లాల యువజన విభాగం విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొన్న ముదునూరి





**ప్రత్తిపాడు,(అఖండభూమి న్యూస్ నవంబర్ 25):** రాష్ట్రంలో విద్యార్థులు,నిరుద్యోగ యువతను కూటమి ప్రభుత్వం మోసం చేసిందని ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి నేత,నరసాపురం పార్లమెంట్ పరిశీలకులు ముదునూరి మురళి కృష్ణం రాజు అన్నారు.మంగళవారం పశ్చిమగోదావరి జిల్లా తణుకు నియోజకవర్గంలో ఏలూరు పార్లమెంట్ ఇంచార్జ్,రాష్ట్ర యువజన విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ కారుమూరి సునీల్ కుమార్ అధ్యక్షతన వైసీపీ ఉభయ గోదావరి జిల్లాల యువజన విభాగం విస్తృతస్థాయి సమావేశం జరిగింది.ఈ సమావేశంలో నరసాపురం పార్లమెంట్ పరిశీలకులు ముదునూరి మురళీకృష్ణంరాజు,రాజానగరం మాజీ ఎమ్మెల్యే,రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు జక్కంపూడి రాజా,మాజీ మంత్రి తణుకు నియోజకవర్గ ఇన్చార్జ్ కారుమూరి వెంకట నాగేశ్వరరావు తదితరులు మాట్లాడుతూ పార్టీలో యువజన విభాగం నాయకులు కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న విద్యార్థులు,నిరుద్యోగుల వ్యతిరేక విధానాలపై ప్రజల్లోకి తీసుకు వెళ్లడంతో పాటు గ్రామస్థాయిలో యువకులను చైతన్యవంతులను చేయాలని పిలుపునిచ్చారు.ప్రధానంగా విద్యార్థులకు సంబంధించిన అంశాలపై కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై పోరాడేందుకు కార్యాచరణ సిద్ధం చేయాలని యువజన విభాగం నేతలు చర్చించుకున్నారు.ముఖ్యంగా విద్యార్థుల సమస్యలు,నిరుద్యోగ భృతి, నిరుద్యోగం వంటి వాటిపై పూర్తి స్థాయి అధ్యయనం చేసి ఆందోళన చేపట్టేందుకు కార్యాచరణ సిద్ధం చేయనున్నారు.ఈ కార్యక్రమంలో ఉభయ గోదావరి జిల్లాల యువజన విభాగం అధ్యక్షులు ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రమాదాలు లేని బాపట్లగా చూడాలి

ఫ్రెండ్స్ ఆదర్శ యూత్



**బాపట్ల జిల్లా క్రైమ్ బ్యూరో బడుగు కృష్ణ నవంబర్ 25 (అఖండ భూమి న్యూస్):** బాపట్ల ప్రమాదాలు జరగని బాపట్లగా ప్రతి ఒక్కరూ తీర్చిదిద్దాలని ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ గౌరవాధ్యక్షులు వేజెండ్ల శ్రీనివాసరావు అన్నారు.బాపట్ల కర్లపాలెం రహదారిలో సభ్యులు బీమా కోటేశ్వరరావు ఆర్థిక సహకారంతో ప్రమాదాల నివారణకు ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డును మంగళవారం జంక్షన్ వద్ద ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వేజెండ్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇటీవల కాలంలో అత్యధిక సంఖ్యలో జాతీయ రహదారులపై రోడ్డు ప్రమాదాలు జరుగుతూ ప్రజలు మరణిస్తున్నారని రోడ్డు ప్రమాదాల నివారించడానికి ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో కొంతమేర హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తూ, ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. బాపట్లలో నాలుగు వైపులా ప్రమాదాలు జరగకుండా తమ వంతు బాధ్యతగా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తూ ప్రజలలో మరింత అవగాహన కల్పిస్తున్నామన్నారు. పోలీసుల మోటార్ వాహనాల తనిఖీ అధికారులు నిరంతరం రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు కృషి చేస్తున్నారని అందులో భాగంగా ఆర్గనైజేషన్ సభ్యులు బీమా కోటేశ్వరరావు ఆర్థిక సహాయంతో బాపట్ల కర్లపాలెం రహదారిలో హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశామని చెప్పారు బీమా కోటేశ్వరరావును ఆయన అభినందించారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బండ్రెడ్డి గోపి కార్యదర్శి బత్తుల సురేష్ సంయుక్త కార్యదర్శి బొగ్గవరపు శివ,కోశాధికారి జోగి సువర్ణరాజు విన్నకోట శ్రీనివాసరావు బండ్రెడ్డి అంకమ్మ రావు పెద్దమల్లు శ్రీకాంత్ సుబ్బారావు మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు

## సత్తా చాటిన ధర్మవరం శ్రీ ప్రతిభ విద్యాలయ విద్యార్థినీలు

అభినందించిన అధినేత దాసం శేషారావు





**ప్రత్తిపాడు, నవంబర్ 25 (అఖండ భూమి న్యూస్):** భేటీ బచావో %-%భేటీ పడావో కార్యక్రమంలో భాగంగా అంతర్జాతీయ బాలల హక్కుల వారోత్సవాల సందర్భంగా జిల్లా శిశు సంక్షేమం మరియు మహిళా అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన క్షేత్రస్థాయి అవగాహన కార్యక్రమంలో ప్రత్తిపాడు మండలం ధర్మవరంలో ఉన్న శ్రీ ప్రతిభ విద్యాలయ విద్యార్థినులు మేడిబోయిన దేవి ఐశ్వర్య మరియు కొప్పన చంద్రిక ఎంపికై కలెక్టర్ సగిలి షన్మోహన్,ట్రైనీ కలెక్టర్ మరియు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ చేతుల మీదుగా ధ్రువ పత్రాలు అందుకున్నారు.మంగళవారం పాఠశాలకి వారికి వచ్చిన మెమెంటో మరియు మెరిట్ సర్టిఫికేట్ను అధినేత దాసం శేషారావుకి అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు బాలలలో అవగాహన,అనుభవాన్ని పెంపొందిస్తాయన్నారు.ఈ కార్యక్రమంలో ఏవో నాగేశ్వరరావు, ప్రధానోపాధ్యాయులు దాకే సత్యనారాయణ,లీడ్ కోఆర్డినేటర్ ముద్దు రాణి,ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు,జువ్వల స్వామి,చోడిశెట్టి మనీషా,నల్లా నూకరాజు తదితరులు విద్యార్థినీలను అభినందించారు.

## "అన్నదాత సుఖీభవ" రైతు బాటలో నడుస్తున్న సేవా యజ్ఞం

ఇంటింటికీ వెళ్లి రైతుల సమస్యల సర్వే శరభవరం పంచాయతీలో రెండో రోజు కార్యక్రమం ఘనంగా





**రంపచోడవరం నియోజకవర్గంలోని, నవంబర్ 25 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా దేవీపట్నం మండలం శరభవరం పంచాయతీలో, "అన్నదాత సుఖీభవ" కార్యక్రమం రెండవ రోజు మంగళవారం విజయవంతంగా కొనసాగింది. రైతుల సంక్షేమం, వ్యవసాయ పంటలకు న్యాయమైన విలువ, రైతుల హక్కుల పరిరక్షణ లక్ష్యంగా సచివాలయ సిబ్బందితో కలిసి ఇంటింటికీ వెళ్లి రైతుల వివరాలు నమోదు చేస్తూ సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి రైతు ఇంటికి ప్రత్యేకంగా వెళ్లి పంట పరిస్థితులు సాగు నీటి లభ్యత ఎరువులు %-% విత్తనాల సమస్యలు పంట నష్టపరిహారం ప్రభుత్వ పథకాల ప్రయోజనాల వినియోగం వంటి కీలక అంశాలపై సమగ్రంగా పరిశీలించారు. కార్యక్రమంలో శరభవరం గ్రామ కమిటీ ప్రధాన కార్యదర్శి జోగి చిన్నకాసు మరియు బూత్ కన్వీనర్ యాంద్ర ఆంజనేయులు పాల్గొన్నారు. రైతులతో ఓపెన్ డైలాగ్ చేస్తూ వారి సమస్యలు, ఆశలు, సూచనలు తెలుసుకొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ "రైతు బాగుపడితేనే గ్రామం బాగుపడుతుంది, గ్రామం బాగుపడితేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది. ప్రతి రైతు సమస్యను ప్రభుత్వానికి చేర్చేలా ఈ సర్వే కొనసాగుతుంది. రైతులకు అందాల్సిన ప్రతి లబ్ధి, ప్రతి పథకం న్యాయంగా అందేలా కృషి చేస్తాం" అని హామీ ఇచ్చారు. గ్రామంలోని రైతులు ఈ కార్యక్రమంపై సంతృప్తిని వ్యక్తం చేస్తూ, పంటలపై ఎదుర్కొంటున్న సమస్యలను పంచుకున్నారు. "అన్నదాత సుఖంగా ఉంటేనే జీవితం సుఖంగా ఉంటుంది" అనే నినాదంతో కార్యక్రమం ఉత్సాహంగా కొనసాగింది.

## శ్రీ సుబ్రహ్మణ్యస్వామివారికి విశేష అభిషేకం



**శ్రీశైలం నవంబర్ 25 (అఖండ భూమి న్యూస్):** లోకకల్యాణం కోసం దేవస్థానం ఆలయప్రాంగణంలోని శ్రీసుబ్రహ్మణ్యస్వామి కుమారస్వామివారికి విశేష పూజలను నిర్వహించడం జరిగింది. ప్రతి మంగళవారం మరియు కృత్తికానక్షత్రం, షష్ఠి తిథి రోజులలో శ్రీ సుబ్రహ్మణ్యస్వామి వారికి ఈ విశేషఅభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానంసేవగా సర్కారిసేవగానిర్వహించబడుతున్నాయి. కుమారస్వామివారికి పూజలు జరపడం వలన లోకకల్యాణమే కాకుండా ప్రతి ఒక్కరికి ఉద్యోగ, వ్యాపార, వ్యవహారాలలో ఆటుపోట్లు తొలగి ఆయా పనులు సక్రమంగా జరుగుతాయి. సుబ్రహ్మణ్యస్వామి అనుగ్రహంతో శత్రుబాధలు, గ్రహపీడలు, దృష్టి దోషాలు మొదలైనవి తొలగిపోతాయి. అలాగే సంతానం కోసం పూజించేవారికి తప్పక సంతానభాగ్యం లభిస్తుందని చెప్పబడుతోంది. ఈ అభిషేకానికి ముందుగా దేశం శాంతిసౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రకృతివైపరీత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, పాడి సమృద్ధిగా ఉండాలని, జనులకు ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాలమరణాలు రాకుండా ఉండాలని, దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, జనులందరూ సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహాగణపతిపూజ జరిపించబడింది. అనంతరం శ్రీసుబ్రహ్మణ్యస్వామివారికి అభిషేకము, అర్చన తరువాత సుబ్రహ్మణ్యస్తోత్ర పారాయణలు చేయబడ్డాయి. సుబ్రహ్మణ్యస్వామి అభిషేకంలో స్వామివారికి పంచామృతాలైన పాలు,పెరుగు,తేనె,నెయ్యి, కొబ్బరి నీళ్ళు మరియు వివిధ పండ్ల రసాలతో అభిషేక కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముఖ్యంగా వివిధ పండ్ల రసాలతో చేసే అభిషేకంతో ఎంతో ఫలితం ఉంటుందని ఆగమాలు చెబుతున్నాయి.

## ఏపీలో కొత్తగా 3 జిల్లాలు, 5 రెవెన్యూ డివిజన్లు ఏర్పాటు




**శ్రీశైలం నవంబర్ 25 (అఖండ భూమి న్యూస్):** సీఎం చంద్రబాబు అధ్యక్షతన జిల్లాల పునర్విభజన, డివిజన్లు, మండలాల మార్పు చేర్పులపై సచివాలయంలో కీలక సమీక్ష జరిగింది. మార్కాపురం, మదనపల్లి, పోలవరం జిల్లాల ఏర్పాటు. రంపచోడవరం కేంద్రంగా పోలవరం జిల్లా ఏర్పాటుకు అంగీకరించారు. అనకాపల్లి జిల్లాలో నక్కపల్లి, ప్రకాశం జిల్లాలో అద్దంకి, మదనపల్లి జిల్లాలో పీలేరు, నంద్యాల జిల్లాలో బనగానపల్లె, శ్రీసత్యసాయి జిల్లాలో మడకశిర రెవెన్యూ డివిజన్లు ఏర్పాటుకు నిర్ణయించారు. కర్నూలు జిల్లా పెద్ద హరివనాన్ని కొత్త మండలంగా ఏర్పాటుకు నిర్ణయం ఆదోని మండలాన్ని విభజించి కొత్త మండలం ఏర్పాటు చేసేందుకు సీఎం ఓకే చెప్పారు. ఇక కొత్త జిల్లాలు, రెవెన్యూ డివిజన్ల ఏర్పాటుకు సంబంధించి ఈ సాయంత్రం ప్రభుత్వం నోటిఫికేషన్ను విడుదల చేయనుంది.

## మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

ప్రభుత్వ విప్ బీర్ల హామీ...





**ఆలేరు నవంబర్ 25.(అఖండభూమి న్యూస్):** రాష్ట్రంలోని మహిళలను కోటీశ్వరులుగా చేయడమే ముఖ్యమంత్రులు రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల ఐలయ్య అన్నారు. మంగళవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని వైఎస్ఎన్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన స్వయం సహాయక సంఘాల మహిళా సభ్యులకు వడ్డీలేని రుణాల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మహిళలకు మొత్తం ?7,49,22,858 రూపాయల వడ్డీ లేని రుణాలను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూమహిళల ఆర్థిక స్వావలంబన, కుటుంబాల అభివృద్ధి ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యం అని అన్నారు. మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దే దిశగా తెలంగాణ ప్రజా ప్రభుత్వం ప్రత్యేక పథకాలతో ముందుకు సాగుతోందని చెప్పారు. రాబోయే రోజుల్లో ప్రతి పథకం మహిళల పేరుమీదే చేరేలా ప్రజా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. మహిళా సంఘాలు బలపడితే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలపడుతుందని ఆశా భావం వ్యక్తం చేశారు. గ్రామీణ స్థాయిలో మహిళలు వ్యాపారాలు, ఉపాధి అవకాశాలు సృష్టించుకునేల తెలంగాణ ప్రభుత్వం పూర్తి స్థాయి సహకారం అందిస్తోందని హామీ ఇచ్చారు. వడ్డీ లేని రుణాలు మహిళల కోసం తీసుకున్న అత్యంత కీలక నిర్ణయాలలో ఒకటని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను విజయవంతంగా అమలు చేస్తోందని వివరించారు. రాష్ట్రంలో ప్రస్తుతం అమల్లో ఉన్న ముఖ్య పథకాలను ఆయన ఈ సందర్భంగా ప్రకటించారు. మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సన్నబియ్యం పంపిణీ, రైతు రుణమాఫీ, ప్రస్తుతం స్వయం సహాయక సంఘాల మహిళలకు వడ్డీ లేని రుణాలు అని అన్నారు. ఇలాంటి సంక్షేమ కార్యక్రమాలు ఒక్క కుటుంబాన్నే కాకుండా, మొత్తం సమాజా ఉన్నతికి తీసుకెళ్తాయని ఆశా భావం వ్యక్తం చేశారు. మహిళల చేతిలో ధనం ఉంటే కుటుంబానికి బలం, రాష్ట్రానికి శక్తి అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళ కార్పొరేషన్ చైర్మన్ బండ్రు శోభారాణి ప్రభాకర్, ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, టిపిసిసి ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, పల్లె శ్రీనివాస్, తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, మహిళా సంఘాల నాయకులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.....

## జేఏసీ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జిలతో నిరసన





**బెల్లంపల్లి నవంబర్ 25 (అఖండ భూమి న్యూస్):** కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడులుగా ప్రవేశపెట్టిన దానికి నిరసనగా మంగళవారం జేఏసీ ఆధ్వర్యంలో శాంతిఖని గని గనిపై నల్ల బ్యాడ్జీలు పెట్టి నిరసన తెలుపడం జరిగినది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కార్మికులను కార్పొరేట్లకు కట్టు బానిసలుగా చేసి ఈ నల్ల చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటివరకు దేశంలోని కార్మిక వర్గం అనుభవించినటువంటి చట్టాలు కార్మికులకు ప్రభుత్వ లేసినటువంటి బిక్ష కాదు వారు పోరాడి అనేక త్యాగాలు చేస్తే వారి పోరాటాలకు లొంగి పాలకవర్గాలు తెచ్చినటువంటి చట్టాలు అవి వాటిలోనూ లోపాలు ఉన్నప్పటికీ కొద్దిగా గొప్పో కార్మిక వర్గానికి ఉపయోగపడే విధంగా ఉండేది కానీ ఈరోజు నరేంద్ర మోడీ ప్రభుత్వం ఆదా నీ అంబానీ లాంటి కార్పొరేట్లకు అనుకూలంగా పారిశ్రామికవేత్తలకు అనుకూలంగా ఈ నాలుగు లేబర్ కోర్డ్లను తీసుకురావడం జరిగిందన్నారు.ఈ చట్టాల్లో ఉద్యోగ భద్రత లేదు,ఫిక్స్ టర్మ్ ఎంప్లాయ్మెంట్ పేరుతో వారి సర్వీస్ కాలాన్ని కుదించడం జరుగుతుందన్నారు. కార్మికుడు తప్పు చేసినప్పుడు మందలించి ఆ తప్పు ఎందుకు చేయాల్సి వచ్చింది అనే సంజయ్ అటువంటి విధానానికి తిలోదకాలు ఇచ్చి నేరుగా ఉద్యోగం నుంచి తొలగించే అటువంటి చట్టాలను దీంట్లో పొందుపరచడం జరిగిందన్నారు. అంతేకాకుండా ఎంతో ప్రజాస్వామ్యంగా పరిశ్రమలు జరుగుతున్న ఎన్నికలను కూడా తమ చెప్పు చేతల్లో పెట్టుకుని యాజమాన్యాల అనుకూలమైనటువంటి పాలకవర్గాలకు అనుకూలమైనటువంటి సంఘాలను రేపు గెలిపించుకొని కార్మిక వర్గం మీద యజమాన్యాలకు ఎక్కి స్వారీ చేయడానికి ఈ చట్టాలు ఉపయోగపడతాయన్నారు. కార్మిక వర్గం తయారైన ఈ నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేసే వరకు జరుగుతున్న పోరాటాలు అగ్ర భాగాన నిలబడి కేంద్ర ప్రభుత్వం రద్దు చేసే వరకు పోరాడాలని కార్మిక సంఘాల ఐక్యవేదిక కార్మిక వర్గానికి పిలుపునిస్తున్నదన్నారు.అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కూడా తెలంగాణ రాష్ట్రంలో ఈ నాలుగు లేబర్ కోర్టులను అమలు చేయబోమని అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపాలని కార్మిక సంఘాల ఐక్యవేదిక డిమాండ్ చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో టిఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.మణిరాం సింగ్ ఐఎఫ్టియు రాష్ట్ర సహాయ కార్యదర్శి, ఎండి.చాంద్ పాషా సింగరేణి గని కార్మిక సంఘం కన్వీనర్,అంబాల మహేందర్ రీజియన్ నాయకులు,ఎం.శంకర్ టిఎన్టియుసి డివిజన్ నాయకులు,బొల్లు మల్లన్న,గైని తిరుపతి తదితరులు పాల్గొన్నారు...

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559

అఖండ భూమి

బుధవారం 26-11-2025

## నన్ను లక్ష్యంగా చేసుకొని, పాలన చేస్తే, దేశాన్ని కదిలిస్తా



**కోల్ కతా నవంబర్ 25. (అఖండభూమి న్యూస్):** బెంగాల్ వ్యాప్తంగా కేంద్ర ఎన్నికల సంఘం ఎస్ఐఆర్ ప్రక్రియ చేపడుతున్న సమయంలో పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ బిజెపి నీ లక్ష్యంగా చేస్తూ సంచలన వ్యాఖ్యలు చేశారు. బెంగాల్లో తనను, తన ప్రజలను లక్ష్యంగా చేసుకొని ఇబ్బందులకు గురి చేస్తే దేశవ్యాప్తంగా వీధుల్లోకి వచ్చి మొత్తం దేశాన్ని కదిలిస్తానని ఈ సందర్భంగా ఆమె బిజెపి పార్టీని, కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించింది. బెంగాల్లో మీరు నన్ను లక్ష్యంగా చేసుకొని, నా ప్రజలపై జరిగే దాడిని వ్యక్తిగత దాడిగా భావిస్తానని స్పష్టం చేశారు. బిజెపి, కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా దేశవ్యాప్తంగా విధుల్లోకి వచ్చి, నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తానని ఈ సందర్భంగా ఆమె హెచ్చరించారు....

## ఎన్ హెచ్ ఆర్ సి పట్టణ ఉపాధ్యక్షులుగా రాజబాబు, అధికార ప్రతినిధిగా శ్యామ్ కుమార్ ల నియామకం....



**కరీంనగర్ నవంబర్ 25. (అఖండభూమి న్యూస్):** జాతీయ మానవ హక్కుల కమిటి (ఎన్ హెచ్ ఆర్ సి) కరీంనగర్ పట్టణ కమిటీ ఉపాధ్యక్షులుగా ధరావత్ రాజాబాబు, అధికార ప్రతినిధిగా మన్నే శ్యామ్ కుమార్ లను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య మంగళవారం నాడు నియామక పత్రాలను అందజేసినట్లు పట్టణ అధ్యక్షులు మేడి విష్ణు ప్రసాద్ చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బలమైన లీగల్ ప్రొసీజర్ తో, ప్రోటోకాల్ తో ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న జాతీయ మానవ హక్కుల కమిటీ రాష్ట్ర, జిల్లా కమిటీల ఆదేశం మేరకు సభ్యులు పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన రాజబాబు, శ్యాం కుమార్ లు మాట్లాడుతూ తమపై నమ్మకంతో తమకు అప్పగించిన పదవులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. నీతి నిజాయితీగా పేద ప్రజల పక్షాన నిలబడి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని చెప్పారు. కరీంనగర్ పట్టణంలో ఎన్ హెచ్ ఆర్ సి ని అన్ని డివిజన్లో కమిటీలను త్వరలో పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కనకయ్య, జిల్లా అధ్యక్షులు ఇమ్మడి ప్రణయ్, ఉపాధ్యక్షురాలు లతారెడ్డి, కరీంనగర్ పట్టణ ప్రధాన కార్యదర్శి అసధ్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్బిఐ ఖాతాదారుల సేవ కేంద్రంలో వెయ్యికి కి 10 దోపిడీ

-పెన్షన్ దారులకు దొబ్బుడే..?

-ముసలి వాళ్ళని జాలి లేకుండా..

-పైగా పది రూపాయలు తీసుకుంటే తప్పేంటి అని ప్రశ్న..?

-అదేంటని అడిగితే గిట్టుబాటు కావడం లేదు తీసేస్తున్నామని సమాధానం..?

-యజమాని వంశీకృష్ణ నిర్వాకం..




**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ నవంబర్ 25 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, పట్టణం టీచర్స్ కాలనీకి వెళ్లే దారిలో ఉన్న యజమాని వంశీకృష్ణ ఎస్బిఐ మినీ కస్టమర్ సర్వీస్ ను గత పది సంవత్సరాల క్రితం ఏర్పాటు చేశారు. ఏటీఎం కార్డులు లేని బాధితులు కస్టమర్ సెంటర్కు ఆసరా, బీడీ పెన్షన్లు, పదివేల వరకు డబ్బు కావాల్సిన సెంటర్ కు అధిక సంఖ్యలో వస్తుండడంతో బ్యాంకు వారు ఇచ్చే కమిషన్ కాకుండా అడ్డదారిలో ఎక్కువ డబ్బు సంపాదించేందుకు పన్నాగం వేసి పెన్షన్లకు వచ్చేవారి నుండి 1000కి ?10 చొప్పున కన్నం వేస్తున్నారు. ముసలి వాళ్ళని కనీస జాలి లేకుండా ఎవరేమైపోతే మనకేంటి లే అనుకుంటూ పది రూపాయల చొప్పున దొబ్బేస్తున్నారు. అదేంటని ప్రశ్నిస్తే గిట్టుబాటు కావడం లేదు, బ్యాంకు వారు కమిషన్ను తగ్గించేశారు, పది రూపాయలు తీసుకుంటే తప్పేంటని పైగా ప్రశ్న..? త్వరలోనే కస్టమర్ పాయింట్ ని తీసేస్తున్నామని సమాధానం..? ఇలా గత పది సంవత్సరాలుగా ఎస్బిఐ వినియోగదారుల వద్ద నుండి దోస్తూనే ఉన్నాడు. టీచర్స్ కాలనీకి వెళ్లే దారిలో ఉన్న ఎస్బిఐ ఖాతాదారుల సేవా కేంద్రం పై బ్యాంకు అధికారులు చర్యలు తీసుకోవాలని వినియోగదారులు కోరుతున్నారు.

## సమాజ విచ్ఛిన్నం కోసం విష ప్రచారాలు చేసేవారే నిజమైన దేశద్రోహులు....





**ఆలేరు నవంబర్ 25. (అఖండభూమి న్యూస్):** ఎవరు ధర్మాన్ని, మతాన్ని అడ్డుపెట్టుకొని దేశాన్ని, దేశ సహజ సంపదలను దొంగ కార్పొరేట్లకు అప్పజెప్పేందుకు కుట్రలు చేస్తున్నారో వారే నిజమైన దేశద్రోహులు. ఎవరి అభిప్రాయం వారు చెప్పే స్వేచ్ఛ ప్రజలకు భారత రాజ్యాంగం ఇచ్చింది అనే విషయాన్ని మరిచి, తమకు నచ్చని వారిపై విష ప్రచారాలు చేస్తూ, పాలకుల తప్పిదాలను కప్పిపుచ్చుతూ, మతం, కులం, ప్రాంతం, దైవాల పేరుతో ప్రజలను మభ్య పెట్టేందుకు కుట్టలు చేస్తున్న వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పలువురు ప్రజాస్వామికవాదులు కోరుతున్నారు. వారు ప్రజల మధ్యలో ఉంటూ ఉద్రేకాలతో జనాన్ని రెచ్చగొట్టి, ఎన్నికలకు ముందు పాలకులు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా దేశాన్ని అన్ని రంగాలలో వెనకబాటుతనానికి గురి చేస్తుంటే, ప్రశ్నించే గొంతులుగా చెప్పుకునే వారి గొంతులు ఎటుపోయాయని నిలదీస్తున్నారు. పాలకులు అనే సేవకులుగా మీ బాధ్యతలను నెరవేర్చకుండా, జనాలను మభ్యపెట్టి, మతం మాటున ప్రజాస్వామ్యాన్ని కూని చేసే నియంతృత్వ పోకడలకు ప్రజలు చమర గీతం పాడాల్సిన ఆవశ్యకతను గుర్తు చేశారు. జనానికి అండగా నిలిచి, నిలదీసే అడవి బిడ్డల్ని పిట్టల్లా కాల్చి, దేశాన్ని, దేశ సహజ సంపదలను కొల్లగొట్టడానికి కుట్రలు చేస్తున్న పాలకులకు, వారికి వంత పాడుతున్న సేవకులు తమ వైఖరిని మార్చుకొని, భవిష్యత్తు తరాలకు దేశ సహజ సంపదను అందించేందుకు కృషి చేయాలని కోరుతున్నారు....

## ఇందిరమ్మ గృహప్రవేశంలో పాల్గొన్న బీర్ల....



**మోటకొండూర్ నవంబర్ 25. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని నాంచారి పేట గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు సబియా కీర్తిశేషులు ఎండీ కరీం కుటుంబానికి చెందిన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశాన్ని ఎమ్మెల్యే స్వయంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరీం మరణం ఎంతో బాధాకరం ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన జీవితకాలం కలగా పెట్టుకున్న సొంత ఇంటి కళ నేడు పూర్తవడంతో ఆయన కల నెరవేరినట్లే అనిపిస్తోందని ఆయన సతీమణి చెప్పిన మాటలను ఎమ్మెల్యే గుర్తుచేశారు. కరీం కుటుంబానికి పూర్తి అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు, అభ్యర్థనలన్నీ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అవసరమైన సహాయం అందేలా చూస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల తాజా మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు....

## డిసెంబర్ 11, 14, 17 తేదీలలో పంచాయతీ ఎన్నికలు



**హైదరాబాద్ నవంబర్ 25. (అఖండభూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా డిసెంబర్ 11, 14, 17 తేదీలలో గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణకు ఎన్నికల కమిషన్ మంగళవారం నాడు నోటిఫికేషన్ విడుదల చేసింది. మూడు దశల్లో పంచాయతీ ఎన్నికల నిర్వహిస్తామని స్పష్టం చేసింది. ఎన్నికల అనంతరం అదే రోజు రెండు గంటల నుండి ఎన్నికల లెక్కింపు ప్రారంభిస్తామని తెలిపింది. 27న తొలి విడత ఎన్నికలకు నామినేషన్ స్వీకరిస్తామని స్పష్టం చేసింది. మంగళవారం నుండే రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమల్లోకి వస్తుందని తెలిపింది.....

## బెల్లంపల్లి పట్టణ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నీ బ్యానర్ ఆవిష్కరణ ఎమ్మెల్యే గడ్డం వినోద్



**బెల్లంపల్లి నవంబర్ 25 (అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం బెల్లంపల్లి పట్టణ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించబోయే క్రికెట్ టోర్నమెంట్ బ్యానర్ను బెల్లంపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం వినోద్ వెంకటస్వామి ఆవిష్కరించారు. ఈ సందర్భంలో ఎమ్మెల్యే వినోద్ మాట్లాడుతూ...బెల్లంపల్లి యువతలో ఉన్న క్రీడాస్ఫూర్తి అభినందనీయమన్నారు. అలాగే చదువుతో పాటు క్రీడలు కూడా మన శారీరక - మానసిక అభివృద్ధికి ఎంతో అవసరమన్నారు.యువత సత్తా చాటుకునేలా ఇలాంటి టోర్నమెంట్లు ఏర్పాటు చేయడం ఎంతో మంచి విషయమన్నారు.క్రీడల్లో పాల్గొనడం ద్వారా యువత మంచి దిశగా కొన సాగుతారన్నారు.మా నుండి క్రీడలకు కావలసిన ప్రోత్సాహం నిరంతరం అందుతుందన్నారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు రత్నం ప్రదీప్,యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు చొప్పరి శ్రీకాంత్,యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ అబ్దుల్ జాబిఈమ్ము,జనరల్ సెక్రెటరీ ఆసమ్ అఖిల్,ఈ టోర్నమెంట్ స్పాన్సర్ చేస్తున్న గుర్రం రాజేష్ గౌడ్ యూత్ కాంగ్రెస్ నాయకులు, క్రీడాకారులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

## స్థానిక సంస్థల ఎన్నికలలో ఎన్నికల రిటర్నింగ్ అధికారుల పాత్ర అత్యంత కీలకము

ఆర్వోల శిక్షణ కార్యక్రమంలో అదన

కలెక్టర్ (రెవిన్యూ) వెల్లడి...



**ఆలేరు నవంబర్ 25. (అఖండభూమి న్యూస్):** స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారుల పాత్ర అత్యంత కీలకమని రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి అన్నారు. మంగళవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జరిగిన స్థానిక సంస్థల స్టేజ్ వన్ అధికారుల శిక్షణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియలో రిటర్నింగ్ అధికారులు నోటిఫికేషన్ ఇవ్వడం మొదలుకొని నామినేషన్ పత్రాలను స్వీకరించడం, నామినేషన్ పత్రాలను పరిశీలించడం, జాబితాను ప్రచురించడం, స్క్రూట్ ని చేయడం నుండి ఓటర్ల తుది జాబితా ప్రచురించే వరకు స్టేజి వన్ అధికారుల పాత్ర చాలా ముఖ్యం అని చెప్పారు. ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారులు తగు జాగ్రత్తలతో విధులను నిర్వహించాలని ఆదేశించారు. ఆలేరు మండలంలోని నాలుగు క్రాస్టర్లకు సంబంధించి, స్టేజ్ వన్ అధికారులు, నలుగురు అసిస్టెంట్ స్టేజ్ అధికారులుగా నియమించబడ్డారని తెలిపారు. కొలనుపాక, శారాజిపేట, కొల్లూరు, గుండ్లగూడెం లలో రిటర్నింగ్ అధికారులు ఆయా గ్రామాలకు సంబంధించి విధులు నిర్వహిస్తారని వివరించారు. నోటిఫికేషన్ నాటి నుండి మూడు రోజులు నామినేషన్లను స్వీకరించాలని సూచించారు. నాలుగవ రోజు ఆ నామినేషన్ల పరిశీలన చేయాలని చెప్పారు. ఆరోజు ప్రభుత్వ తెలుగు దినం ఉన్నప్పటికీ నాలుగో రోజు సాయంత్రం ఐదు గంటల వరకు పరిశీలించాలని అన్నారు. ఏడవ రోజు మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణ అవకాశం ఉంటుందని తెలిపారు. అనంతరం అదేరోజు సాయంత్రం పోటీ చేసే అభ్యర్థుల తుది జాబితా వెలువరించాలని చెప్పారు. ఎన్నికల ప్రక్రియను నిష్పక్షపాతంగా నిర్వహించి, స్థానిక సంస్థల ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఆంజనేయులు, ఎంపీడీవో సత్య ఆంజనేయ ప్రసాద్, ఎన్నికల శిక్షణ అధికారులు దూడల వెంకటేష్, ఎం తిరుపతిరెడ్డి, ఆర్ బోలు వెంకటయ్య, ఆకుల వేణుగోపాల్, దాసరి మంజుల, కే రమాదేవి, శ్రీనివాస్, ఏ ఆర్ ఓ లు చంద్రశేఖర్, కాజా అలీ, శ్రీధర్, కాంతారావు, నాగేశ్వరరావు, మండలంలోని వివిధ గ్రామపంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు....

## ఆల్ ఫోర్స్ జూనియర్ కళాశాల లో విచిత్ర సంఘటన

అధ్యాపకుడు కృష్ణారెడ్డి లైంగిక వేధింపులు..

-వేధిస్తున్నాడని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు..

-బీఆర్ఎస్ పట్టణ యూత్ అధ్యక్షుడు పృథ్వీరాజ్ ఆధ్వర్యంలో ఆందోళన..

-కళాశాల తరగతుల బహిష్కరణ..

-విచారణ చేపట్టిన సీఐ సత్యనారాయణ గౌడ్..





**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ నవంబర్ 25 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, పట్టణంలోని ఆల్ ఫోర్స్ కళాశాలలో అధ్యాపకుడిగా విధులు నిర్వహిస్తున్న కృష్ణారెడ్డి ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న మైనర్ బాలుడిని లైంగికంగా వేధించాడని ఆరోపిస్తూ బీఆర్ఎస్ యూత్ పట్టణ అధ్యక్షుడు పృథ్వీరాజ్ ఆధ్వర్యంలో మంగళవారం కళాశాల ఎదుట మైనార్టీ యువకులతో కలిసి ఆందోళన చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి.. ఆర్మూర్ పట్టణంలో నున్న ఆల్ ఫోర్స్ ఇంటర్ కళాశాలలో 17 ఏళ్ల మైనార్ యువకుడు ఇంటర్ సిఇసి ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. కళాశాలలో కెమిస్ట్రీ బోధించే దివ్యాంగుడైన కృష్ణారెడ్డి సోమవారం రాత్రి పదిన్నరకు విద్యార్థికి ఫోన్ చేసి లైంగికంగా వేధించాడని పేర్కొంటూ పృథ్వీరాజ్ ఆధ్వర్యంలో మైనార్టీ యువకులు కళాశాలకు వచ్చి ప్రిన్సిపాల్ కిరణ్ ను నిలదీశారు. అధ్యాపకుడు కృష్ణారెడ్డి సోమవారం ఉదయం సెలవు పై వెళ్ళాడని, బయట జరిగిన లైంగిక వేధింపుల అంశం తనకు తెలియదని చెప్పారు. అయితే యువకులు కళాశాల అధ్యాపకుడి పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ తరగతులను బహిష్కరించారు. కళాశాల గేటు వద్ద నిలబడి నినాదాలు చేశారు. మైనార్టీ యువకులు పెద్ద సంఖ్యలో రావడంతో కళాశాల వద్ద ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. కళాశాల వద్ద ఆందోళన చేసిన యువకులు పోలీస్ స్టేషన్ కు తరలివెళ్లి లైంగికంగా వేధించిన అధ్యాపకుడి పై పోలీసులకు ఫిర్యాదు చేశారు. స్టేషన్ బయట చర్యలు తీసుకోవాలని నినాదాలు చేశారు. వెంటనే స్పందించిన సీఐ సత్యనారాయణ గౌడ్ పోలీస్ బందోబస్తుతో ఆల్ ఫోర్స్ కళాశాలకు వెళ్లి విచారణ చేశారు. పూర్తిస్థాయిలో విచారణ చేసి చర్యలు తీసుకుంటామని సీఐ హామీ ఇవ్వడంతో యువకులు స్టేషన్ నుంచి వెళ్లిపోయారు. వివరణ ఇచ్చిన ప్రిన్సిపాల్ కృష్ణారెడ్డి పై ఫిర్యాదు రాగానే అధ్యాపకున్ని తొలగించామని, కళాశాలలోని ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదివే మైనర్ యువకుడిని అధ్యాపకుడు లైంగికంగా వేధించినట్లు ఫిర్యాదు వచ్చిందని, వెంటనే కళాశాల గ్రూపులో నుండి తొలగించామని ప్రిన్సిపాల్ కిరణ్ చెప్పారు. ఈ సంఘటన కళాశాలలో జరగలేదని ఆయన వివరణ ఇచ్చారు.

## మహిళలందరికీ చీరలను పంపిణీ చేయాలి....

టీహెచ్ఆర్ డిమాండ్....



**హైదరాబాద్ నవంబర్ 25. (అఖండభూమి న్యూస్):** గత కెసిఆర్ ప్రభుత్వం రాష్ట్రంలోని ప్రతి ఒక్క మహిళకు బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సాకులతో మహిళలకు చీరలు ఇవ్వకుండా మోసం చేస్తున్నారని మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు ఆరోపించారు. మంగళవారం నాడు హైదరాబాదులో ఆయన అఖండ భూమి న్యూస్ ప్రతినిధితో మాట్లాడుతూ గత కేసిఆర్ ప్రభుత్వం ఒక కోటి 30 లక్షల మంది మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తే, ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వం 46 లక్షల మంది మహిళలకు మాత్రమే చీరల పంపిణీ చేస్తున్నారని దుయ్యబట్టారు. కెసిఆర్ హయాంలో ప్రతి బతుకమ్మ పండుగకు మహిళలకు చీరల పంపిణీ చేస్తే రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడిన రెండు సంవత్సరాలలో బతుకమ్మ పండుగలకు చీరల పంపిణీ చేయకుండా ప్రస్తుతం మహిళ సంఘాల గ్రూపులలో ఉన్న మహిళలకే చీరల పంపిణీ చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. రెండు సంవత్సరాలకు గాను ఒక్క చీర ఇచ్చే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలకు చీర సారే పెట్టానని చెప్పడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. చీరతో పాటు బాకీ పడ్డ 60 వేల రూపాయలు ప్రతి మహిళకు ఇస్తే అది నిజమైన సారే అని అంటారని స్పష్టం చేశారు. ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా వెంటనే అమలు చేసి మహిళల మనసు గెలవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సూచించారు....

## సర్పంచ్ ఎన్నికలో బీసీలపై కాంగ్రెస్ కపట ప్రేమ

– తెలంగాణ రాజ్యాధికార పార్టి జిల్లా ప్రధాన కార్యదర్శి సంతోషి..



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 25 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బొక్క సంతోషి మాట్లాడుతూ తెలంగాణలో పంచాయతీ ఎన్నికల రిజర్వేషన్లపై జిల్లాల వారీగా నోటిఫికేషన్లు జారీ అయ్యాయి. జీవో నం.46 ప్రకారం 50% రిజర్వేషన్లతో స్థానాలు ఖరారు చేస్తూ ప్రభుత్వం గెజిట్ విడుదల చేసింది. ఇందులో ఎస్సీ, ఎస్టీ, ల పంచాయతీలు యథాతథంగా ఉండగ, 22% రిజర్వేషన్ మాత్రమే అమలు చేస్తుండటంతో పలుచోట్ల బీసీ రిజర్వేషన్లకు మాత్రమే అన్యాయం జరిగిందని బీసీలకు 46 శాతం రిజర్వేషన్ ఇస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం 22 శాతం ఇచ్చి పబ్బం గడుపుకుంటుందని స్థానిక సంస్థల్లో ఎస్సీ ఎస్టీ బీసీలకు సముచిత న్యాయం కలిపించకుంటే బీసీ రాజ్యాధికార పార్టీ పక్షాన రాష్ట్రవ్యాప్తంగా పోరాటానికి సిద్ధపడతామని బిఆర్ఎస్ కాంగ్రెస్ ప్రభుత్వాలు రెండు కూడా బీసీలపై మాయ మాటలు చెప్పి మోసం చేస్తున్నాయని 42% రిజర్వేషన్ అమలు చేయకుంటే బీసీలు చూస్తూ ఊరుకోరని బీసీలంతా ఏకమైతే రాజ్యాధికారం బీసీల దేనని ఈ విషయాన్ని పెత్తందారులు బడా నాయకులు గుర్తుంచుకోవాలని తెలియజేశారు...

## తృటిలో తప్పిన ప్రమాదం....

ఎమ్మెల్యే, కలెక్టర్లు క్షేమం....



**వేములవాడ నవంబర్ 25. (అఖండభూమి న్యూస్):** ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, సిరిసిల్ల జిల్లా కలెక్టర్ కరీమా అగర్వాల్ లు మంగళవారం నాడు వేములవాడ మున్సిపల్ పరిధిలో ప్రభుత్వం నిర్మిస్తున్న ఇండ్లను పరిశీలించేందుకు వెళ్లగా ఒక్కసారిగా పొంగిన ఫ్లోరింగ్, వెంటనే అప్రమత్తమై పక్కకు జరగడంతో పెద్ద ప్రమాదం తప్పింది.....

## ధర లేక, గిట్టుబాటు ధర కాక రోడ్డుపై పడేసి నిరసన వ్యక్తం చేసిన రైతు....

అదునుగా భావించి ఎత్తుకెళ్లిన ప్రజలు....



**ఆలేరు నవంబర్ 25. (అఖండభూమి న్యూస్):** అనేక వ్యయ ప్రయోసాలకు ఓర్చి పండించిన కొత్తిమీర ధర లేక, అమ్మ లేక, గిట్టుబాటు దొరకాక ఓ రైతు కొత్తిమీరను రోడ్డుపై పడేసి నిరసన వ్యక్తం చేశారు. ఇదే అదునుగా భావించిన ప్రజలు తండోపతండాలుగా వచ్చి కొత్తిమీరను తీసుకెళ్లారు. రైతు పెట్టుబడి పెట్టి, గిట్టుబాటు ధర కాక ఇబ్బందులకు గురవుతూ నిరసన వ్యక్తం చేయడం గమనార్హం.....

## ఇందిరా మహిళా శక్తి చీరాల పంపిణీ చేసిన : భూతరాజు ఆంజనేయులు...!!!



**చండూరు మండలం నవంబర్ 25 (అఖండ భూమి న్యూస్):** చండూరు మండలం గుండ్రపల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి ఆదేశానుసారం మునుగోడు నియోజకవర్గం శాసనసభ్యులు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి నాయకత్వంలో ఇందిర మహిళా శక్తి చీరల పంపిణి కార్యక్రమం నిర్వహించడం జరిగింది... ఈ కార్యక్రమంలో : చండూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ భూతరాజు ఆంజనేయులు, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులు (ఇందిరమ్మ గృహ కమిటీ సభ్యులు)కురుపాటి గణేష్,కాంగ్రెస్ పార్టీ గుండ్రపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు,ఇందిరమ్మ గృహ కమిటీ సభ్యులు కాసాల పాండురంగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తిరుమణి యాదయ్య,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కట్కూరి రంగారెడ్డి,ఇందిరమ్మ గృహ కమిటీ సభ్యులు వందనపు నరేందర్, కాంగ్రెస్ పార్టీ గుండ్రపల్లి గ్రామ శాఖ ఉపాధ్యక్షులు కురుపాటి శ్రీను, యువజన కాంగ్రెస్ చండూరు మండల నాయకులు కురుపాటి నరేష్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎలవర్తి శ్రీను, ముచ్చపోతుల శ్రీరాములు, పట్ల వెంకన్న, తీగల కృష్ణయ్య, గ్రామ ప్రజలు, మహిళలు, రైతులు తదితరులు పాల్గొన్నారు...

## ప్రముఖ వ్యాపారవేత్త గండూరి కృపాకర్ ఆధ్వర్యంలో దైవ సేవకులకు నూతన వస్త్రాల బహూకరణ

రెవ. డా. యం. ప్రభుదాసు (బాప్టిస్ట్) కు ఘన సన్మానం



**సూర్యాపేట ,నవంబర్ 25 (అఖండ భూమి న్యూస్):** సూర్యాపేట పట్టణంలోని మన్నా చర్చ్ లో బిఆర్ఎస్ జిల్లా నాయకులు ప్రముఖ వ్యాపారవేత్త గండూరి కృపాకర్ ఆధ్వర్యంలో సూర్యాపేట నియోజకవర్గంలో పలు చర్చిలలో సేవ చేస్తున్న దైవ సేవకులకు క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని నూతన వస్త్రాలను బహూకరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గండూరి కుటుంబ సభ్యులము మా కుటుంబం రాజకీయాల్లో రాణిస్తూ వస్త్ర వ్యాపార రంగంలో ఉంటూ సామాజిక కార్యక్రమాలు చేస్తూ నిత్యం ప్రజల మధ్యలోనే ఉంటామని మంగళవారం నాడు మన్నా చర్చిలోని బిషప్ సాల్మన్ రాజ్ సమక్షంలో నియోజకవర్గ దైవ సేవకులకు వస్త్రాలు బహుకరించడం ఆనందంగా ఉందని అన్నారు ఈ సందర్భంగా సేవకులను శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రెవ. డాక్టర్ యం. ప్రభుదాసు (బాప్టిస్ట్) సంఘ కాపరికి ఇటీవలే లైఫ్ టైం అచ్చివ్మెంట్ అవార్డు అందుకున్న సందర్భంగా బిషప్ సాల్మన్ రాజు ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రెవ. డా. జాన్ మార్క్, బిషప్ దుర్గం ప్రభాకర్,పాస్టర్స్ పెలోషిఫ్ పట్టణ అధ్యక్షులు పాస్టర్ ఇంజమూరి గాబ్రియల్, సూర్యాపేట నియోజకవర్గ అధ్యక్షులు జలగం జేమ్స్, జాటోత్ డేవిడ్ రాజ్, గుగులోత్ బాలాజీ నాయక్, ధరవత్ లాకు నాయక్,బొక్క ఏలీయా రాజు, యల్క ప్రభాకర్, గుంటూరు బాబురావు,గండమళ్ళ ప్రేమ్ కుమార్,పంది మార్క్,ఏర్పుల క్రిస్టఫర్, రెవ. డి. జాన్ ప్రకాష్,పాస్టర్ రాజు ఉటుకూరి తదితరులు పాల్గొన్నారు.

## అఖిల భారత్ మ్యారేజ్ బ్యూరోస్ వెల్ఫేర్ అసోసియేషన్...!!!



**సూర్యాపేట నవంబర్ 25 (అఖండ భూమి న్యూస్):** అఖిల భారత్ మ్యారేజ్ బ్యూరోస్ వెల్ఫేర్ అసోసియేషన్ తెలంగాణ స్టేట్ ఈరోజు హుజూర్నగర్ డివిజన్ సమీక్ష సమావేశాని సూర్యాపేట జిల్లా అధ్యక్షులు కీసర అరవింద్ రెడ్డి మరియు శీను గార్ల ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా వ్యవస్థాపక అధ్యక్షులు పెరిక అంజయ్య,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కౌసల్య నల్లగొండ జిల్లా అధ్యక్షురాలు చింతల నాగలక్ష్మి వంగూరి నరసింహ పాల్గొన్నారు..ఈ సమావేశానికి సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులు కొండ రవి గారు క్రమశిక్షణ కమిటీ చైర్మన్ లింగమంతులు గౌడ్ గారు రమేష్ గౌడ్ మహిళా అధ్యక్షురాలు సూర్యాపేట జిల్లా వీరమ్మ అనూష తదితరులు పాల్గొని విజయవంతం చేశారు...ఈ సమావేశంలో పాల్గొన్న వారందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు సూర్యాపేట జిల్లా కమిటీ...

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన : ఏబీఎమ్ బీడబ్ల్యుఎ సంఘం..!!!



**నవంబర్ 25 (అఖండ భూమి న్యూస్):** అఖిల భారత్ మ్యారేజ్ బ్యూరోస్ వెల్ఫేర్ అసోసియేషన్ టీజీ ఏబీఎమ్ బీడబ్ల్యుఎ సంఘంలోని పెనుపాడు మండలం అనంతారం గ్రామానికి చెందిన మ్యారేజ్ బ్యూరో సభ్యుడు కారింగుల కృష్ణయ్య అకాల మరణంతో బాధపడుతున్న వారి కుటుంబాన్ని ఓదార్చి నివాళు లు అర్పించిన వ్యవస్థాపక అధ్యక్షులు పెరిక అంజయ్య మరియు ఈ కార్యక్రమంలో పాల్గొన్న సంఘం సభ్యులు వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల కౌసల్య,జిల్లా అధ్యక్షులు కీసర అరవింద్ రెడ్డిలనల్లగొండ జిల్లా అధ్యక్షురాలు చింతల నాగలక్ష్మి,ఉపాధ్యక్షులు కొండ రవి,జనరల్ సెక్రటరీ రమేష్ గౌడ్,క్రమశిక్షణ కమిటీ చైర్మన్ లింగమంతులు గౌడ్,నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి వంగూరి నరసింహ,మహిళా అధ్యక్షురాలు వీరమ్మ అనుష,తదితరులు పాల్గొని నివాళులర్పించారు...

# మాడ్వి హిడ్మా, అమిత్ షా రెండు అభివృద్ధి నమూనాలు

**ఆలేరు నవంబర్ 25. (అఖండభూమి న్యూస్):** అమిత్ షా అభివృద్ధి నమూనా ప్రజలను దోపిడీ చేసి, కొద్దిమంది బడ పెట్టుబడుదారుల, విదేశీ సామ్రాజ్యవాదుల అభివృద్ధికి దోహద్దం చేయడం, ప్రజల ముందు ఎంగిలి మెతుకులు రాల్చి, వారి మధ్య కుల, మతాల పేరు మీద కుక్కల కొట్లాట సృష్టించడం. ఇది అర్ధ భూస్వామ్య, అర్థవలస తరహా అభివృద్ధి నమూనా. ఈస్ట్ ఇండియా కంపెనీ అమలు చేసిన అభివృద్ధి నమూనా కూడా ఇదే. భారతదేశంలో బ్రిటిష్ సామ్రాజ్యం అమలు చేసిన అభివృద్ధి నమూనా ఇదే. నేడు భారతదేశంలో కోసం అమెరికా సామ్రాజ్యవాద అగ్రరాజ్యం తయారుచేసిన అభివృద్ధి నమూనా కూడా ఇదే. భారతదేశంలో ఇప్పటివరకు పాలించిన అన్ని ప్రభుత్వాలు అమలు చేసిన అభివృద్ధి నమూనా సైతం ఇదే. అమిత్ షా అమలు చేస్తున్న అభివృద్ధి నమూనా కూడా ఇదే. ఈ అభివృద్ధి నమూనా అమలు చేయడానికి అమిత్ షా లెక్కలేనంత నల్లధనంతో సామా, దాన, భేద దండోపాయాలు ప్రయోగించి, ప్రజలను పంచించి, ప్రజల ఓట్లు సంగ్రహిస్తాడు. మాడ్వి హిడ్మా అభివృద్ధి నమూనాలో భూమిలేని నిరుపేద రైతులకు భూమి ఇస్తారు. వ్యవసాయ ఉత్పత్తులకు తగిన గిట్టుబాటు ధర చెల్లిస్తారు. ఎరువులు, విత్తనాలు, విద్యుత్, సాగునీరు, ఎరువులు, పురుగుమందులు, వ్యవసాయ పనిముట్లు, డిజిల్, పెట్రోల్ తదితర ధరలను చౌకగా, సులభంగా అందేట్లు చూస్తారు. హిడ్మా అభివృద్ధి నమూనాతో రైతుల కొనుగోలు శక్తి పెరుగుతుంది. అంటే బజారులో కొనేవాళ్లు, అమ్మేవాళ్లు పెరుగుతారు. బజారు పెరుగుతుంది, బజార్లోకి ఇంకా ఎక్కువ సరుకులు తయారు చేసే కారా?నాలు తయారు చేయవలసి వస్తుంది. మూతపట్టిన కారా?నాలను తెరవాల్సి వస్తుంది. ఆ కారణాలలో నిరుద్యోగులకు పని దొరుకుతుంది. నిరుద్యోగులకు పని దొరకడం అంటే వాళ్లు కొనుగోలుదారులు అవుతారు అనడంలో ఎలాంటి సందేహం లేదు. అంటే బజారు మరింత అభివృద్ధి చెందుతుంది. ఈ అభివృద్ధి చక్రం ఇలా తిరుగుతూ ఉంటుంది. అలా భారతీయ సమాజం వికసించి, ఎటువంటి సమాజం ఏర్పడుతుందంటే అప్పుడు ఒక మనిషి రక్తాన్ని మరొక మనిషి పీల్చడానికి అవకాశం ఉండదు. ఆ సమాజంలో అంతిమంగా అందరూ సమానం అవుతారు. అందరూ ఆనందంగా జీవిస్తారు. ఇటువంటి అభివృద్ధి నమూనాలను అమలు చేయడం మొదలుపెట్టిన చైనా, ఉత్తరకొరియా, లావోస్, వియత్నాం వంటి వ్యవసాయ ప్రధాని దేశాల శ్రామికులు, భూమిలేని నిరుపేద రైతుల కొనుగోలు శక్తిని పెంచి, తమ దేశాలను పారిశ్రామికరించుకొని, తమ దేశాలలో పేదరికం, అనారోగ్యం, ఆకలి చావు లేకుండా చేస్తున్నాయి. ఆ విషయం ప్రపంచానికంతా తెలుసు. ఈ రెండు రకాల పరస్పర విరుద్ధ అభివృద్ధి నమూనాలు మన ముందు ఉన్నాయి. ఈ రెండు రకాల అభివృద్ధి నమూనాల మధ్య సుదీర్ఘకాలం యుద్ధం సాగుతోంది. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం (1946 నుండి 52 వరకు). నక్సల్ బరి సాహిత రైతాంగ పోరాటం (1967), శ్రీకాకుళం రైతాంగ పోరాటం (1968 నుండి 69 వరకు) వంటి వాటితో పాటు వేలాది చిన్నచిన్న రైతాంగ పోరాటాలు మన నేలమీద జరిగాయి. వాటన్నిటిలో కలిపి దాదాపు ఒక లక్ష కన్నా ఎక్కువ మంది కమ్యూనిస్టులు ఇప్పటివరకు అమరులు అయ్యారు. వేలాదిమంది ఇప్పటికి జైలలో నిర్బంధితులుగా ఉన్నారు. వేలాది మంది కమ్యూనిస్టులు నేటికీ అజ్ఞాతవాసంలో ఉన్నారు. ఈ అభివృద్ధి నమూనాను విశ్వసించే డజన్ల కొద్ది కమ్యూనిస్టు పార్టీలు దేశంలో నేటికీ క్రియశీలకంగా రకంగా ప్రజల మధ్యలో ఉన్నాయి. వాటిలో కొన్ని ఆశయం కోసం ఆయుధాలు చేతపట్టాయి. మరికొన్ని ఆయుధాలు చేపట్టలేదు. %ఎఆఎఝ% సభ్యుడైన పార్టీ తన అభివృద్ధి నమూనాను అమలు పెట్టేందుకు ఆయుధాలు చేత పట్టింది. యుద్ధం కొనసాగిస్తోంది. మోడీ, అమిత్ షాల ప్రభుత్వం దగ్గర దేశంలో నిరుద్యోగాన్ని అంతం చేసేందుకు నిర్దిష్టమైన గడువు ఏమీ లేదు. ప్రణాళిక సైతం ఏమీ లేదు. అధిక ధరలు, అవినీతి, వడ్డీ వ్యాపారం, ఆక్రమ నిల్వలు, కల్తీ వ్యాపారం, మద్యం వ్యాపారం, జూదం, భయం, ఆకలి, సకాహార లోపం లాంటివి అనేకం ఉన్నాయి. వీటిలో ఏ ఒక్క దాన్ని అంతం చేయడానికి ప్రభుత్వం దగ్గర నిర్దిష్టమైన గడువు లేదు. ఇవి పెరిగిపోవడం వల్ల ప్రజల సమస్యలు ఎడతెగకుండా పెరిగిపోతున్నాయి. మరి వీళ్ల దగ్గర నక్సలిజాన్ని అంతం చేయడానికి మాత్రం కడుగు ఉంది. అమిత్ షా బహిరంగంగా మార్చి 31 వరకు దేశంలో నక్సలిజాన్ని అంతం చేస్తామని ప్రకటించడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమే. సర్దార్ వల్లభాయ్ పటేల్ కూడా సరిగ్గా ఇలాంటి ప్రకటనే చేశారు. తెలంగాణలో సాయుధ పోరాటాన్ని మూడు నెలల్లో అణిచిపారేస్తాం అని, ఆయన చనిపోయిన తర్వాత కూడా తెలంగాణ సాయుధ రైకంగా పోరాటం ముందుకే సాగింది. దాన్ని ఎవరూ అణచివేయలేకపోయారు. కమ్యూనిస్టు పార్టీలోనే విద్రోహర నాయకత్వం ఆ పోరాటాన్ని ఉపసంహరించింది. అయినా తెలంగాణలో నేటికీ నిప్పురవ్వ ఆరిపోలేదు. నక్సల్బరి రూపంలో ఆ నిప్పురవ్వ తిరిగి అంటుకుంది. నేటికీ కూడా ఏదో ఒక రూపంలో కొనసాగుతూనే ఉంది. దాని ఎదుగుదలలో కొన్ని పొరపాట్లు జరిగి ఉండవచ్చు. నేటికీ జరుగుతూనే ఉన్నాయి. మీకు వాటితో ఏకీభవం లేకపోవచ్చు, వామపక్ష శిబిరంలో చాలా చర్చ జరుగుతూనే ఉంది. కానీ ఇక్కడ మనం చర్చించాల్సింది ఆ పొరపాట్ల గురించి కాదు. నేనిక్కడ చెప్పదలచిందల్లా ఆ పోరాటం ఉద్దేశం ఇప్పటికీ అదే అని. అదేమిటంటే నిరుద్యోగ విద్యార్థి, యువజనులకు ఉద్యోగాలు కావాలి. చిన్న దుకాణదారులకు కొనుగోలుదారులు కావాలి. రైతులకు, కార్మికులకు, చేతివృత్తుల వారికి జీవనోపాధి, భద్రత కావాలి. ప్రతి ఒక్కరికి కుల, మత ఘర్షణ చిచ్చు నుండి విముక్తి కావాలి. కష్టజీవులకు పేదరికం నుండి, పీడన నుండి, పోషకాలోపం నుండి, ఆకలి చావుల నుండి విముక్తి కావాలి. ప్రజలందరికీ విద్య, ఆరోగ్యం సమానంగా అందించే వ్యవస్థ కావాలి. ప్రజలకు అధిక ధరలు, నిరుద్యోగం, అవినీతి, అధిక వడ్డీలు, అక్రమ నిలువలు, కల్తీ, మద్యం, జూదం, పరాన్నభుక్కు తత్వం వంటి వాటి నుంచి విముక్తి కావాలి. ప్రజలకు భయం లేని వాతావరణం కావాలి. ఇవన్నీ కావాలంటే ప్రజలు ఏం చేయాలి?. ప్రధానమైన ప్రశ్న అభివృద్ధి గురించి కాదు. అభివృద్ధి నమూనా దేవతను అసలు ప్రశ్న పైన. ఎటువంటి అభివృద్ధి నవనాలు అనుసరించాలి. హిడ్మా అభివృద్ధి నమూనా, అమిత్ షా అభివృద్ధి నమూనా భారత ప్రజానీకం ముందు ఉన్న అతిపెద్ద ప్రశ్న. ఇటువంటి ప్రశ్న అంటే ఒక హిడ్మా ను ఎక్కడికి వేల అనుసరించిన పద్ధతులలో మనకు ఏకీభవం ఉండవచ్చు, ఉండకపోవచ్చు. కానీ భారతదేశం నిరుద్యోగ, విద్యార్థి, యువజనులకు ఉద్యోగం కావాల్సిందే. చిన్న దుకాణదారులకు కొనుగోలు దారులు కావాల్సిందే. దేశంలో పారిశ్రామికరణ జరగవలసిందే. పారిశ్రామికరణ జరగాలంటే భూమిలేని నిరుపేద రైతుల కొనుగోలు శక్తి పెరగాల్సిందే. అందుకోసం దేశంలోని ప్రజలు ప్రజా పోరాటాలకు ముందుకు రావాల్సిందే.....

## ఎన్ హెచ్ ఆర్ సి లో చేరిన విశ్రాంత ఎస్ఐ....



**నిర్మల్ నవంబర్ 25. (అఖండభూమి న్యూస్):** జాతీయ మానవ హక్కుల కమిటీ ప్రజా సమస్యల పరిష్కారం కోసం చేస్తున్న కృషిని గుర్తించి, సంస్థ విధివిధానాలకు ఆకర్షితులై నిర్మల్ జిల్లాకు చెందిన విశ్రాంతి ఏఎస్ఐ ఇస్మాయిల్ ఖాన్ జాతీయ మానవ హక్కుల కమిటీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య సమక్షంలో మంగళవారం నాడు చేరారని నిర్మల్ జిల్లా అధ్యక్షులు ఎంఏ వకీల్ అన్నారు. మహమ్మద్ ఇస్మాయిల్ ఖాన్ పోలీస్ శాఖలో సివిల్ పోలీస్ కానిస్టేబుల్ గా జీవితాన్ని ప్రారంభించి, అంచలంచలుగా ఎదిగి అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్గా విధులను విజయవంతంగా నిర్వహించి, తన పదవికి వన్నెతెచ్చారని కొనియాడారు. ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ఉన్న రోజులలో ఆసిఫాబాద్, బెల్లంపల్లి, లక్షేటి పేట తదితర పోలీస్ స్టేషన్లో నీతి, నిజాయితీగా, విశ్వాసంగా, నిస్వార్ధంగా, నమ్ముకున్న సిద్ధాంతానికి కట్టుబడి పనిచేసిన ఆయన పోలీస్ స్టేషన్కు వచ్చే అన్ని వర్గాల ప్రజలకు న్యాయవ్యవస్థ పై అవగాహన కల్పించి, హక్కులపై జాగృతం చేశారని తెలిపారు. పోలీస్ శాఖలో దాదాపు 36 సంవత్సరాలు విధులను విజయవంతంగా నిర్వహించినందుకు ఆయనకు రాష్ట్ర, ఇలా స్థాయిలో ఉత్తమ అవార్డులను సైతం అందుకున్నారని చెప్పారు. ఇస్మాయిల్ ఖాన్ సేవలను గుర్తించి నిర్మల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించామని ప్రకటించారు. ఈ సందర్భంగా ఇస్మాయిల్ ఖాన్ మాట్లాడుతూ ప్రస్తుతం తనకున్న శేష జీవితాన్ని జాతీయ మానవ హక్కుల కమిటీ రాష్ట్ర అధ్యక్షులు మొగోల్ల భద్రయ్య ఆధ్వర్యంలో పనిచేస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్ర, జిల్లా కమిటీలు ఇచ్చిన ఆదేశాలను అమలు చేస్తానని చెప్పారు. ఎక్కడైనా మానవ హక్కుల ఉల్లంఘన జరిగితే, అన్యాయం జరిగిన స్పందించి, న్యాయం కోసం కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రాజేష్, అధికార ప్రతినిధి సూర్యకాంతి, అదిలాబాద్ జిల్లా అధ్యక్షులు రహిల్ ఖాన్, తదితరులు పాల్గొని ఇస్మాయిల్ ఖాన్ ను

# కిడ్నీలు ప్రమాదంలో ఉంటే కంటిలో కనిపించే సీక్రెట్ లక్షణాలు ఇవే!







మానవ శరీరంలో కిడ్నీలు కీలక పాత్ర పోషిస్తాయి. శరీరంలోని విషాన్ని బయటకు పంపిచడంలో ప్రధాన పాత్ర వహిస్తాయి. అందుకే కిడ్నీల ఆరోగ్యం విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తారు ఆరోగ్య నిపుణులు. అయితే ఇప్పుడున్న జీవన శైలీ, తీసుకుంటున్న ఆహారం కారణంగా చాలా మంది కిడ్నీ ఫెయిల్యూర్ వంటి చాలా సమస్యలను ఎదుర్కొంటున్నారు. అయితే కిడ్నీలు ప్రమాదంలో ఉంటే కళ్లలో పలు లక్షణాలు కనిపిస్తాయంట. అవి ఏవో ఇప్పుడు చూద్దాం.

**ఉబ్బిన కళ్లు :** కళ్లు ఉబ్బడం అనేది కొన్నిసార్లు సహజం. అయితే కంటి నిండా నిద్రపోయినా, కళ్లు ఉబ్బినట్లు అనిపిస్తే.. రోజుల తరబడి ఇలానే జరిగితే కాస్త జాగ్రత్తపడాలి అంటున్నారు ఆరోగ్య నిపుణులు. ఎందుకంటే. కొన్ని సార్లు మూత్రపిండాలు దెబ్బతింటే కూడా కళ్లు ఉబ్బినట్లు కనిపిస్తాయంట. దీనిని ప్రోటీన్యూరియా అంటారంట. అందుకే ఈ విషయంలో కాస్త జాగ్రత్త అవసరం.

**అస్పష్టమైన కంటి చూపు :** మూత్రపిండాలు ప్రమాదంలో ఉంటే కంటి చూపు అస్పష్టంగా కనిపిస్తుందంట. ఎందుకంటే? అధిక రక్తపోటు, మధుమేహం సమస్యలు ఉన్నవారిలో అవి వారి కంటిలోని రక్తనాళాలను కూడా ప్రభావితం చేయడం వలన దృష్టిలో మార్పు వస్తుంది. ఇది మూత్రపిండాలపై కూడా ప్రభావం చూపిస్తుందంట.

**కళ్లు పొడిబారడం :** కళ్లు పొడిబారడం కొన్ని సమయంలో సహజం. కానీ తరచుగా కళ్లు పొడిబారడం, కంటిలో దురద వంటి సమస్యలు తలెత్తే జాగ్రత్తపడాలని చెప్తున్నారు వైద్యనిపుణులు. ఎందుకంటే మూత్రపిండాల సమస్యతో బాధపడే వారిలో కూడా ఈ సమస్య ఉంటుందంట.

**కళ్లు ఎక్కువగా ఎరుపు రంగులోకి మారడం :** కళ్లకు ఏదైనా గాయం అయినప్పుడు లేదా, దుమ్ము ధూళి పడినప్పుడు మాత్రమే కళ్లు ఎరుపు రంగులోకి మారుతాయి. కానీ మీ కళ్లు ఎప్పుడూ ఎరుపు రంగులో ఉంటే మాత్రం తప్పకుండా ఆరోగ్యం విషయంలో జాగ్రత్త వహించాలంట. కళ్లు ఎరుపు రంగులోకి మారడం మూత్రపిండాల వ్యాధికి ప్రధాన కారణం అంటున్నారు నిపుణులు. కిడ్నీ సమస్య ఉన్నవారు రంగులను చూడటంలో కొన్ని సమస్యలు తలెత్తుతాయంటున్నారు ఆరోగ్య నిపుణులు. మూత్రపిండాల సమస్యలు ఉన్న కొంతమందికి కొన్ని రంగులను, ముఖ్యంగా నీలం , పసుపు రంగులను వేరు చేయడం కష్టంగా అనిపించవచ్చు. ఇది ఆప్టిక్ నరాల దెబ్బతినడం లేదా దీర్ఘకాలిక అనారోగ్యం కారణంగా రెటీనాలో మార్పుల వల్ల వస్తుందంట. కిడ్నీ సమస్య ఉన్నవారు రంగులను చూడటంలో కొన్ని సమస్యలు తలెత్తుతాయంటున్నారు ఆరోగ్య నిపుణులు. మూత్రపిండాల సమస్యలు ఉన్న కొంతమందికి కొన్ని రంగులను, ముఖ్యంగా నీలం , పసుపు రంగులను వేరు చేయడం కష్టంగా అనిపించవచ్చు. ఇది ఆప్టిక్ నరాల దెబ్బతినడం లేదా దీర్ఘకాలిక అనారోగ్యం కారణంగా రెటీనాలో మార్పుల వల్ల వస్తుందంట.

# క్రిష్ణగిరిలో ఆకస్మిక తనిఖీలు చేసిన జిల్లా విద్యాధికారి





**క్రిష్ణగిరి నవంబర్ 25 (అఖండ భూమి న్యూస్):** క్రిష్ణగిరి మండలంలో జిల్లా విద్యాధికారి ఎస్.శామ్యూల్ పాల్ మంగళవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. మండల కేంద్రంలోని మోడల్ స్కూల్, కేజీబీవీ గురుకుల పాఠశాల మండల విద్యాశాఖ కార్యాలయంతో పాటు ఎరుకల చెరువు గ్రామంలోని ప్రాథమిక పాఠశాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. క్రిష్ణగిరి మోడల్ స్కూల్ లో ప్రార్థన కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం డిఈఓ పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ పాఠ్యాంశాల బోధన ఇంగ్లీష్, సైన్స్, గణితం తదితర సబ్జెక్టులలో ఏమైనా అనుమానాలు అని అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుత సాంకేతిక పద్ధతులను ఉపయోగించి విద్యార్థులకు పాఠాలను సులభతరంగా అర్థమయ్యేలా బోధించాలని ఉపాధ్యాయులకు ఆయన సూచించారు. డిసెంబర్ 6 నుంచి ప్రారంభమయ్యే వంద రోజుల ప్రణాళికను పగడ్బందీగా అమలు చేసి ప్రతి విద్యార్థి ప్రగతిని పర్యవేక్షిస్తూ పదవ తరగతిలో 100% ఉత్తీర్ణత సాధించేలా విద్యార్థులను తీర్చిదిద్దాలన్నారు. మండల విద్యాశాఖ కార్యాలయాన్ని సందర్శించిన డిఇఓ హాజరు నమోదు తో పాటు పలు రికార్డులను పరిశీలించారు. మండల విద్యాధికారి-1సునంద ఈ నెలలో హాజరు నమోదు చేయకపోవడంతో డీఈఓ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫేషియల్ రికగ్నేషన్ యాప్ ద్వారా హాజరు వివరాలను సేకరించాలని కార్యాలయ సిబ్బందికి డిఇఓ ఆదేశించారు. మండల విద్యాధికారి-1 హాజరు నమోదుపై నిర్లక్ష్యం ఉన్నట్టు విచారణలో తెలిస్తే ఆమెపై శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని డిఇఓ తెలిపారు. మండలంలో ఆకస్మిక పర్యటనకు వచ్చిన జిల్లా విద్యాధికారి శామ్యూల్ పాల్ ను ఎంపీడీవో మోహన్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. కేజీబీవీ పాఠశాలలో డిఇఓ 6వ తరగతి విద్యార్థులకు ఇంగ్లీష్ పాఠాన్ని బోధించి వారిచేత ఇంగ్లీషు పాఠాన్ని చదివించారు. అదేవిధంగా పదవ తరగతి విద్యార్థులకు ఫిజికల్ సైన్స్ పాఠాన్ని బోధించి పాఠంలోని పలు ప్రశ్నలకు విద్యార్థుల నుంచి సమాధానం రాబట్టారు. సైన్స్ ఉపాధ్యాయిని కృష్ణవేణికి విద్యార్థులకు పాఠం అర్థమయ్యేలా బోధించాలని డిఓ పలు సూచనలు సూచించారు. పాఠశాలలో ప్రిన్సిపల్ చైతన్య స్రవంతి విద్యార్థుల బోధన, వంటగది, మధ్యాహ్న భోజన నాణ్యతను సక్రమంగా నిర్వహిస్తుండడం పై డిఇఓ సంతృప్తి వ్యక్తం చేశారు. ఎరుకల చెరువు ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులతో కలిసి డీఈవో మధ్యాహ్న భోజన%శీ% చేసి నాణ్యత పై సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు జీవ శాస్త్రం, భౌతిక శాస్త్రం పాఠ్యాంశాల బోధన స్థితిని తెలుసుకొని విద్యార్థులు ఎంతవరకు పాఠాలను అర్థం చేసుకున్నరని పరిశీలించారు. పదవ తరగతి విద్యార్థులకు ఇంగ్లీష్ వ్యాకరణాంశాలను బోధించి రాబోయే పబ్లిక్ పరీక్షలకు ఎలా సిద్ధం కావాలో పలు సూచనలు సూచించి 100% ఉత్తమ ఫలితాలు సాధించాలని డిఈఓ విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు.

# నోటిఫికేషన్ వస్తుందనే ముందస్తు రుణాల పంపిణీ

-పన్నుల రూపంలో చెల్లించిన వాటిని ప్రజలకు ఇస్తున్నాం..

-గుల్ ఫారం తాగితే జీవితాలు చిద్రం..

-నిధుల కోసం ఎక్కనీ గడప, మొక్కని మంత్రులు లేరు..

-పైడి రాకేష్ రెడ్డి ఎమ్మెల్యే..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ నవంబర్ 25 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ వస్తుందని ముందస్తుగా ప్రభుత్వం హడావిడిగా మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, మహిళలకు చీరలను పంపిణీ చేస్తుందని ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి ఆర్మూర్ పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో నున్న మొదటి అంతస్తులోని సమావేశపు హాల్ లో మంగళవారం మహిళ సంఘాలకు వడ్డీ లేని రుణాలను పంపిణీ కార్యక్రమంలో అన్నారు. ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన మాట్లాడుతూ ఈ పథకం ఇప్పుడే రాలేదని 2014 నుంచి డ్వాక్రా మహిళలకు ఈ పథకం అమలు అవుతుందన్నారు. ప్రజలు పన్నుల రూపేన చెల్లించిన డబ్బులతోనే ఈ ప్రభుత్వ పథకాలు అమలవుతున్నాయన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం 12 లక్షల కోట్ల అప్పుందని, రాష్ట్ర ప్రభుత్వాలు ఉన్నదంతా అమ్మివేసి అప్పులు చేసి డబ్బులు తీసుకొస్తున్నారని విమర్శించారు. రెండు సంవత్సరాలు అయితే రాష్ట్రంలో ఏమి మిగలవన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో ఇందిరమ్మ ఇల్లు, చౌక ధరల దుకాణాల ద్వారా బియ్యం పంపిణీ కొనసాగుతుందన్నారు. మీ డబ్బులు మీకే ఇస్తున్నాం కాబట్టి ప్రజలు చైతన్యం కావాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ పథకాలను ప్రజలు జాగ్రత్తగా వినియోగించుకోవాలని కోరారు.

### కల్తీకల్లు తాగి బ్రతుకులు నాశనం చేసుకోవద్దు

కల్తీకల్లు తాగి ప్రజలు బ్రతుకులను నాశనం చేసుకోవద్దని ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి అన్నారు. కల్తీ కల్లు త్రాగే అలవాట్లు ఉన్నవారు గల్ఫ్ దేశాలకు వెళ్లి జైలు పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కల్తీకల్లు, గంజాయి త్రాగే వారి గోస చూడలేకపోతున్నానీ చెప్పారు. ప్లాస్టిక్ వినియోగం వలన క్యాన్సర్ వ్యాధి సోకుతుంది కాబట్టి ప్లాస్టిక్ వస్తువుల వినియోగాన్ని తగ్గించాలన్నారు. తాను చిన్నప్పటినుండి ప్రజల కష్టాలు, కన్నీళ్లు చూసిన వాడినానీ చెప్పారు. కాబట్టి ప్రస్తుతం కల్తీకల్లు తాగి జీవచ్ఛవంలా ఉన్నవారిని చూసి చలించిపోతున్నానన్నారు. కల్తీకల్లు తాగిన వారికి శరీరం సహకరించక ఆసుపత్రుల పాలవుతున్నారనీ వివరించారు. నియోజకవర్గంలోని అనేక ప్రభుత్వ పాఠశాలల్లో బాలికలకు మూత్రశాలలు, మరుగుదొడ్లు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనీ చెప్పారు. నియోజకవర్గంలోని 125 పాఠశాలల్లో వసతులు లేకపోవడంతో హైదరాబాద్ లోని ఎక్కని గడప, మొక్కని నాయకుడు లేడన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలందరూ ఒక్కటై ఉద్యమిస్తే పనులు ఏ విధంగా కావని ప్రశ్నించారు. రాజకీయ నాయకులు అందరం ఒక్కటే అని తామంతా కలిసే ఉంటామన్నారు. గ్రామీణ ప్రాంతాలలోని మహిళలు ప్రజల్లో చైతన్యవంతులు కావాలన్నారు. అనంతరం డ్వాక్రా మహిళలకు రూ. 3 కోట్ల పైచిలుకు డబ్బులను వడ్డీ లేని రాయితీ కింద పంపిణీ చేశారు. ఈ సమావేశంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిబాబాగౌడ్, ఐకెపి డిపిఎం సంధ్యారాణి, ఐకెపి ఎపిఎం భూమేశ్వర్ గౌడ్, డ్వాక్రా సంఘాల అధ్యక్షులు, మహిళలు పాల్గొన్నారు.